


2వ పేజీలో...

## ప్రజల సమస్యలు పరిష్కరించండి

సమర్థవంతంగా సేవలు అందించండి

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక " 99 రోజుల కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి..

జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్


# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 05, మార్చి 2026 16 పేజీలు


**కరీంనగర్ కార్పొరేషన్,ప్రభాతవార్త :** అభివృద్ధి పథంలో దూసుకుపోతూ మంచి పేరు సంపాదించుకున్న కరీంనగర్ నగర పాలక సంస్థ, సేవల విషయంలో మాత్రం వెనకడుగు వేస్తోందనే వార్తలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా నల్లా పన్ను చెల్లింపుల విషయంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతంగా మారాయనే విమర్శలు లేకపోలేదు.

# కార్పొరేషన్‌లో.. నల్లా తిప్పలు




## ఆన్‌లైన్ సేవలు అస్తవ్యస్తం!

Water Charges Due

| Tax Details | Demand Year | Tax Amount | Interest | Total | Payment Status |
|---|---|---|---|---|---|
| Arrear Tax | 2020-2021 | 1200 | 0 | 1200 | Due |
| Arrear Tax | 2023-2024 | 1200 | 0 | 1200 | Due |
| Arrear Tax | 2021-2022 | 1200 | 0 | 1200 | Due |
| Arrear Tax | 2022-2023 | 1200 | 0 | 1200 | Due |
| Current Tax | 2022-2023 | 1200 | 0 | 1200 | Due |
| Arrear Tax | 2024-2025 | 1200 | 0 | 1200 | Due |

| | |
|---|---|
| Total Water charges Amount to be pay(₹ Rs) | 7200 |
| Adjustment Amount / Advance(₹ Rs) | 0 |
| Net Water Charges to be Pay(₹ Rs) | 7200 |

**కార్యాలయాల చుట్టూ పడిగాపులు:**

మార్చి నెల కావడంతో పన్ను వసూళ్లపై అధికారులు ఒత్తిడి పెంచుతున్నారు. అయితే, ఆన్‌లైన్ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో ప్రజలు తప్పనిసరి పరిస్థితుల్లో కార్పొరేషన్ కార్యాలయం మెట్లు ఎక్కాల్సి వస్తోంది.చేతిలో అయిపోయే పనికి గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోందని సామాన్యులు వాపోతున్నారు.కార్యాలయం చుట్టూ తిరగలేక, అగచాట్లు పడలేక ప్రజలు విసిగిపోతున్నారు.

**ఖజానాకు చేరుతున్నాయా...?**



2 లో..

ఆన్‌లైన్‌లో కాకుండా చేతిరాతతో కూడిన రశీదు పుస్తకాల

**ఆన్‌లైన్‌లో అలా..రికార్డుల్లో మరోలా...!**

ప్రస్తుత డిజిటల్ యుగంలో ప్రతి ఒక్కరి చేతిలో స్మార్ట్‌ఫోన్ ఉన్నప్పటికీ,కార్పొరేషన్ ఆన్‌లైన్ సేవలు మాత్రం వినియోగదారులను బెంబేలెత్తిస్తున్నాయనే చెప్పుకోవచ్చు.ఓ వినియోగదారుడు తన నల్లా పన్నును ఆన్‌లైన్‌లో చెల్లించేందుకు ప్రయత్నించగా ఏకంగా రూ. 7,200 బకాయి చూపించడంతో,సదరు వ్యక్తి కార్యాలయానికి వెళ్లి విచారించగా, అసలు బకాయి కేవలం రూ. 600 మాత్రమేనని తేలిందనీ సమాచారం..ఇలాంటి సాంకేతిక లోపాలు రోజుకు పదుల సంఖ్యలో వెలుగు చూస్తుండటం గమనార్హం.



2 లో..

# మావోయిస్టు అగ్రనేత గణపతి లొంగుబాటు..?



**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**
దేశంలో నక్సలైట్ల ఏరివేత కార్యక్రమంలో భాగంగా 2024 జనవరి 1న ప్రారంభమైన ఆపరేషన్ కగార్ రెండు సంవత్సరాల కాలంలో 16రాష్ట్రాలు 200పైచిలుకు జిల్లాలలో కార్యకలాపాలు కొనసాగిస్తున్న మావోయిస్టు పార్టీ దాని అనుబంధ సంఘాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భద్రత బలగాలు శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానంతో ఊహించనిరీతిలో దండకారణ్యాలను చుట్టుముట్టి జల్లెడ పట్టడంతో అతలాకుతలమైన మావోయిస్టులు ఎదురుకాల్పుల్లో వందల సంఖ్యలో మృతి చెందగా, లొంగుబాటు పర్వంలో ఆయా రాష్ట్రాల ప్రభుత్వాల ముందు, పోలీస్ అధికారుల ముందు వేల సంఖ్యలో లొంగుబాట్లు కొనసాగుతునే ఉన్నాయి. ఏరివేత కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే మావోయిస్టు కేంద్ర, రాష్ట్ర కమిటీలకు చెందిన అగ్రనేతలతో పాటు ప్లాటూన్ దళాల నాయకులు




2 లో..

**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త**
జగిత్యాల జిల్లాలో స్త్రీ శిశు సంక్షేమ శాఖలో గత కొంతకాలంగా జరుగుతున్న అవినీతి బాగోతం బట్టబయలు కావడంతో ఇంటలిజెన్స్ అధికారులు ఆరా తీస్తున్నట్లు సమాచారం.ఆగం లో అంగన్వాడి వ్యవస్థ అవినీతి మాయ పనికి ఓ రేటు అడుగుకో అవి నీతి అనే కథనం బుధవారం జగిత్యాల జిల్లా వార్త జాతీయ తెలుగు దినపత్రికలో ప్రచురితం కాగా స్పందించిన అధికారులు తోపాటు ఇంటలిజెన్స్ అధికారులు స్త్రీ శిశు సంక్షేమ శాఖలోని అధికారులు ల నుండీ సమాచారం సేకరిస్తున్నట్లు తెలిసింది.

# ఐసిడిఎస్‌లో అవినీతిపై ఇంటలీజెన్సీ ఆరా

ఇట్టి విషయంలో ఉన్నత స్థాయి అధికారులు చాలా సీరియస్ గా ఉన్నట్లు గత కొన్ని సంవత్సరాలుగా స్త్రీ శిశు సంక్షేమ శాఖలో అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని పూర్తిస్థాయిలో సమాచారం సేకరిస్తున్నారని ఆ శాఖ వర్గాలు పేర్కొంటున్నాయిజగిత్యాల జిల్లాలో ఐసిడిఎస్

**ఉద్యోగుల నుండి సమాచారం సేకరిస్తున్న వైనం**

**చర్చనీయాంశంగా మారిన అంగన్వాడీలో అవినీతి బాగోతం**

# ప్రజల సమస్యలు పరిష్కరించండి

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త**

మార్చి 6వ తేదీ నుండి జూన్ 12 తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో ప్రజాపాలనప్రగతి ప్రణాళిక కార్యాచరణ అమలుపై పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్ , అండ్ బి,ప్రణాళిక, ఇరిగేషన్, వ్యవసాయం, ఉద్యానవన, విద్య, వైద్య, హౌసింగ్, ఆర్డబ్ల్యూఎస్, మహిళ మరియు శిశు సంక్షేమ, సంక్షేమ శాఖలు, మెప్మా మరియు మున్సిపాలిటీలు తదితర శాఖల అధికారులతో ప్రాథమిక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇందులో ప్రాథమికంగా ఈ కార్యక్రమ ఉద్దేశాలను వివరించారు. అలాగే వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారుల నుండి వారి శాఖ చేయవలసిన కార్యక్రమాల వివరాలను మరియు 99 రోజుల్లో చేయాల్సిన పనుల లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే సంబంధిత శాఖ అధికారులు వారి శాఖ చేయవలసిన పనుల యొక్క యొక్క సమగ్ర ప్రణాళికను రేపు సాయంత్రం లోగా అందజేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడం, సేవలను సమర్థవంతంగా అందించడం ప్రతి ప్రభుత్వ ఉద్యోగి బాధ్యత అని పేర్కొన్నారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పై విపులంగా దిశానిర్దేశం చేశారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్ ఫైళ్ళ క్లియరెన్స్ కు చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పారిశుద్ధ్య నిర్వహణ ఉపయోగంలో లేని ఫర్నిచర్ మరియు వస్తువులను తొలగించడం,టాయిలెట్ల నిర్వహణ భవనాల లోపల, పరిసరాలు మరియు పార్కింగ్ స్థలాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలని ఆదేశించారు.అంగన్వాడీ కేంద్రాల సదుపాయాలపై నివేదికలు, అద్దె భవనాల్లో నడుస్తున్న అంగన్వాడీ కేంద్రాల వివరాలు, మరమ్మత్తులు, విద్యుత్ మరియు మంచినీటి సమస్యలపై మండలాల వారీగా నివేదికలు సమర్పించాలని మరియు 100 శాతం ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, బాల్యవివాహాల నియంత్రణ మరియు అన్ని శాఖల్లో సెక్సువల్ హరాస్మెంట్ కమిటీలు ఏర్పాటు అయ్యే విధంగా చూడాలని, ట్రాంజెండర్లకు ప్రత్యేక ఐడి కార్డులు ఉండే విధంగా చూడాలని డిడబ్ల్యుఓను ఆదేశించారు. మహిళా సంఘాల బలోపేతానికి 60 రోజుల్లో ఇందిరా మహిళా శక్తి భవనాల పూర్తిమహిళా సంఘాల్లో నమోదు కాని సభ్యులను నమోదు చేయాలని డిఆర్డిఓకు మరియు మెప్మా అధికారులకు సూచించారు. గ్రామపంచాయతీ, విలేజ్ ఆర్గనైజేషన్ స్థాయిలో ఇందిరా మహిళా శక్తి భవనాలను 60 రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. బ్యాంకర్లను సమన్వయం చేస్తూ రుణమేళాలను గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో నిర్వహించాలని సూచించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీలో భాగంగా అనుమతులు తీసుకున్న గ్రామపంచాయతీ భవనాలు అంగన్వాడీ భవనాలు మరియు సిసి రోడ్లు నిర్ణీతకాలంలో పూర్తి చేయాలని డి ఆర్ డి ఓ ను మరియు ఈ ఈ పి ఆర్ ను ఆదేశించారు. 5కే రన్, 2కే రన్ మారథాన్, యోగ, తెలంగాణ క్రీడా ప్రాంగణాల వినియోగం మరియు యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందించే కార్యక్రమాలు చేపట్టాలని డివైస్ ఓ ను ఆదేశించారు. వైద్య ఆరోగ్యశాఖ జిల్లాలో మహిళలకు పూర్తిస్థాయిలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని మరియు ఆర్ బి ఎస్ కే టీం సంక్షేమ మరియు ప్రభుత్వ హాస్టల్లో ఉన్న పిల్లలకు పూర్తిస్థాయిలో వైద్య పరీక్షలు నిర్వహించాలని , అందుకు అవసరమైన వైద్యులు, వైద్య పరికరాలు మరియు మందులు అందుబాటులో ఉంచుకోవాలని డిఎంహెచ్ఓ, హాస్పిటల్స్ సూపరిండెంట్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ లకు సూచించారు. మున్సిపాలిటీలు వైద్య ఆరోగ్యశాఖ ఎస్ఆర్ఎస్పి మరియు రోడ్ల వెంట ఉన్న నిరుపయోగంలో ఉన్న వాహనాలకు గురించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మున్సిపాలిటీలు,

పంచాయతీలలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో వార్డుల వారీగా రోడ్ల పరిశుభ్రత మురికి కాలువల పరిశుభ్రత వీధి దీపాల నిర్వహణ ఉపయోగంలో లేని బావులు పూడ్చివేత నిరుపయోగంలో ఉన్న వాహనాలను రిపేర్ చేయించడం లేదా సర్టిఫైడ్ చేసి తుక్కుకు తరలించడం బావుల పరిశుభ్రత నిరుపయోగంలో ఉన్న బోర్ వెల్స్ ను బాగు చేయించడం, 100 శాతం పనుల వసూళ్ళ, ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో జనన మరియు మరణ ధ్రువీకరణ పత్రాలు,

ఇంటి నిర్మాణ అనుమతులు, వీధి కుక్కల వ్యాక్సినేషన్ మరియు స్టెరి లైజ్ చేయడం, పోస్టర్ల తొలగింపు వంటి చర్యలు తీసుకోవాలని డిపిఓ మరియు మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ మరియు పరిశుభ్రత అంశాలపై రోజువారిగా ప్రత్యేక దృష్టి పెట్టాలని జెడ్పి సిఈవో,

డిఆర్డిఓ మరియు డిపివో లకు సూచించారు. ఆర్డబ్ల్యూఎస్ అధికారులు గ్రామపంచాయతీ మరియు మున్సిపాలిటీ అధికారులతో సమన్వయం చేసుకొని ప్రతి ఇంటికి సురక్షిత తాగునీటి సౌకర్యం అందే విధంగా చూడాలని వేసవి దృష్ట్యా అధికారులందరూ అందుబాటులో ఉండాలని సూచించారు. ఇప్పటివరకు అనుమతులు తీసుకున్న ఇందిరమ్మ లబ్ధిదారులు త్వరితగతిన ఇంటి నిర్మాణాలు పూర్తి చేసే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పంట మార్పిడి పద్ధతి ఆర్గానిక్ వ్యవసాయం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు పామాయిల్ సాగు నానో యూరియా వినియోగం ఉత్తమ రైతులతో అవగాహన వంటి వాటిపై విస్తృత అవగాహన కల్పించి రైతులందరూ పాటించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి ని మరియు ఉద్యానవన శాఖ అధికారికి సూచించారు.సంక్షేమ పథకాల లబ్ధిదారుల జాబితా గ్రామసభల్లో చదివి వినిపించాలని, ృ

ఇందుకొరకు మహాలక్ష్మి ృ, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, సన్నబియ్యం, రూ.500 లకే గ్యాస్ సిలిండర్, షాది ముబారక్, కళ్యాణలక్ష్మి ృ, రైతు రుణమాఫీ, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్, రైతు భరోసా, తదితర పథకాల లబ్ధిదారుల వివరాలను సేకరించి గ్రామసభల్లో మున్సిపాలిటీ వార్డు సభల్లో చదివి వినిపించాలని సూచించారు. గ్రామసభల్లో లబ్ధిదారులకు అందిన ప్రయోజనాలను వివరించాలని సూచించారు. ఇప్పటివరకు అనుమతులు తీసుకున్న పనులు పూర్తి చేయడం అవసరం ఉన్న పనులు అనుమతులు తీసుకోవడం వాటిపై దృష్టి పెట్టాలని ఈఈపిఆర్ మరియు ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు అన్ని స్థాయిల అధికారులు ఈ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పై ప్రత్యేక దృష్టి పెట్టాలని , ఇందులో చేపట్టే కార్యక్రమాల వల్ల గొప్ప మార్పు కనిపించాలని, అలాగే రోజువారి నివేదికలు వెనువెంటనే పంపాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ సంబంధిత అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ మరియు సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్‌లో అవినీతిపై ఇంట లీజెన్సీ ఆరా

## మొదటి పేజీ తరువాయి..

, ప్రాజెక్టులు నాలుగు ఉన్నాయి .అందులో జగిత్యాల మల్యాల మెట్పల్లి ,ధర్మపురి ప్రాజెక్టులు ఉన్నాయి ఉన్నాయి. కాగా మొత్తం అంగన్వాడి కేంద్రాలు 1065 కాగా అందులో 10 37 ప్రధాన అంగన్వాడి కేంద్రాలు కాగా 28 మినీ అంగన్వాడి కేంద్రాలుగా పనిచేస్తున్నాయి. ఇందులో జగిత్యాల ప్రాజెక్టులో 307 కేంద్రాలు కాగా మల్యాల ప్రాజెక్టులో 227 మెట్టుపల్లి ప్రాజెక్టులో 312 ధర్మపురి ప్రాజెక్టులో 227 అంగన్వాడి కేంద్రాలు పనిచేస్తున్నాయి. ఈ అంగన్వాడి కేంద్రాల ప్రధాన లక్ష ్యం పోషకాహార లోపం శిశు ప్రసూతి మరణాలు తగ్గించడం కోసం కావలసిన లక్ష్యాలను సాధించడానికి ఏర్పాటు చేసినారు. కాగా జిల్లాలో కొన్ని అంగన్వాడి కేంద్రాలలో కొందరు వారి అవసరాల మేరకే విధులు నిర్వహిస్తూ, అవి నీతికి పాల్పడుతున్నట్లు పలు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. కాగా అంగన్వాడి కేంద్రాలలో టీచర్లు 1000 మంది పనిచేస్తుండగా, ఆయాలు 730 మంది పనిచేస్తున్నారు. అలాగే 0.5 సంవత్సరాల లోపు పిల్లలు 35 వేల మందికి పౌష్టికాహారంతో పాటు ఆటపాటలతో విద్యను అందిస్తున్నారు. అలాగే తల్లులు గర్భిణీలు సుమారు 11,500 మందికి పౌష్టికాహారంతో పాటు వైద్య సూచనలు అందిస్తూ ఉంటారు. కాగా కొన్ని కేంద్రాలు సక్రమంగా నడుస్తున్నప్పటికీ మరి కొన్ని కేంద్రాలలో నిబంధనలు తుంగలో తొక్కి ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తూ పనికో రేటు అడుగుకో అవినీతి చందాన మారినట్లు జిల్లాలో ఆ శాఖ వర్గాలే ఆరోపిస్తున్నాయి. జిల్లాలో జరుగుతున్న అవినీతి బాగోతాన్ని ఇటీవలే ఏఐటీయూసీ నేత వెన్న మహేష్ గత నెల 27న జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు ఫిర్యాదు చేయడంతో అవినీతి బాగోతం వెలుగులోకి వచ్చింది...అవినీతి జరుగుతుంది ఇలా.....జిల్లాలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు సిడిపిఓలు అవివిధ పేర్లతో ఒక్కొక్క సెంటర్ నుంచి నెలకు పదివేల చొప్పున డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఏఐటియుసి నేత వెన్న మహేష్ ఫిర్యాదు లో ఉన్నది.

### సంబంధిత ఫిర్యాదు ప్రకారం...

ఒక్కొక్క అంగన్వాడి సెంటర్ నుండి ఇంత ఇవ్వాల్సిందేనని రేటు నిర్ణయించి ఒత్తిడి చేస్తున్నారు. గత వేసవి సెలవుల సమయంలో జీతాలు వచ్చాయని ప్రతి సెంటర్ నుంచి అంగన్వాడీ టీచర్ వద్ద వెయ్యి రూపాయలు ఆయా వద్ద 500 రూపాయలు చొప్పున వసూలు చేసినట్లు తన ఫిర్యాదులో పేర్కొన్నారు అలాగే ప్రభుత్వం అంగన్వాడీలకు చెల్లించిన రూపాయలు పన్నెండు వేల బిల్లులపై ప్రతి బిల్లుకు రూపాయలు 2000 చొప్పున వసూలు చేసినట్లు తను కలెక్టర్కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. గత అక్టోబర్ మాసంలో నిర్వహించిన బతుకమ్మ కార్యక్రమం పేరుతో ఒక్కొక్క సెంటర్ నుంచి రూపాయలు 1500 చొప్పున దసరా మామూలు వసూలు చేసినట్లు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రస్తుత ఏడాది జనవరి 1న బహుమతుల పేరుతో ఒక్కొక్క కేంద్రం నుంచి రూపాలు 1000 చొప్పున వసూలు చేసినట్లు తన ఫిర్యాదులు వెల్లడించారు. కాగా సూపర్వైజర్ గా జిల్లాలో ఒకచోట పని చేస్తున్న మహిళ అధికారునికి నిర్ణీత అర్హతలు లేకున్నా సిడిపిఓ గా అదనపు బాధ్యతలు ఇవ్వడం పట్ల అక్రమాలు చోటు చేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి . అంతేకాకుండా గతంలో ఆరోపణలు ఎదుర్కొని ఇటీవల బదిలీ అయిన ఓ ఉన్నతాధికారి తన కూతురు పెళ్లి పేరుట జగిత్యాల ప్రాజెక్టు నుంచి రూపాయలు 10 లక్షలు, ధర్మపురి ప్రాజెక్టు నుంచి రూపాయలు 5 లక్షలు టార్గెట్గా విధించి వసూలు చేసినట్లు తన ఫిర్యాదుల పేర్కొన్నారు. డబ్బులు ఇవ్వని సిబ్బందిని టార్గెట్ చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నట్లు తన ఫిర్యాదులు పేర్కొన్నారు.అలాగే జిల్లా కేంద్రం సమీపంలోని తారకరామా నగర్ కు చెందిన నాయకులు కోటగిరి మోహన్ ఈనెల 2 ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ సత్యప్రసాద్ ను కలిసి ఐసిడిఎస్ లో జరుగుతున్న అవినీతి పై విచారణ చేపట్టాలని ఫిర్యాదు చేశాడు.

### కలకలం లేపిన వసూళ్లు....

జిల్లాలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ లో అవినీతి బాగోతం వెలుగులోకి రావడం కలకలం లేపింది సమీకృత కలెక్టరేట్ లోని వివిధ శాఖలు వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు అధికారులుఈ వ్యవహారంపై గుసగుసలాడు కుంటున్నారు. జిల్లా కలెక్టరేట్ కేంద్రంగా ఓ అధికారి విచ్చలవిడిగా అవినీతికి అక్రమాలకు పాల్పడుతున్నట్లు అనేక ఆరోపణలు వస్తున్నాయి.అధికారుల విచారణ ? స్త్రీ శిశు సంక్షేమ శాఖకు చెందిన ఓ అధికారి అవినీతి అక్రమాల వ్యవహారంపై జిల్లా ఉన్నత అధికారులు దృష్టి సారించినట్లు సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. తాజాగా కలెక్టర్ సత్యప్రసాద్ కు అందిన ఫిర్యాదుల మేరకు సంబంధిత వ్యవహారంపై ఉన్నతాధికారులు ఆరా తీస్తున్నట్లు సమాచారం అధికారుల విచారణలో నిజా నిజాలు తేలాల్సి ఉంది.

# మావోయిస్టు అగ్రనేత గణపతి లొంగుబాటు..?

## మొదటి పేజీ తరువాయి..

లొంగిపోయారు. కొద్దిరోజుల క్రితమే ఆపరేషన్ కగార్ 2 ప్రారంభం కావడం 2026మార్చి 31 గడువు ముంచుకస్తుండడంతో ఇంక దండకారణ్యంలో ఉన్న మావోయిస్టుల లొంగుబాట్ల కోసం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు లొంగిపోయిన వారితో కసరత్తులు ప్రారంభించారు. ఆ దశలోనే తెలంగాణ రాష్ట్రం కరీంనగర్ పాత జిల్లా పరిధిలోని సారంగపూర్‌కు చెందిన ముప్పాల లక్ష్మణరావు అలియాస్ గణపతి రెండు, మూడు రోజుల్లో ఢిల్లీ కేంద్రంగా కేంద్ర ప్రభుత్వ నేతల ముందు లొంగిపోనున్నట్లు విశ్వసనీయ సమాచారం..? దశాబ్దాల తరబడి అప్పటి పీపుల్స్ వార్ ఇప్పటి మావోయిస్టు పార్టీలో ఉద్యమంలో ముఖ్యనేతగా కొనసాగుతూ అడవిలో ఉన్న విప్లవపార్టీలన్నింటిని ఒకటిగా చేసి మావోయిస్టు పార్టీగా ఏర్పడ్డాక గణపతి తొలి ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఆయన సారథ్యంలో ఎంతో మంది మావోయిస్టు అగ్రనేతలు అనేక రాష్ట్రాల పరిధిలో విప్లవోద్యమాలు కొనసాగించారు. వయోభారం మీద పడడంతో కొంతకాలంగా ముప్పాల లక్ష్మణరావు నేపాల్ దేశంలోని సురక్షిత ప్రాంతంలో ఉన్నట్లు కొంతకాలంగా ప్రచారం కొనసాగుతుంది. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో లొంగిపోయిన పలువురు మావోయిస్టు అగ్రనేతలు సహకారంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఢిల్లీలో లొంగిపోనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ అత్యంత ముఖ్యమైన ఘట్టాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా, పోలీస్ ఉన్నతాధికారుల సమక్షంలో లొంగిపోతారని సమాచారం. ఏదిఏమైనప్పటికి దశాబ్దాల విప్లవోద్యమంలో దేశంలో అనేక రాష్ట్రాలలో సమాంతర ప్రభుత్వాలను నడిపించిన అగ్రనేత కరీంనగర్ గడ్డపై పుట్టిన ఉద్యమబిడ్డ మావోయిస్టు పార్టీ అనేక ఆటుపోట్లను ఎదుర్కొని సంఖ్యాబలం తగ్గిపోయి చెట్టుకొకరు, పుట్టకొకరుగా మిగిలిన ఈ తరుణంలో ఇక దండకరణ్యాలను షెల్టర్ జోన్ చేసుకుని ఉద్యమాలకు ఇక అవకాశాలు

లేకపోవడంతో లొంగిపోతున్న మావోయిస్టు అనుచరగణం బాటలోనే తాను వయోభారంతో పార్టీ ఈ దశలో ఉన్న చరమాంకంలో లొంగిపోతానని.. ఆయనవ ఉద్యమచరిత్రలో ఏనాడు కలలోనైన ముప్పాల లక్ష్మణరావు అలియాస్ గణపతి ఊహించుకోలేకపోవచ్చు...? ఆయన లొంగుబాటుతో ప్రభుత్వాలు విధించిన గడువుకు రానున్న 25రోజుల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలలో ఈ అగ్రనేత లొంగుబాటు ఏమేరకు ఎంత ప్రభావం చూపుతుందో.. వేచిచూడాలి.

# నల్లా తిప్పలు

## మొదటి పేజీ తరువాయి..

ద్వారా వసూలు చేస్తున్న ఆదాయం సక్రమంగా ప్రభుత్వ ఖజానాకు చేరుతుందా లేదా అన్న ఆరోప ణలు వినిపిస్తున్నాయి. రికార్డుల నమోదులో పారద ర్శకత లేకపోవడంతో అవినీతికి తావు ఇచ్చే అవకాశం ఉందనే విమర్శలు లేకపోలేదు.ఈ అస్తవ్యస్త పరిస్థి తులపై వార్త ఫోన్ లో వివరణ కోరేందుకు సంబ ంధిత అధికారులను సంప్రదించినా వారు అందు బాటులోకి రాలేదు. అంతర్జాల సేవల్లో ఉన్న లోపాల ను వెంటనే సరిదిద్ది, క్షేత్రస్థాయిలో పనిభారాన్ని తగ్గించాలని, ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని నగరాభివృద్ధి కాంక్షించే వారు కోరుతున్నారు. ఇప్ప టికైనా ఉన్నతాధికారులు స్పందించి ఆన్‌లైన్ సాఫ్ట్ వేర్‌ను ఆధునీకరిస్తారా.. లేక ప్రజలను ఇలాగే కార్యా లయాల చుట్టూ తిప్పుతారా..అనేది చూడాలి...

# కుల బహిష్కరణ చేసిన వ్యక్తిపై కేసు నమోదు

చందుర్తి,మార్చి 4: ప్రభాతవార్త:




చందుర్తి మండలం సనుగుల గ్రామంలో కుల బహిష్కరణ ఘట నకు పాల్పడిన ఓ వ్యక్తి పై కేసు నమోదు చేసినట్లు చందుర్తి ఎస్ఐ ఎస్సై రమేష్ తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం చందుర్తి మండలం సను గుల గ్రామానికి చెందిన మారు శశిపాల్ రెడ్డి కుటుంబాన్ని కుల సంఘం అధ్యక్షుడు పోతుగంటి శ్రీనివాస్ కుల బహిష్కరణ చేశాడని బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేష్ తెలిపారు. శశిపాల్ రెడ్డిరామారావు పల్లె గ్రామానికి చెందిన అలేఖ్యతో 2020 సంవత్సరంలో వివాహం కాగా,ఇరువురి మధ్య మనస్పర్ధల కారణంగా పలుమార్లు పంచాయతీ జరిగింది.అట్టి పంచాయతీ నిర్వహణ సంఘం అధ్యక్షుడు పోతుగంటి శ్రీనివాస్ రూ,2 లక్షలు దడ వత్తు తీసుకొని పరిష్కారం చూపలేదు. అలేఖ్య కోర్టును ఆశ్రయించింది. బాధితులు డబ్బులు ఇవ్వమని పలుమార్లు కోరిన ఇవ్వకపోగా సంఘంలోని ఓ సభ్యుడి శుభకార్యానికి తమ కుటుంబ సభ్యులను ఆహ్వానించగా ఆ కుటుంబానికి రూ 5 వేలు జరిమాన విధించి వారితో మాట్లాడకుండా పండగలకు,ఇతర కార్యక్రమాలకు,పాల్గొనకుండా తీర్మానం చేశారని బాధితుడు శశి పాల్ రెడ్డి ఫిర్యాదు మేరకు సంఘ విద్రోహ ఘటనకు కారణమైన శ్రీనివాస్ పై బుధవారం కేసు నమోదు చేశామని ఎస్సై రమేష్ తెలిపారు.సమాజంలో మనుషులందరూ సమానమని ఇలా కులాల నిర్బంధంతో కొన్ని కుటుంబాలను చిత్రహింసలు చేయడం సరికాదని పేర్కొన్నారు.మండలంలో ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్న వారిపై నిర్భయంగా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.ఇలాంటి సంఘటనలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

# రోడ్డు ప్రమాద బాధితులను కాపాడితే 25 వేల పారితోషికం

### జిల్లా ఎస్పి అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



రోడ్డు ప్రమాదాల సమయంలో గాయపడిన వారికి తక్షణ సహాయం అందించి వారి ప్రాణాలను కాపాడే బాధ్యతగల పౌరులను (గుడ్ సమారిటన్స్) ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "రహ్ వీర్ పథకం" ద్వారా రూ.25,000/ నగదు పారితోషికం మరియు ప్రశంసా పత్రం అందజేయబడుతుందని జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ తెలిపారు. దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం వేల సంఖ్యలో రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుం టున్నాయని, ప్రమాదం జరిగిన తొలి గంటను "గోల్డెన్ అవర్"గా పరిగణిస్తారని ఈ సమయంలో బాధితులకు సమయానికి వైద్య సహాయం అందితే అనేక ప్రాణాలు రక్షించవచ్చని పేర్కొన్నారు. కానీ కొంతమంది పౌరులు పోలీస్ కేసులు ఉండొచ్చనే భయంతో గాయపడిన వారికి సహాయం చేయడానికి వెనుకంజ వేస్తున్నారని ఈ భయాలను తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం "రహ్ వీర్ పథకం"ను అమలు చేస్తోందని తెలిపారు. ఈ పథకం ప్రకారం రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని వెంటనే సమీప ఆసుపత్రికి తరలించి ప్రాణాలను కాపాడిన వారికి ప్రభుత్వం రూ.25 వేల నగదు ప్రోత్సాహంతో పాటు ప్రశంసా పత్రం అందజేస్తుంది. సహాయం చేసిన వ్యక్తిపై ఎలాంటి చట్టపరమైన ఇబ్బందులు ఉండవని స్పష్టం చేశారు.రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే 108 అంబులెన్స్ సేవలకు సమాచారం ఇవ్వాలని, సమీపంలోని ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఆసుపత్రికి గాయపడిన వారిని తరలించాలని సూచించారు. ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించి ప్రాణాలను కాపాడే కార్యంలో భాగస్వామి కావాలని కోరారు.

## రేచపల్లిలో బాలుడి అదృశ్యం

సారంగాపూర్ ప్రభాతవార్త :



మండలం ని రేచపల్లి గ్రామానికి చెందిన చేన్నోజు పవన్ తేజ(10) అను బాలుడు మంగళవారం మిస్సింగ్ అయినా సంఘటన చోటుచేసుకుంది స్థానికులు పోలీసుల కథనం ప్రకారం రేచపల్లి గ్రామానికి చెందిన చెన్నోజీ రమేష్ రెండవ కుమారుడు పవన్ తేజ మంగళవారం ఉదయం 11:00 గంటలకు హోలి అడుకోవడానికి అని ఇంటి నుండి వెళ్లి ఇప్పటివరకు రాలేదు అని అతని గురించి అతని కుటుంబ సభ్యులు గ్రామస్తులతో కలిసి ఊరు చుట్టు ప్రక్కల బీమ్ రెడ్డి గూడెం మ్యాడారం తండా గ్రామ చుట్టూ ప్రక్కల తెలిసిన వాళ్ళింట్లో వెతికిన ఆ అబ్బాయి ఆచూకీ లభించలేదు అని ఆ అబ్బాయి ఇంటి నుండి వెళ్లేటప్పుడు పింక్ కలర్ టీషర్ట్ ధరించి నీలం రంగు సైకిల్ పట్టుకొని వెళ్ళినాడు అతని ఎత్తు 3.5 ఫీట్లు కలిగి,ఛామన ఛాయ రంగులో కలడు, అని తండ్రి రామేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సారంగాపూర్ ఎస్.ఐ పి .గీత తెలిపారు.

## పండగపూట విషాదం

**రామడుగు, ప్రభాతవార్త,:** రామడుగు మండలం దేశరాజు పల్లి గ్రామంలో హోలీ పండుగ పూట విషాద నెలకొంది. వివరాలలోకి వెళితే దేశరాజుపల్లి గ్రామానికి చెందిన వరాల రాకేష్ 24 అనే యువకుడు మిత్రులతో కలిసి బుధవారం ఉదయం హోలీ వేడుకల్లో పాల్గొని సంబరాలు జరుపుకున్నారు. అనంతరం మోతే శివారులో ఉన్న ఎస్సారెస్పీ కెనాల్ లో స్నేహితులతో కలిసి ఈత కొట్టేందుకు కెనాల్ లో దూకారు. రాకేష్ కు ఈత రాకపోవడంతో నీటిలో మునిగిపోయి మృతి చెందాడు. తోటి స్నేహితుల కళ్లెదుటే నీటిలో రాకేష్ మునిగిపోయినప్పటికీ ఎవరు కూడా కాపాడలేకపోయారు. అప్పటివరకు హోలీ సంబరాల్లో స్నేహితులతో కలిసిఆనందంగా గడిపిన కొద్ది క్షణాల్లోనే తోటి మిత్రుడు అనంత లోకాలకు వెళ్లడంతో రాకేష్ లేడనే వార్త స్నేహితులు జీర్ణించుకోలేకపోతున్నారు. వెంటనే ఈ సమాచారాన్ని కుటుంబ సభ్యులకు అందించడంతో స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి రాకేష్ మృతదేహాన్ని గజ ఈత గాళ్ళతో వెలికి తీశారు. ఒక్కగానొక్క కొడుకు హోలీ సంబరాలు జరుపుకొని కెనాల్ లో శవమై తేలడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరవుతున్నారు. మృతదేహంనుకరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజు తెలిపారు.



## మనస్థాపంతో క్రిమిసంహారక మందు సేవించి వ్యక్తి ఆత్మహత్య

రామగిరి ప్రభాతవార్త:



కమాన్పూర్ మండలం లోని పేరపల్లి గ్రామానికి చెందిన చెప్పాల దేవేందర్ (36) అనే వ్యక్తి క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం దేవేందర్ కు అదే గ్రామానికి చెందిన ఒక యువతీతో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు సంతానం ఉన్నారు. ఇద్దరి మధ్య గత కొంతకాలంగా గొడవలు జరగడంతో ఆయన భార్య ఇద్దరు పిల్లలు తీసుకొని తమ తల్లి గారి ఇంటికి సంవత్సరం క్రితం వెళ్లిపోయింది. దీంతో దేవేందర్ మనస్థాపానికి గురై మద్యానికి బానిస అయ్యాడు. మంగళవారం రాత్రి సుమారు 10 గంటల సమయంలో తాను పొలం కాడికి వెళ్లి వస్తానని వెళ్లి రాత్రి ఎంతకు రాకపోవడంతో కుటుంబ సభ్యులు బుధవారం తమ పొలం వద్దకు వెళ్లగా పొలం ప్రక్కనే ఉన్న పిల్లి సాయిలు పత్తి చేనులో మందు తాగి మృతి చెందాడు. సంఘటన స్థలానికి ఎస్సై కొట్టే ప్రసాద్ ఏఎస్ఐ ఖలీల్ ఖాన్, సిబ్బంది జంగిలి రమేష్, ప్రకాష్, రమీజ్ లు చేరుకొని పరిశీలించారు. దేవేందర్ తల్లి నరసమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కొట్టే ప్రసాద్ తెలిపారు.

## నేరాలు-దారుణాలు

## వేములవాడ ప్రైవేట్ లాడ్జిలో యువకుడి అనుమానాస్పద మృతి

**-సంఘటన స్థలానికి పరిశీలించిన టౌన్ సీఐ వీరప్రసాద్**

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా వేము లవాడ పట్టణంలోని ఓ ప్రైవేట్ లాడ్జిలో వీర్నపల్లి మండలం అడవి పదిర గ్రామానికి చెందిన భూక్య మోహన్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. లాడ్జి నిర్వాహకులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు. ఉదయం భూక్య మోహన్ ఓ యువతితో లాడ్జి నిర్వాహకుల వద్దకు వచ్చి కొంత సమయం రూమ్ అవసరం ఉందని తెలిపి, రూమ్ తీసుకున్నా డని, అంతలోనే ఓ వ్యక్తి వచ్చి పైన తన కూతురు ఉందని చెప్పి లోపలికి వెళ్లాడని, ఆ తర్వాత వెళ్లి చూడగా భూక్య మోహన్ మృతి చెంది కనిపించాడని లార్జ్ నిర్వాహకులు తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకున్న పట్టణ సీఐ వీరప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## మహిళ కూలీలపై తేనె టీగల దాడి

**10మందికి ఉపాధి కూలీలకు గాయాలు**

**పులి పాలవ్వ అనే వృద్ధురాలికి తీవ్రగాయాలు**

**చికిత్స నిమిత్తం సిరిసిల్ల ఏరియా దవాఖనకు తరలింపు**

**నిజామాబాద్‌లో ఘటన**

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:** ఉపాధి హామీ కూలీలపై తేనే టీగాలు





దాడిచేయడంతో కూలీలకు తీవ్రగా యాలయ్యాయి. రాజన్నసిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలోని నిజామాబాద్ గ్రామంలో చోటుచే సుకుంది. గ్రామానికి చెందిన పలువురు ఉపాధి హామీ కూలీలు రోజు వారి మహాత్మ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా కూలీ పనికి వెళుతున్నారు. ఇదే క్రమంలో సర్వాయి కాలువ పనికి వెళ్లిన 10మంది కూలీలు పనులు చేస్తుండగా చెట్టుపై ఉన్న తేనేటీగాలు మూకుమ్మడి దాడిచేశాయి. దీంతో కూలీలకు తీవ్రగాయాలు కాగా, అరుపులు, కేకలు పెడుతూ పరుగులు పెట్టారు. గమనించిన తోటి కూలీలు గాయాపడిన 10 మంది కూలీలను కోనరావుపేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడ వైద్య సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో పాటు సిరిసిల్ల ఏరియా దవఖానకు తరలించేందుకు ప్రభుత్వ అంబులెన్స్ సైతం అందుబాటులో లేదు. దీంతో ట్రాలీ ఆటోలో తీవ్రంగా గాయాపడిన పులి పాలవ్వతో పాటు పలువురు కూలీలను చికిత్స నిమిత్తం సిరిసిల్ల ప్రభుత్వ దవాఖనకు తరలించారు. వారి వెంట సర్పంచ్ సింగం శ్రీహరి, ఉపసర్పంచ్ లంబ రాజు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్ వెళ్లారు. వారికి మెరుగైన వైద్యం అందిచేలా చూడాలని వైద్యులను కోరారు.

### ప్రేమించిన యువకుడు పెళ్లికి నిరాకరించడంతో బాలిక ఆత్మహత్య

ధర్మపురి,ప్రభాతవార్త

ప్రేమించిన యువకుడు పెళ్లికి నిరాకరించి,మోసానికి పాల్పడడంతో 17 ఏళ్ల బాలిక 3 నెలల క్రితం ఆత్మహత్య యత్నానికి పాల్పడగా,చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మరణించింది. ఎస్ఐ మహేష్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ధర్మపురి మండలంకు చెందిన సదరు బాలిక జిల్లాలోని ఓ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతోంది. జగిత్యాల్లో నివాసముంటున్న కోల మనోజ్ (22) అనే యువకుడు బాలికను ప్రేమ పేరుతో వేధించి, పెళ్లి చేసుకుంటానని మాయ మాటలు చెప్పి లొంగ తీసుకున్నాడు.శారీరకంగా వాడుకొని, కొన్ని రోజుల తర్వాత పెళ్లి చేసుకోవడానికి నిరాకరించి, చస్తే చావు అని బెదిరించాడు. దాంతో తీవ్ర మనస్థాపానికి గురైన బాలిక డిసెంబర్ 8,2025 న ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగింది. కుటుంబ సభ్యులు గమనించి జగిత్యాల్లోని ఓ ఆస్పత్రికి తరలించగా, అక్కడినుండి హైదరాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. సుమారు గత మూడు నెలల నుండి చికిత్స పొందుతూ, శనివారం మరణించింది. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, విచారణ చేపట్టినట్టు ఎస్సై తెలిపారు.

## ప్రచార రథం ప్రారంభించిన కలెక్టర్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథక కరపత్రాన్ని మరియు ప్రచార రథాన్ని బుధవారం ప్రారంభించిన జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా రెడ్ కో అధికారి డి మనోహర్, ఆర్డీవో మధుసూదన్ జడ్పీ సీఈఓ గౌతమ్ రెడ్డి డి పి ఆర్ ఓ నరేష్ డిపిఓ మదన్ మోహన్, డి వై ఎస్ ఓ రవికుమార్, రెడ్ కో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జయీభవ విజయీభవ 2.0 పోస్టర్ ఆవిష్కరణ

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల పట్టణంలోని పి.యం. శ్రీ జిల్లా పరిషత్ బాలికల పాఠశాల యందు తెలంగాణ ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ జగిత్యాల జిల్లా జయీభవ విజయీభవ 2.0 పోస్టర్ ను కోరుట్ల మండల విద్యాధికారి గంగుల నరేశం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ రూపొందించిన పదవ తరగతి పరీక్షకు పంచ సోపానాలు కరపత్రాలను విద్యార్థులకు అందించి విద్యార్థులు పరీక్షల సమయంలో ప్రణాళిక బద్ధంగా చదవాలని, శారీరక ఆరోగ్యం కలిగి ఉండడానికి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని, జంక్ ఫుడ్ కు దూరంగా ఉండాలని ఒత్తిడిని జయించడానికి ప్రతినిత్యం వేకువ జామున లేచి యోగా చేయాలని చెప్పారు. పూర్వ



ప్రశ్నాపత్రాల సాధన, ఒత్తిడికి దూరంగా ఉండాలని రాత నైపుణ్యం గురించి ప్రశ్న పత్రాన్ని బాగా చదివి అర్థం చేసుకొని ప్రశ్నలకు అనుగుణంగా సమాధానాలు చక్కటి రాతతో , విరామ చిహ్నాలు పాటిస్తూ, దోషాలు లేకుండా, సైడ్ హెడ్డింగ్స్ తో పాయింట్ల వారీగా స్పష్టంగా రాయాలని తెలిపారు. వినయ విధేయతలు కలిగి తల్లిదండ్రులు, గురువులు చెప్పిన మంచి మాటలు విని ఆచరించాలని ఉత్తమ పౌరులుగా ఎదగడానికి తల్లిదండ్రులను గురువులను, పెద్దలను గౌరవించి కృతజ్ఞతా భావాన్ని కలిగి ఉండాలని చదవడం అనేది ఒక అలవాటుగా మార్చుకొని, కష్టపడే తత్వాన్ని, మంచితనాన్ని సమాజం పట్ల బాధ్యతను పెంచుకోవాలని కోరిక, నమ్మకం, పట్టుదల, శ్రమ అనే ఆయుధాలతో 10వ తరగతిలో అత్యున్నత ప్రమాణాలతో ,ఉన్నత శ్రేణిలో ఉత్తీనులై, ఉన్నత శిఖరాలు చేరుకోవాలని తల్లిదండ్రుల యొక్క ఆశయాలను నెరవేర్చుకుని బాధ్యతగల పౌరులు ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.గంగాధర్,సి.హెచ్ కృష్ణ మోహన్ రావు, ఎండి.అబ్దుల్ రావూఫ్, కె.శ్రీనివాస్, ఉపాధ్యాయులు, సి.ఆర్.పి పి.గంగాధర్, జ్యోతిలు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## ఐఎంఏ ఆధ్వర్యంలో హోలీ వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణ శివారులోని ఐఎంఏ భవన ఆవరణలో హోలీ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ రేగొండ రాజేష్ మాట్లాడుతూ ఈ హోలీ పండుగ పట్టణ ప్రజల కుటుంబాల్లో ఆనందాన్ని నింపాలని కోరారు. అనంతరం వైద్యులు తమ కుటుంబ సభ్యులందరూ కలిసి రంగులతో హోలీ ఆటలాడారు. ఈ కార్యక్రమంలో వైద్యులు అనుప్ రావు, జగదీశ్వర్, అన్వేష్, రవికిరణ్, మనోజ్ కుమార్, ఇంద్రనీల్, రమేష్, నరేష్, రాజేందర్, రాజేష్, లక్ష్మీ మ్రపతి, సంతోష్, రఘుపతి, మహిళా వైద్యులు స్వాతి అనూప్, అనురాధ జగదీశ్వర్, జ్యోత్స్న, ప్రియాంక, గీత ఇంద్రనీల్, శృతి, దీప్తి, విజయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత స్థాయిలో పైడిమడుగు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి మూడో బహుమతి

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల మండలంలోని పైడిమడుగు గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మక గుర్తింపు పొందింది. 2024-25 సంవత్సరానికి గాను నేషనల్ ఫెడరేషన్ కొపరేటివ్ బ్యాంకు ఆధ్వర్యంలో, నెషనల్ బ్యాంకు ఆఫ్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ (నాబర్డ్) సిఫారసుతో నిర్వహించిన ఉత్తమ పనితీరు కనబరిచిన సహకార సంఘాల ఎంపికలో పైడిమడుగు సంఘం అఖిల భారత స్థాయిలో మూడో బహుమతిని దక్కించుకుంది. దేశవ్యాప్తంగా ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పనితీరు, ఆర్థిక నిర్వహణలో పారదర్శకత, రైతులకు అందించిన రుణాలు, ఇతర సేవలను సమగ్రంగా పరిశీలించి ఈ అవార్డును ప్రకటించారు.అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమం ఈ నెల 17న గాంగ్టాక్ , సిక్కిం రాష్ట్రంలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు పాల్గొని అవార్డును స్వీకరించనున్నారు. ఈ విజయంతో పైడిమడుగు సహకార సంఘానికి జాతీయ స్థాయిలో విశిష్ట గుర్తింపు లభించింది. సంఘ అభివృద్ధికి కృషి చేసిన పాలకవర్గ సభ్యులు, సిబ్బంది, రైతు సభ్యుల సమిష్టి శ్రమ ఫలితమే ఈ ఘనతగా సంఘ ప్రతినిధులు తెలిపారు. భవిష్యత్తులో కూడా రైతులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

మేడిపల్లి, ప్రభాతవార్త :

మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన చెలిమెల సంపూర్ణ, బన్న కార్తీక్,బన్న సుజాత లకు బుధవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ముస్కెం జలంధర్ గౌడ్ మాట్లాడుతూ పేదల ఆరోగ్య కోసం ప్రభుత్వం అండగా ఉంటుందని, సి ఎం రిలీఫ్ ఫండ్ పేదలకు అర్థికంగా సహాయపడుతుందన్నారు.చెక్కులు మంజూరు చేపించడం పట్ల బాధిత కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. చెక్కుల మంజూరీకి సహకరించిన ఎంఎల్ఏ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులకు బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## పోలీస్ విధులకు ఆటంకం కలిగించిన వారిపై కేసు నమోదు

కోరుట్ల, ప్రభాతవార్త :

పట్టణంలోని భీమునిదుబ్బ ప్రాంతంలో మంగళవారం రాత్రి 11 గంటల సమయంలో కోరుట్ల హెడ్ కానిస్టేబుల్ లింబాద్రి, కానిస్టేబుల్ గంగాధర్ లు చేస్తున్నారు. ఈ క్రమంలో భీముని దుబ్బ దగ్గరలో కొంతమంది వ్యక్తులు డీజే పెట్టుకుని డాన్స్ లు చేస్తున్నారని, సమాచారం ద్వారా అక్కడికి వెళ్లి వారిని డీజే ఆఫ్ చేయమని, వారిని అక్కడి నుండి వెళ్ళమని కోరగా వారు వినకుండా డాన్స్ లు చేయగా , హెడ్ కానిస్టేబుల్ లింబాద్రి వారిని తన ఫోన్లో వీడియో తీస్తున్నాడు. ఈ సందర్భంగా కోరుట్ల కు చెందిన గడల విజయ్, డీజే రమేష్, దినాకర్, మహేందర్ అనే వ్యక్తులు హెడ్ కానిస్టేబుల్ యొక్క ఫోన్ లాక్కొని కింద పడవేయగ, అట్టి ఫోన్ తీసుకోవడానికి ప్రయత్నించిన గంగాధర్ను కలర్ పట్టుకుని నెట్టివేసి వారి డ్యూటిలకు ఆటంకపరిచినారు. హెడ్ కానిస్టేబుల్ లింబద్రి ఫిర్యాదు మేరకు నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చిరంజీవి వివరించారు.

## శ్రీదేవి,భూదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కల్యాణం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణం లో కల శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయము లో ఆలయం వార్షికోత్సవం సందర్భంగా బుధవారం రాత్రి 8 గంటలకు శ్రీదేవి,భూదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కల్యాణం అర్చకులు బీర్ణంది నర్సింహా చారి వేద మంత్రోచ్చరణ ల మధ్య వైభవంగా జరిగింది. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ జరిగినది. ఆలయ ఛైర్మన్ ఎతిరాజం నర్సయ్య, ధర్మకర్తలు నేతి శ్రీనివాస్, కటుకం దివాకర్, కోట గంగాధర్, గోడికె రాములు, చిలువేరి విజయ్ కుమార్, చిట్యాల పద్మ, ఈఓ ఎం. విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ పి. నర్సయ్య, భక్తులు పాల్గొన్నారు.

## నిరుపేద యువతీ వివాహానికి ఆర్థిక చేయూత

గంగాధర,ప్రభాత వార్త :



గంగాధర మండలం కొండయ్య పల్లె గ్రామం లోని నిరుపేద కుటుంబానికి చెందిన మల్యాల రాజయ్య కుమార్తె ఐశ్వర్య వివాహానికి సామాజిక వేత్త తూడి లచ్చన్న మానవతా హృదయంతో ఇరువై వేల రూపాయలు ఆర్థి క సహాయం చేశారు ఈ కార్యక్రమం లో సర్పంచ్ మాల్యాల వినయ్ సాగర్ టి ఎల్ యువ సేన సభ్యులు పాల్గొన్నారు

## నేషనల్ సైనిక్ స్కూల్ కు ఎంపికైన లిటిల్ జీనియస్ విద్యార్థి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



కోరుట్ల లిటిల్ జీనియస్ హైస్కూల్ లో 8వ తరగతి చదువుతున్న రాచర్ల హృషీకేష్ నేషనల్ సైనిక్ స్కూల్ నిర్వహించిన పరీక్షలో ఉత్తమ మార్కులు సాధించి నేషనల్ సైనిక్ స్కూల్ కు ఎంపికైనాడు. ఏలాంటి ముందస్తు శిక్షణ లేకుండానే కేవలం తరగతిలో నేర్చుకున్న విషయ పరిజ్ఞానంతోనే పరీక్షలలో అత్యుత్తమ మార్కులు సాధించి 136 మార్కులతో ఎంపిక కాబడ్డాడు. ఈ సందర్భంగా బుధవారం నాడు పాఠశాల ప్రాంగణంలో హృషీకేష్ తో పాటూ వారి తలిదండ్రులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బండి మహాదేవ్ మాట్లాడుతూ వచ్చిన అవకాశాన్ని హృషీకేష్ సద్వినియోగం చేసుకున్నాడు కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదని విద్యార్థులందరు హృషీకేష్ ను చూసి నేర్చుకోవాలని ఆ విధంగానే శ్రమచేసి మంచి స్థానాన్ని పొందాలని, హృషీకేష్ సైనిక్ స్కూల్ లో కూడా మంచి ప్రగతి సాధించాలని మా పాఠశాల కు కీర్తి తేవాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పాఠశాల హైస్కూల్ ప్రిన్సిపాల్ రాధాకృష్ణ , ప్రైమరీ ప్రిన్సిపాల్ వినోద , ప్రీ ప్రైమరీ ప్రిన్సిపాల్ సంధ్యారాణి , పాఠశాల డైరెక్టర్ రాజు ,అడ్వైజర్ శంకర్ , ఉపాధ్యాయులు ఆమెరా మేడమ్ , శశికళ ,సుధాకర్ , ప్రమీల , జీవిత , మహేష్ , పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోని 31వ వార్డులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే డా.సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస విరమణ చేసి, రమజాన్ మాసం యొక్క పవిత్రత, శాంతి, సౌభ్రాతృత్వ సందేశాన్ని ప్రస్తావించారు. ప్రజలందరూ ఐక్యంగా, సఖ్యతతో ఉండాలని ఆయన ఆకాంక్షి ంచారు. బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, కౌన్సిలర్ వెంకటేష్, నాయకులు ఫహీం, కిరణ్ , మధు, సనావుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## 3వ వార్డు అభ్యర్థి సమతా కుమార్‌కు ఘన సన్మానం

**సుల్తానాబాద్,ప్రభాతవార్త:**

సుల్తానాబాద్ పట్టణంలో ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో విజయం సాధించిన 3వ వార్డు అభ్యర్థి కందునూరి సమతా కుమార్ కి ఘనంగా సన్మానం నిర్వహించారు. బిజెపి పట్టణ అధ్యక్షులు కూకట్ల నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా సాగింది.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు కడారి అశోక్ రావు, పల్లె సదానందం ముఖ్య అతిథులుగా పాల్గొని సమతా కుమార్ ని అభినందించారు.పార్టీ పట్ల ఆయన చూపిన నిబద్ధత, సేవాభావం, ప్రజలతో ఉన్న అనుబంధాన్ని నాయకులు ప్రశంసించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సమతా కుమార్ భవిష్యత్తులో మరింత బాధ్యతతో పనిచేసి వార్డు అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కారానికి కృషి చేయడం ద్వారా పార్టీ ప్రతిష్టను మరింత పెంచాలని సూచించారు.ఈ



కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గర్రెపల్లి నారాయణ స్వామి, కోశాధికారి కామనీ రాజేంద్రప్రసాద్, మాజీ మండల అధ్యక్షులు కొమ్ము తిరుపతి యాదవ్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు చాతరాజు రమేష్, వాణిజ్య సెల్ అధ్యక్షులు ఎల్లంకి రాజన్న, లంక శంకర్, నాగులమల్యాల తిరుపతి, చిటవేణి సదయ్య, పల్లె తిరుపతి, గుడ్ల వెంకటేష్, గజాబింకర్ పవన్, శ్రీనివాస్‌తో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజ్యసభ స్థానాల్లో మాదిగలకు అవకాశం కల్పించాలి

మంథని సామ్యేల్ మాదిగ

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** తెలంగాణలో త్వరలో ప్రకటించబోయే రెండు రాజ్యసభ స్థానాల్లో మాదిగ సామాజిక వర్గానికి అవకాశం కల్పించాలని ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్పీ జాతీయ నాయకులు మంథని సామ్యేల్ మాదిగ డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం గతంలో చేసిన తప్పిదాలను సరిదిద్దుకుని, మాదిగల పట్ల తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆయన కోరారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు మూడు లోక్‌సభ స్థానాల్లోనూ, ఇటీవల జరిగిన ఐదు ఎమ్మెల్సీ



స్థానాల్లోనూ ఒక్క అవకాశం కూడా ఇవ్వకపోవడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. సామాజిక ఉద్యమ నేత మందకృష్ణ మాదిగ పోరాట ఫలితంగా సాధించుకున్న వర్గీకరణ ఫలాలను దక్కనివ్వకుండా చేయడం సరికాదని మండిపడ్డారు. 11 శాతం జనాభా ఉన్న మాదిగలకు రిజర్వేషన్లలో కేవలం 9 శాతం మాత్రమే కేటాయించి గప్పాలు కొడుతున్నారని విమర్శించారు. రాజ్యాంగబద్ధంగా రావాల్సిన హక్కులను కాపాడాలని, లేనిపక్షంలో 30 ఏళ్లుగా సామాజిక న్యాయం కోసం పోరాడుతున్న మాదిగలు చూస్తూ ఊరుకోరని ఆయన హెచ్చరించారు.

## గ్రామ వ్యవస్థపై వార్డు సభ్యులకు శిక్షణ

-ఎంపీడీవో అనిల్ రెడ్డి



**ఓదెల,ప్రభాతవార్త:**ఓదెల మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో ఉన్న ఐకెపి సమావేశ మందిరములో అలాగే మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని గ్రామ పంచాయతీల వార్డు సభ్యులకు 5 రోజులు నిర్వహించే శిక్షణ శిబిరాన్ని ఎంపీడీవో వి.అనిల్ రెడ్డి ప్రారంభించినారుఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమం గురించి టి ఓ టి లు మీ అందరికీ శిక్షణ ఇచ్చుట కొరకు దాదాపు 10 రోజులు హైదరాబాద్ లో శిక్షణ తీసుకొని మన దగ్గరికి రావడం జరిగిందని బుధవారము నుండి 5 రోజులు జరిగే శిక్షణ ప్రతి అంశం మీ గ్రామ పంచాయతీ వ్యవస్థ జరుగు విధానం పై శిక్షణ ఇవ్వడం జరుగుతుంది అలాగే వివిధ శాఖల వారితో కూడ కొన్ని ప్రత్యేక క్లాస్ లు నిర్వహించ బడును అని తెలిపినారు మొదటి రోజు అంగన్వాడీ, బాల్యవివాహముల నిర్మూలన,పేదరిక నిర్మూలన మరియు వృద్ధులను చూచుకొనుటలో కొడు కులు నిర్లక్ష్యంగా వహించినచో చట్ట పరమైన చర్యలు తీసుకొనుట వంటి అంశాల పైన శిక్షణ ఇచ్చారు ఈ కార్యక్రమములో పి నాగరాజు, సాగర్,ఎస్ దిలీప్,రాజేందర్, ఎస్ భాస్కర్,రణధీర్, వేణుగోపాల్,శ్రీమతి అరుణ,శ్రీమతి పద్మ,సూపర్ వైజర్, వార్డు సభ్యులు,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పోస్టల్ ద్వారా ఇంటి వద్దకే భద్రాద్రి తలంబ్రాలు

**ఓదెల,ప్రభాతవార్త:**

తెలంగాణ పోస్టల్ సర్కిల్, శ్రీ రామ నవమి సందర్భంగా భద్రాద్రిలో నిర్వహించే శ్రీ సీతా రామచంద్రస్వామి కళ్యాణోత్సవంలోని పవిత్ర "తలంబ్రాలు" అలాగే ప్రసాదాన్ని రాష్ట్రంలోని అన్ని పోస్టాఫీసుల ద్వారా భక్తుల ఇళ్లకు నేరుగా పంపిణీ చేసే ప్రత్యేక సేవను అందిస్తోంది.గత సంవత్సరాల మాదిరిగానే, భక్తులు భద్రాద్రికి ప్రయాణించాల్సిన అవసరం లేకుండా పవిత్ర తలంబ్రాలను పొందేందుకు తెలంగాణ ఎండోమెంట్స్ శాఖ సహకారంతో ఈ కార్యక్రమం చేపట్టబడుతోంది రాష్ట్రంలోని అన్ని పోస్టాఫీసుల ద్వారా భక్తులు క్రింది సేవలను పొందవచ్చని సబ్ డివిజన్ తపాలా ఇన్స్పెక్టర్ ఏ మోహన్ తెలిపారు. 1.అంత్రాలయ అర్చన – కళ్యాణ తలంబ్రాలుభద్రాచల సీతారామ స్వామి కళ్యాణ తలంబ్రాల ప్యాకెట్ (1 ముత్యం, కుంకుమ, మిశ్రీ మరియు కాజు గింజలు) లకురూ. 450/ 2).ముత్యాల తలంబ్రాలుభద్రాచల సీతారామ స్వామి కళ్యాణ తలంబ్రాల ప్యాకెట్ ముత్యంకురూ. 151/భక్తులు అవసరమైన రుసుము చెల్లించి ఏ పోస్టాఫీసులోనైనా ఈ అవకాశాన్ని పొందవచ్చు స్పీడ్ పోస్టు ద్వారా భక్తుల గృహద్వారాలకు పంపిణీ చేయబడతాయి27 మార్చి 2026న భద్రాద్రిలో నిర్వహించనున్న శ్రీ రామ నవమి మహోత్సవాలకు హాజరుకాలేని భక్తులకు ఈ సేవ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని జమ్మికుంట సబ్ డివిజన్ తపాలా శాఖ ఇన్స్పెక్టర్ ఏ. మోహన్, పోత్కపల్లి సబ్ పోస్ట్ మాస్టర్ బి మనోహర్ ఒక ప్రకటన తెలిపారు

## వార్డు సభ్యులకు శిక్షణ

కాల్వ శ్రీరాంపూర్. ప్రభాతవార్త:



మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీడీవో రామ్మోహన్ చారి బుధ వారం మండల పరిషత్ సమావేశ మందిరంలో వార్డు సభ్యులకు, ఉప సర్పంచ్లకు శిక్షణ తరగతులు నిర్వహించారు. శిక్షణ తరగతులను ఎంపీడీవో రామ్మోహన్ చారి ఎంపిఓ ఆరిఫ్ లు ప్రారంభించి వార్డు సభ్యులకు ఉపసర్పంచ్ లకు ప్రత్యేక ట్రైనర్లచే అవగాహన కల్పించారు. బుధవారం నుండి ప్రారంభమైన శిక్షణ తరగతులు ఈనెల 13 వరకు కొనసాగనున్నాయి.ఈ సందర్భంగా ఎంపీడీవో రామ్మోహన్ చారి మాట్లాడుతూ వార్డుమెంబర్లకు పంచాయతీరాజ్ వ్యవస్థ కీలక మైన బాధ్యతలు కట్టబెట్టిందన్నారు. వార్డుల్లో సమస్యలు గుర్తించి పరిష్కరించడంలో చురుగ్గా వ్యవహరించాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరేలా కృషి చేయాలన్నారు. పంచాయతీరాజ్ చట్టం, గ్రామసభల నిర్వహణ, ఆర్థిక వ్యవహారాలు, అభివృద్ధి పథకాల అమలు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై వార్డు సభ్యులకు అవగాహన కల్పించారు.వార్డు సభ్యులు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఆరిఫ్ సూపరెంటెంట్ శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ రవి ట్రైనర్స్ ముత్యాల సందీప్, ప్రసాద్, రాజేందర్, వెంకటేషము తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో ఆడపిల్లలు అన్ని రంగాలలో రాణించాలి

**ఓదెల,ప్రభాతవార్త:** ఓదెల మండలంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా విద్యార్థినిలకు వ్యాస రచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహసిల్దార్ ధీరజ్ కుమార్, గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీమతి జి.కవిత జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయా అరుణ, జెండర్ స్పెషలిస్ట్ జె. సుచరిత పాల్గొని బహుమతులు అందజేశారు ఈ సందర్భంగా తహసిల్దార్ ధీరజ్ కుమార్ మాట్లాడుతూ బాలికలు ఉన్నత విద్య ను అభ్యసించి అన్ని రంగాలల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ బి. ఉమాదేవి, జిల్లా మహిళా సాధికారత కేంద్రం అకౌంటెంట్ ఎం. సమత, క్యాడర్ ఎన్జీవో సిబ్బంది, కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయినిలు విద్యార్థినిలు పాల్గొన్నారు.




## జిల్లాలో ఆరవ రోజు ఇంటర్ పరీక్షలు ప్రశాంతం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:జగిత్యాల జిల్లాలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు 30 పరీక్ష కేంద్రాల్లో నిర్వహించడం జరిగింది.జనరల్ కోర్సులకు సంబంధించి 6080 విద్యార్థులకు గాను 5976 విద్యార్థులు హాజరు కాగా 104 విద్యార్థులు గైర్హాజరయ్యారు. మరియు ఒకేషనల్ కోర్సులకు సంబంధించి 845 విద్యార్థులకు గాను 807 విద్యార్థులు హాజరు కాగా 38 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. మొత్తంగా 97.95 శాతం విద్యార్థులు పరీక్షలు రాశారు. జిల్లాలోని ప్రతి పరీక్షా కేంద్రంలో వైద్య శిబిరం కలదు కావున అవసరమైన విద్యార్థులు వినియోగించుకోవాలని ఎవరైనా విద్యార్థులు బుధవారం పరీక్ష సరిగ్గా రాయకపోయినప్పటికి ఎలాంటి మానసిక ఒత్తిడికి గురికాకుండా రేపటి పరీక్షకు సిద్ధం కావాలని, ఎలాంటి అనుచిత నిర్ణయాలు తీసుకోకూడదని సూచించారు.జిల్లాలో మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని, విద్యార్థులు ఏదైనా మానసిక ఒత్తిడి కి లోనవుతున్న వారు టెలి మానస్ సహాయ కేంద్రం నెంబర్ 14416 కి ఫోన్ చేసిమానసిక వైద్యుల సహాయం పొందగలరని జిల్లా పరీక్షల కన్వీనర్ బి. నారాయణ తెలిపారు.

## ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కుమారుడికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రివర్యులు భట్టి విక్రమార్క కుమారుడు సూర్య విక్రమాదిత్య ముందస్తు వివాహ వేడుక పెళ్లి కొడుకు వేడుక కార్యక్రమానికి ప్రజాభవన్ కి హాజరై శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ రాధిక దంపతులు.

## పోచమ్మ గుడి వద్ద సెల్ టవర్ వద్దు

గ్రామసభలో బ్రాహ్మణపల్లి గ్రామస్థుల తీర్మానం

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామ పోచమ్మ గుడి వద్ద ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా చేపట్టిన సెల్ టవర్ నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలని గ్రామస్థులు ఏకగ్రీవంగా తీర్మానించారు. బుధవారం గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ మేకల రోజారాణి విజయ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ప్రత్యేక గ్రామ సభలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆలయం ముందు సెల్ టవర్ నిర్మిస్తే భక్తులకు, ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయని, అందుకే పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో ఇప్పటికే పనులను అడ్డుకున్నట్లు గ్రామస్థులు తెలిపారు. ప్రజలకు ఇబ్బంది లేని విధంగా వేరే ప్రాంతంలో టవర్ నిర్మించుకుంటే తమకు అభ్యంతరం లేదని, కానీ గుడి వద్ద మాత్రం వద్దని సభలో స్పష్టం చేశారు. ఈ మేరకు చేసిన తీర్మానాన్ని జిల్లా కలెక్టర్ కు సమర్పించాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. ఒకవేళ అక్రమ మార్గంలో పనులు కొనసాగిస్తే స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ జంగిలి శేఖర్, పంచాయతీ కార్యదర్శి ఝాన్సీ, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి అర్హులు దరఖాస్తు చేసుకోవాలి

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో కోరారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుం బాలలో, కుటుంబాన్ని పోషించే ప్రధాన వ్యక్తి (18 నుండి 60 ఏళ్ల మధ్య వయసు గలవారు) మరణించినట్లయితే, ఆ కుటుంబానికి ఈ పథకం కింద రూ. 20 వేల ఆర్థిక సహాయం అందుతుందని కలెక్టర్ తెలిపారు. అయితే, మరణించిన వ్యక్తి కుటుంబానికి ప్రభుత్వం నుంచి ఇతర ఎటువంటి ఆర్థిక సహాయాలు అందకుండా ఉంటేనే ఈ పథకం వర్తిస్తుందని ఆయన స్పష్టం చేశారు. అర్హులు తమ దరఖాస్తులను ఆన్‌లైన్‌లో లేదా సంబంధిత పంచాయతీ కార్యదర్శి, ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాల్లో సమర్పించాలని కలెక్టర్ సూచించారు.

# మెట్‌పల్లిలో ఘనంగా హోలీ వేడుకలు

**-రంగులు జల్లుకున్న యువత**
**- పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ లింబాద్రి**

మెట్ పల్లి టౌన్,ప్రభాతవార్త :



మెట్‌పల్లిలో హోలీ పండుగను బుధవారం ప్రజలు అత్యంత ఉత్సాహంతో జరుపుకున్నారు. ఉదయం నుంచే యువత రంగులు జల్లు కుంటూ, డీజే సాంగ్స్‌కు కాలు కదిపి సందడి చేశారు. వీధులన్నీ రంగుల హరివిలాసంగా మారాయి.ఈ వేడుకల్లో మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్



మైలారపు లింబాద్రి పాల్గొని కౌన్సిలర్లు, ఆర్యవైశ్య యువతతో కలిసి రంగులు జల్లుకున్నారు. హోలీ పండుగ స్నేహభావం, ఐక్యతకు ప్రతీక అని ఆయన పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు సఖ్యతతో, ఆనందంగా పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు.పట్టణంలోని పలు కాలనీలు, చిన్నారులు, మహిళలు కూడా హోలీ సంబరాల్లో భాగమయ్యారు.మెట్ పల్లిలో ఈసారి హోలీ పండుగ ఆనందోత్సాహాలతో సాగి ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు మైలారపు రాము, వాసవి గార్డెన్ అధ్యక్షులు కోట కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామిని కలిసిన కౌన్సిలర్ నరేష్

మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త :

మెట్‌పల్లి మున్సిపాలిటీ మూడవ వార్డు కౌన్సిలర్‌గా నూతనంగా ఎన్నికైన బత్తుల నరేష్ బుధవారం హైదరాబాద్‌లో రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామిని మర్యాదపూర్వకంగా కలిశారు. కౌన్సిలర్‌గా విజయం సాధించిన తర్వాత మొదటిసారి మంత్రి కార్యాలయానికి వెళ్లిన ఆయన, మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా వార్డు అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని విన్నవించారు. కౌన్సిలర్‌గా ఎన్నికైన నరేష్‌ను మంత్రి వివేక్ వెంకటస్వామి అభినందించారు. ప్రజలు నమ్మకంతో గెలిపించినందుకు, నిరంతరం ప్రజల చెంతనే ఉంటూ వార్డు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. మెట్‌పల్లి పట్టణ అభివృద్ధికి ప్రభుత్వ పరంగా పూర్తి సహకారం ఉంటుందని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు.వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు



మంత్రి సానుకూలంగా స్పందించడం పట్ల కౌన్సిలర్ బత్తుల నరేష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యాంగ రక్షక దళ్ అధ్యక్షులు రెంజర్ల రాజేష్, ఎన్నం రమేశ్, తరాల్ల కార్తీక్, బిట్లుగు కార్తీక్. దుర్గం సిద్దార్థ రామ్మూర్తి. ఆనందం తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు ఆసుపత్రులు నిబంధనలు పాటించాలి

**-ప్రైవేటు ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్‌ల ఆకస్మిక తనిఖీ**
**-జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి**

మెట్ పల్లి,ప్రభాతవార్త:



ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలు తప్పకుండా పాటించాలని, నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఉప వైద్యాధికారి,మాతా శిషు సంరక్షణ అధికారి డాక్టర్ ముస్కు జైపాల్‌రెడ్డి అన్నారు. మెటుపల్లి పట్టణంలోని పలు ప్రైవేట్ ఆస్పత్రులను,స్కానింగ్ సెంటర్లను డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ జైపాల్ రెడ్డి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రైవేట్ ఆస్పత్రులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని, అతిక్రమించిన వారిపై క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్, పి సి పి ఎన్‌డిటి యాక్టుల ప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరిం చారు.ఆసుపత్రి రిజిస్ట్రేషన్ సమయంలో సమర్పించిన డాక్టర్ల ద్వారా నే వైద్య సేవలు అందించాలని,కొత్తగా ఎవరైనా డాక్టర్లు వచ్చినట్లయితే రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ల లో ఆడిషన్ చేశాకే వారి సేవలు వినియోగించుకోవాలని తెలిపారు.స్కానింగ్ సెంటర్లలో గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధిత చట్టం 1994 ప్రకారం లింగ నిర్ధారణ చేసి ఆడ,మగ అని చెప్పడం చట్టరీత్యా నేరమని,స్కానింగ్ సెంటర్లలో స్కానింగ్ మిషన్స్,డాక్టర్ల అర్హత ధ్రువీకరణ పత్రాలు దరఖాస్తు చేసుకున్న విధంగానే ఉన్నాయా అని పరిశీలించారు.ఫారం ఎఫ్ లు ప్రతినెల 5వ తారీఖు లోపు వారికి కేటాయించబడిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేన్ద్ర,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలలో సబ్మిట్ చేయవలసిందిగా ఆదేశించారు.అలాగే ఫారం ఎఫ్‌లు ఆన్లైన్లో,ఆఫ్లైన్లో ఒకే విధంగా ఉండాలన్నారు. లింగ నిర్ధారణ చేసేటప్పుడు పేషంట్లకు కనపడే విధంగా ఇక్కడ లింగ నిర్ధారణ చేయబడదు లింగ నిర్ధారణ చేసినచో కఠిన చర్యలు తీసుకోబడతాయి అను ప్లెక్సీ బోర్డులు,ఫోం బోర్డులు ఏర్పాటు చేయాలని,ఇట్టి నిబంధనలు అతిక్రమించి లింగ నిర్ధారణ చేసినచో జరిమానా విధించబడడమే కాకుండా,గర్భిణీ మినహా ప్రోత్సహించిన వారిపై కూడా జరిమానా,మూడు నెలల జైలు శిక్ష కూడా ఉంటుందని, వైద్యుల యొక్క రిజిస్ట్రేషన్ కూడా రద్దుపరుచబడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ తరాల శంకర్, ఆరోగ్య విస్తీర్ణ అధికారి రాజేశం,తదితరులు పాల్గొన్నారు.

# ఓదెల మల్లన్నకు మొక్కులు చెల్లించుకున్న ప్రేమ్ సాగర్ రెడ్డి

ఓదెల, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో భక్తుల సందడి నెలకొంది జాతర దినం బుధవారం కావడం వలన భక్తులు అధిక సంఖ్యలో వచ్చి శ్రీ మల్లికార్జున స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు శ్రీ మల్లికార్జున స్వామి కి మొక్కులు చెల్లించుకోవటానికి ఓదెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి తన కుటుంబంతో వచ్చి స్వామివారికి



పట్నాలు బోనాలు అర్చనలు చేసి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు భక్తులు ఉదయం నుండి స్వామివారికి అభిషేకాలు అర్చనలు పట్నాలు బోనాలు పుట్టు వెంట్రుకలు కోడెను కట్టుట తోపాటు ఇతర మొక్కులను చెల్లించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు ఓదెల శ్రీ మల్లికార్జున స్వామిని కోరుకోగానే కొంగు బంగారం చేసే దేవుడు ఓదెల మల్లన్న ఆని భక్తులు అంటారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఆలయ ఈవో బి సదయ్య, ఆలయ జూనియర్ అసి స్టెంట్ ముద్దసాని కుమార స్వామి తగు ఏర్పాట్లు చేసినారు.

# మెట్‌పల్లి వార్త



## మాజీ కౌన్సిలర్ షాకీర్ ఆస్తులపై విచారణ జరపాలి

మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త:



పట్టణంలోని 12వ వార్డు మాజీ కౌన్సిలర్ షాకీర్ పదవిని అడ్డం పెట్టుకొని కోట్లాది రూపాయలు అక్రమంగా సంపాదించాడని,ఆ సంపాదనతో పెద్ద మొత్తంలో ఆస్తులు కూడా పెట్టాడని ఆరోపించారు. బుధవారం వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ... వార్డులో నూతనంగా ఇల్లు నిర్మించుకున్న వారి దగ్గర నుంచి అర్బన్ హౌసింగ్ కాలనీ ఇల్లు ఇప్పిస్తానని, మీటర్లు పెట్టిస్తానని, ఇంటి నంబర్లు ఇప్పిస్తానని, గవర్నమెంట్ ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి. ప్రభుత్వ పథకాలు మంజూరు చేయిస్తానని పేద ప్రజల నుంచి పెద్ద మొత్తంలో డబ్బులను వసూలు చేశాడని .. గత 15 ఏళ్లుగా పదవిలో ఉన్న ఆయన భారీ మొత్తంలో ఆస్తులను కూడా పెట్టుకున్నాడని 12వ వార్డు ప్రస్తుత కౌన్సిలర్ సుమయ్య తబస్సు ఆరోపించారు. ఏ వ్యాపారం కానీ.. ఏ ఇతర పనులు చేయని మాజీ కౌన్సిలర్ షాకీర్ కు పెద్ద మొత్తంలో ఆస్తులు ఎక్కడి నుంచి ప్రజలకు తెలపాలన్నారు. ఖరీదైన కారు కొనుగోలు కు డబ్బులు ఎలా సమకూరాయని ప్రశ్నించారు.వీటి అన్నిటిపై ప్రభుత్వం విచారణ జరిపి ఆస్తులను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. పేదల నుంచి వసూలు చేసిన డబ్బులను తిరిగి వారికి అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 12 వార్డు ప్రస్తుత కౌన్సిలర్ సుమయ్య తబస్సుమ,శాంత, హసీనా,అనిత,సంగీత, జమీలా, రఫీఖా, లక్ష్మీ , ముంతాజ్ బేగం. బేగు, మాయ, మనిషా, జమాల్ , చోటు, శశిపాల్ ,రియాజ్, తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 31 నాటికి రాఘవాపూర్ స్త్రీ భవనం ప్రారంభించాలి

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:

మండలంలోని రాఘవాపూర్ గ్రామంలో నిర్మిస్తున్న స్త్రీ భవనాన్ని ఈ నెల 31వ తేదీ నాటికి ప్రారంభించేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన భవన నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భవనానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న చిన్న చిన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి, గడువులోగా భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. కలెక్టర్ వెంట మంథని ఆర్డీవో సురేష్, తహసిల్దార్ ఆరిఫోద్దీన్, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేత్రదాత కనికిరెడ్డి బాపు సంస్మరణ సభ

ఓదెల,ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలో కనికిరెడ్డి బాపు సంస్మరణ సభను వారి నివాసంలో కుటుంబ సభ్యులు, సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో నిర్వహించి వచ్చిన బంధు మిత్రులకు నేత్ర అవయవ శరీర దానాలపై అవగాహన కల్పించారు ముఖ్యఅతిథిగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ సదాశయ ఫౌండేషన్ వారి జ్ఞాపికను భార్య రాయ మల్లమ్మ కుమారుడు కిషోర్ కుమార్తెలు శైలజ శిరీషలకు అందజేసి కుటుంబ సభ్యులకు, సదాశయ ఫౌండేషన్ సేవలను ప్రశంసిస్తూ అభినందనలు తెలిపినారు ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు క్యాతం మల్లేశం, ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, క్యాతం వెంకటేశ్వర్లు, బాలసాని సంతోష్ పాల్గొని నేత్రదాతకు నివాళులు అర్పించారు.

# దొంగలకు వరప్రధాయిని

**తొమ్మిదవ ప్యాకేజ్**

**ముడిసరుకు దొంగల పాలు**

**భారీ ఇనుప పైపులు షీట్లుగా కత్తిరించి విక్రయాలు**

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

తొమ్మిదవ ప్యాకేజ్ ప్యాకేజీ పనులు కొంతమంది దొంగలకు వర ప్రధాయినిగా మారింది. కాసులకు కక్కుర్తి పడి 9వ ప్యాకేజ్ పనులకై తీసుకువచ్చిన ముడి సరుకు కత్తిరించి అమ్ముకుంటున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఎత్తిపోతల పథకం ద్వారా గంభీరావుపేట మండలం నాగంపేట గ్రామ శివారులో రెండవ గ్రిడ్ నిర్మాణము, ముస్తఫా నగర్ గ్రామ శివారులో జరగాల్సిన పైప్ లైన్ పనులకై తెచ్చిన ముడి సరుకులను కొంతమంది కట్టర్లతో కత్తిరించి గుట్టు చప్పుడు కాకుండా సొమ్ము చేసుకుంటున్నారు. ప్యాకేజీ పనులలో భాగంగా ఎంఆర్ కె ఆర్ కంపెనీకి చెందిన వారు పెద్ద ఎత్తున ముడి సరుకైన ప్లేట్స్ ను హైదరాబాదు నుండి ఇక్కడికి తెప్పించారు. పైపుల సైజును బట్టి ఇక్కడే రోలింగ్ చేసి పనులు చేస్తుంటారు. ప్యాకేజీ పనులు నడుస్తుండకపోవడం ఇదే అదనుగా భావించిన కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు కట్టర్ల సహాయంతో ఇనుప ప్లేట్స్ మరియు పైపులను కత్తిరించి విక్రయిస్తున్నారు. ముస్తఫా నగర్ గ్రామ శివారులో బట్టల చెరువు కెనాల్ నిర్మాణాని కై ఉన్న పైపుల దొంగతనంలో పోలీసులు నలుగురిని పట్టుకొని రిమాండ్ కు తరలించారు. ఇక్కడి పైపులను ఏకంగా గ్యాస్ కట్టర్



మిషన్ ద్వారా కట్ చేసి విక్రయిస్తుండగా వారు పట్టుపడ్డారు. ఇది జరిగే వారం తిరక్కముందే నాగం పేట గ్రామ శివారులో గ్రిడ్ నిర్మాణానికి తెచ్చిన ముడిసరుకు ప్లేట్లను విక్రయిస్తుండగా ఇందుకు సంబంధించి ఆరుగురిని రిమాండ్ కు తరలించారు. కట్ చేసిన ఇనుప ముక్కలను గ్రామ శివారులోని మల్లుపల్లి వాగులోని ఇసుకలో కప్పి ఉంచారు. ఎత్తిపోతల ప్యాకేజ్ కి సంబంధించిన ముడి సరుకు లేపటానికి వీలు కానీ భారీ పరిమాణంలో ఉన్న పైపులు దొంగిలించి సొమ్ము చేసుకోవడం ఏమిటని ప్రాంత ప్రజలు విస్మయానికి గురవుతున్నారు. ముడి సరుకైన ఇనుప పైపులు, ప్లేట్లను కట్టర్లతో కట్ చేసి విక్రయిస్తున్న ఈ ఘనపాటి దొంగలు ఎంతటి సాహసానికైనా ఒడిగడుతారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ముడి సరుకు పై సరైన నిఘాలేని పక్షంలో ప్యాకేజీ పనులు పూర్తికాకుండానే ముడి సరుకు అంతా దొంగల పాలు అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## మహిళా సంఘ భవనానికి భూమి పూజ

**ముస్తాబాద్ ప్రభాత వార్త.**



.ముస్తాబాద్ మండలము తుర్కపల్లి గ్రామములో సర్పంచ్ రెడ్డబోయిన బాగ్యమ్మ ఆధ్వర్యములో ఈజీఎస్ నిధుల ద్వారా మహిళా సంఘ భవనానికి భూమి పూజ చేసారు.ఈ సందర్బంగా సర్పంచ్ రొడ్డ బాగ్యమ్మ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కొరకు అందరూ కలిసి పని చేయాలని,మహిళా సంఘ భవనాల ద్వారా మహిళలకు ఎంతో మేలు జరుగుతుందని పొదుపు సంఘాలూ ఏర్పరచుకోవచ్చుని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమములో ఉప సర్పంచ్ గుడెపు వెంకటేష్ ,శ్రీనివాస్,జమున,కార్యదర్శి పరశురాములు,సాయి కుమార్,మచ్చ శిరీష్,సుమన్,రోజా,నవీన్,బోడేల్లి పద్మ మైసమ్మ,సత్యాచంద్రం,ఫీల్డ్ అసిస్టెంట్ దుర్గాప్రసాద్,నాగరాజు,అంకని అశోక్,చింత కింది అంజయ్య,అంకని భాను,ము రళీ,లింగం, రంజిత్,ప్రవీ ణ్,ఎల్లయ్య,అ నుష,లావణ్య,శాంతవ్వ,వజ్రవ్వ,పద్మ,మంజుల,దేవవ్వ,తదితరులు పాల్గొన్నారు.

## మూత్రశాలలకు భద్రత కరువు

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

గంభీరావుపేట మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ ఆవరణలో నిర్మించిన మూత్రశాలలకు భద్రత కరువైంది. నిర్మించి ఏడాది తిరక్క ముందే మూత్రశాలల తలుపులు విరిగి ముక్కలయ్యాయి. దీంతో వివిధ అవసరాల నిమిత్తం కార్యాలయాలకు వచ్చే మహిళలు మూత్ర శాలలు లేక ఇబ్బందులు పడుతున్నారు. కూక వేటు దూరంలో ఉన్న వివిధ కార్యాలయాల సిబ్బందికి నిత్యం మూత్రశాలల దుస్థితి కళ్లెదుట కనిపించిన తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

## సాగుకు,త్రాగుకు అందని మల్లన్నసాగర్

**ముస్తాబాద్ ప్రభాత వార్త.**

రైతులకు రైతు బంధు వేయాలని ముస్తాబాద్ భాజపా మండల అధ్యక్షులు సొల్లా క్రాంతి ఆధ్వర్యములో భాజపా నాయకులు తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా క్రాంతి మాట్లాడుతూ గత రెండు పంటల నుండి రైతులు రైతు భరోసా నిధుల కోసం ఎదురుచూస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల తరువాత వేస్తా అని రైతులను మభ్యపెట్టిన ప్రభుత్వంపై అన్నదాతలు తీవ్ర అగ్రహాముతో ఉన్నారు.మల్లన్న సాగర్ 12 వ కాలువ మరమ్మత్తులు చేయించి మండలములోని అన్ని గ్రామాల చెరువులను నింపి,మండుటెండల్లో రైతులకు సాగు నీరు అందేలా చేయాలని అన్నారు ఈ కార్యక్రమములో జిల్లా ఉప అధ్యక్షులు మల్లరపు సంతోష్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ మెంబర్ మెరుగు అంజాగౌడ్,మండల ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపి కృష్ణ,అవునూర్ సర్పంచ్ నక్క దాసరి రవి,నవీన్,మేన్గని మహేందర్,వరి వెంకటేష్,కటకం మహేష్, మండల ఉపాధ్యక్షులు చికోటి మహేష్,కాసోడి రమేష్,చిటినేని శ్రీనివాస్ రావు,బాధ నరేష్,చిగురు వెంకన్న,రవి,సార్థాని పొన్నాల సత్యం రెడ్డి,నందం,కనకయ్య,తిరుపతి,పెద్దూరి శ్రవణ్,నర్రా ప్రశాంత్,గుడికందుల మహేందర్ రెడ్డి,గూడ బాల్ రెడ్డి,ఆకాశ్,గూడ మహేందర్,వెంకటేష్,సోషల్ మీడియా కన్వీనర్ ధనుంజయ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు

## కాలువ పనులు వెంటనే పూర్తి చేయాలి

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



మండలములో అసంపూర్తిగా ఉన్న కాలువ పనులు వెంటనే పూర్తి చేయాలనీ ఎమ్మెల్సీ,తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు తీన్మార్ మల్లన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండలములోని పెద్దలింగాపూర్ గ్రామములో 23 రోజులుగా రైతులు చేస్తున్న నిరాహార దీక్షలోపాల్గొని బుధవారం ఆయన సంఘీభావం తెలిపారు. ముందుగా రామోజీపేటలో ఉన్న సీతా రాముల స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.రైతు దీక్షలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఒక కిలో మీటర్ కాలువ పూర్తి చేయడానికి ప్రభుత్వానికి పెద్ద విషయం కాదన్నారు. స్థానిక మరియు సిరిసిల్ల ఎమ్మెల్యే లు కవ్వంపల్లి సత్యనారాయణ, కేటీఆర్ ఇప్పటి వరకు స్పందించకపోవడం వెనుక మతలబు ఏమిటని ప్రశ్నించారు. దాదాపు 3కోట్లతో కాలువ పనులు పూర్తి అవుతాయని అధికారులకు, ప్రతినిధులకు తెలిసిన ఇప్పటి వరకు ఎలాంటి స్పందన లేకపోవడం సిగ్గు చేటు అన్నారు. రాష్ట్రానికి అన్నం పెట్టె రైతన్నను ప్రభుత్వం ఇబ్బంది పెట్టడం తగదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే పనులు ప్రారంభించి పూర్తి చేయాలనీ అయన డిమాండ్ చేశారు.ఫోన్ ద్వారా ఉన్నతాదికారులకు సమాచారం అందించారు.అనంతరం పలువురు రాజ్యాధికార పార్టీలో మల్లన్న సమక్షములో చేరారు.ఈ కార్యక్రమంలో నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ఆస్పత్రి ఆకస్మిక తనికి

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

గంభీరావుపేట మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ రవీందర్ బుధవారము ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని రోగులనుఆస్పత్రి సిబ్బంది అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్ లో ఉన్న పేషెంట్ ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రికి వచ్చే రోగుల వివరాలు, రక్త నమోనా కేంద్రము, ఔషధాలయము విభాగాలు పర్యవేక్షి ంచారు. నమోదును పరిశీలించారు. వేసవి కాలం ప్రారంభమైన దృష్ట్యా అన్ని రకాల మందులు సేవలు అందుబాటులో ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ సృజన్, వైద్యాధికారి శ్రీవత్సవ, వెంకటరమణ లతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.






## ఈ ఆర్ సీ ఛైర్మెన్ కు స్వాగతం పలికిన కలెక్టర్, ఎస్పీ

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**



రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో తెలంగాణ ఈ ఆర్ సీ బుధవారం నిర్వహించిన బహిరంగ విచారణకు హాజరైన తెలంగాణ ఈ ఆర్ సీ ఛైర్మెన్ డాక్టర్ జస్టిస్ డీ నాగార్జున, కే రఘు, ఈ ఆర్ సీ టెక్నికల్ విభాగం సభ్యుడు, సీ హెచ్ శ్రీనివాస్ రావు, ఈ ఆర్ సీ ఫైనాన్స్ విభాగం సభ్యులకు కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందజేసారు. ఈ కార్యక్రమంలో సెస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను సకాలంలో చెల్లించాలి

## మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా



**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త**

: సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలోని దుకాణ యజమానులు ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తెలిపారు. బుధవారం ఆస్తి పన్ను , ట్రేడ్ లైసెన్స్ ఫీజులు, వివిధ లైసెన్స్ ఫీజులు , ప్రకటనల ఫీజులు స్పెషల్ డ్రైవ్ ను మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా నిర్వహించారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ట్రేడ్ లైసెన్స్, ప్రాపర్టీ టాక్స్ లను సకాలంలో చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలన్నారు.పట్టణ అభివృద్ధి, పారిశుద్ధం, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, డ్రైనేజ్ వ్యవస్థ బలోపేతం వంటి అభివృద్ధి కార్యక్రమాలు పన్నుల ద్వారా లభించే ఆదాయంతోనే నిర్వహించబడుతుందన్నారు . ప్రతి పన్నుదారుడు తన బకాయిలు లేకుండా తక్షణమే చెల్లించాలన్నారు . మున్సిపల్ కార్యాలయంలో, వార్డు బిల్ కలెక్టర్లకు పన్నులను సకాలంలో చెల్లించి రసీదులను పొందగలరని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాల పన్నులు చెల్లింపు సకాలంలో చెల్లించాలని అధికారులకు తెలిపారు.

## ఆర్ టి సి సేవలు ప్రారంభం

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



మండలములోని వెల్జీ పూర్ గ్రామానికి బుధవారం నుండి ఆర్టీసీ సేవలు ప్రారంభమైనట్లు సర్పంచ్ నవీన్ తెలిపారు.స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యన ారాయణ సహకారంతో నూతన బస్సు సేవలను ప్రారంబి ంచామన్నారు.సిరిసిల్ల డిపోకు చెందిన బస్సు వెల్జిపూర్ మీదుగా ఇల్లంతకుంటకు నూతన బస్సు సేవలను గ్రామ ప్రజలందరితోకలిసి ప్రారంభించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ గుండ వెంకటేశం,గ్రామ శాఖ అధ్యక్షులు గొల్లకోమటి శంకర్ యాదవ్, సీనియర్ నాయకులు మూల బాల్ రెడ్డి, బొల్లారం పరశురాములు,వార్డు సభ్యులు బోజ్జ శ్రీనివాస్,దేశెట్టి కవిత సంగేపు ముత్తవ్వ, వేములవాడ భారతి, బొల్లారం ప్రసన్నకుమార్,పాల్గొన్నారు.

# విద్యార్థులకు డిజిటల్ విద్య ఎంతో ఉపయోగకరం

**-జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్.లత**

**-మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



విద్యార్థులకు డిజిటల్ విద్య ఎంతో ఉపయోగకరమని జిల్లా అదన కలెక్టర్ బిఎస్ లతా పేర్కొన్నారు జగిత్యాల్ పట్టణంలోని ఓల్డ్ హై స్కూల్లో రోటరీ క్లబ్ మరియు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన రీయూజబుల్ మరియు వాషబుల్ క్లాత్ సానిటరీ ప్యాడ్ కిట్స్ పంపిణీ కార్యక్రమంలో జగిత్యాల, జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత ,మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినడం ద్వారా నేర్చుకునే దానికన్నా చూసి నేర్చుకోవడం విద్యార్థులకు ఎక్కువ ప్రయోజనం కలిగిస్తుందని అన్నారు. అందువల్ల డిజిటల్ విద్య ద్వారా విద్యార్థులు పాఠాలను సులభంగా అర్థం చేసుకుని మెరుగైన విద్యను అభ్యసించగలరని తెలిపారు.



అలాగే విద్యార్థినులు విద్యకు ఎటువంటి అంతరాయం కలగకుండా వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విద్యార్థుల ఆరోగ్యం మరియు పరిశుభ్రత ఎంతో ముఖ్యమని తెలిపారు. రీయూజబుల్ మరియు వాషబుల్ క్లాత్ సానిటరీ ప్యాడ్ల వినియోగం వల్ల ఆరోగ్య పరిరక్షణతో పాటు పర్యావరణ రక్షణ కూడా సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అనంతరం సుమారు ఆరు లక్షల రూపాయల విలువ చేసే సానిటరీ ప్యాడ్ కిట్స్‌ను జగిత్యాల అర్బన్ మండల పరిధిలోని ప్రభుత్వ మరియు జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న సుమారు 800 మంది విద్యార్థినులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ అరవ లక్ష్మి, మండల విద్యాధికారి చంద్రకళ, రోటరీ క్లబ్ అధ్యక్షుడు మరియు ప్రధాన కార్యదర్శులు ఏవీఎల్ ఎన్ చారి, రాజు, రోటరీ క్లబ్ సభ్యులు మంచాల కృష్ణ, టీవీ సూర్యం, బొడ్ల జగదీష్, పీఆర్‌టీయూ టీఎస్ జగిత్యాల్ జిల్లా అధ్యక్షుడు మరియు ప్రధాన కార్యదర్శులు బోయినిపల్లి ఆనంద్ రావు, యల్ల అమర్నాథ్ రెడ్డి, ప్రముఖ వైద్యులు స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ పాలకవర్గానికి అయ్యప్ప ఆశీస్సులుండాలి

***అయ్యప్ప స్వామి శక్తి స్వరూపుడు**

***సన్మాన సమావేశంలో మున్సిపల్ చైర్పర్సన్ వాణి**

జగిత్యాల , బ్యూరో ప్రభాత వార్త:

అయ్యప్ప స్వామి శక్తి స్వరూపుడని ఆయన ఆశీస్సులు మా మున్సిపల్ పాలకవర్గానికి ఎల్లప్పుడూ ఉండాలని జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ కోరారు.జగిత్యాల అయ్యప్ప ఆలయంలో బుధవారం జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి -శ్రీనివాస్ దంపతులు, పట్టణ వార్డ్ కౌన్సిలర్లు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అయ్యప్ప సేవా ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో వేద బ్రాహ్మణోత్తముల ఆశీర్వచనాలతో వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ వాణి మాట్లాడుతూ ఆలయంలోకి రాగానే మాకు గొప్ప శక్తి వచ్చినట్లుయిందని, ఆశక్తి అయ్యప్ప స్వామి అని పేర్కొన్నారు. ఆలయంలో ప్రశాంతత, ఆనందం పొందామని తెలిపారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులతో జగిత్యాల పట్టణ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, జగిత్యాల మున్సిపాలిటీ మరింత అభివృద్ధి చెందాలని, అందుకు అయ్యప్పస్వామి



దీవెనలు మాకు ఉండాలని వాణి వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ వాణి తో పాటు కౌన్సిలర్లు బోయినిపెల్లి ప్రశాంత్ రావు, కోరుకంటి రామ్, వారణాసి మల్లవ్వ తిరుమలయ్య, ఆరవ లక్ష్మి రాజు, మానపురి పవిత్ర మహేష్, అల్లాల సరిత రమేష్ రావు,గాజుల లావణ్య మహేష్,దయ్యాల చంద్రకళ శంకర్, బైరేని భాగ్య, కొండా రమ లక్ష్మణ్,మమత రామకృష్ణ రెడ్డి, పిట్ట ధర్మరాజు, క్యాదాసు నవీన్,సీనియర్ గురు స్వాములు బండారి లక్ష్మీనారాయణ, నీలం దశరథ రెడ్డి, మానాల కిషన్, దిటి సతీష్, మార కైలాసం, శ్రీనివాస్, సంకోజీ వెంకట రమణ, పాంపట్టి రవీందర్, పూజారి లక్ష్మీపతి, అయ్యప్ప సేవా ట్రస్ట్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ బోనాల ఉత్సవాలలో పాల్గొన్న మాజీ జడ్పీ చైర్‌పర్సన్

జగిత్యాల,రూరల్ ప్రభాత వార్త:



జగిత్యాల మండలం అనంతారం,గుట్రాజ్‌పల్లి గ్రామాల్లో రేణుక ఎల్లమ్మ బోనాల పండుగ బుధవారం రోజున అత్యంత వైభవంగా జరిగాయి.గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆమె అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని మొక్కులు చెల్లించుకున్నారు.గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం ఉట్టిపడేలా మహిళలు బోనాలతో ఊరేగింపుగా తరలివచ్చారు.మంగళవాయిద్యాలు, పోతురాజుల విన్యాసాల మధ్య పండుగ సందడి నెలకొంది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బత్తిని మహేష్,ఉప సర్పంచ్ బత్తిని తిరుపతి గౌడ్, గుల్లపేట మాజీ సర్పంచ్ జక్కుల తిరుపతి, వెల్లుర్తి మాజీ సర్పంచ్ బుర్ర ప్రవీణ్ గౌడ్, నాయకులు కమలాకర్ రావు,కట్ల మోహన్, గుగ్గిళ్ల శ్రీపాల్,పుడేటి లక్ష్మణ్,పోచ మల్లన్న, జంగా జలంధర్,గాదె శ్రీనివాస్,ఉరడి రాజమల్లు, జంగా లచ్చన్న,చిలువేరి మల్లేష్,గౌడ సంఘం నాయకులు సల్లూరి రవి గౌడ్,సల్లూరి తిరుపతి గౌడ్,సల్లూరి ఎల్లా గౌడ్,సల్లూరి గంగన్న,సల్లూరి లచ్చన్న గౌడ్,సల్లూరి సంతోష్ గౌడ్,సల్లూరి మహేష్ గౌడ్,పెద్ద సంఖ్యలో భక్తులు,మహిళలు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ పట్నాల మహోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:** జగిత్యాల మండలం రూరల్ అనంతారం గ్రామంలో వెలిసిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో పట్నాల కార్యక్రమం బుధవారం అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ వేడుకల్లో భాగంగా నిర్వహించిన ప్రత్యేక పూజల్లో మాజీ మంత్రి, ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి పాల్గొన్నారు.ఆలయానికి విచ్చేసిన జీవన్ రెడ్డికి ఆలయ కమిటీ సభ్యులు,అర్చకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన అమ్మవారిని దర్శించుకుని, పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.పూజా కార్యక్రమాల అనంతరం జీవన్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి కృపతో పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని తాను ప్రార్థించినట్లు తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తిభావంతో పాటు సోదరభావాన్ని పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు,పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త

## సత్యసాయి సేవా కార్యక్రమములు సమాజానికి ఆదర్శం

**-మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్**

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



పట్టణంలో సత్యసాయి మందిరంలో భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం అఖండ ప్రేమజ్యోతి కార్యక్రమం, శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణానికి కావలసిన పసుపు దంచుట, గోటి తలంబ్రాలు తయారీ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ పాల్గొని, కౌన్సిలర్లతో కలిసి నిరుపేదలకు నిత్యావసర సరుకులతో కూడిన అమృత కలశాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ సత్యసాయి సంస్థ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి కన్వీనర్ బట్టు రాజేందర్, సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ఈద్గాలో తగిన ఏర్పాట్లు చేయాలి

**మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణ 33వ వార్డు కౌన్సిలర్ పంబాల సుజాత రాము చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్‌ను కలిసి ఈద్గాలో ఏర్పాట్లు చేయాలని వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పందించిన చైర్ పర్సన్ రంజాన్ పండుగ సందర్భంగా ప్రార్థనలకు వచ్చే ముస్లిం సోదరులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మున్సిపాలిటీ తరఫున ఏర్పాట్లు ఎలాంటి లోటు పాట్లు లేకుండా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## శ్రీ కోదండ రామాలయంలో శ్రీరామనవమి వేడుకల ముందస్తు ప్రణాళిక

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:**జిల్లా కేంద్రం ధరూర్ క్యాంప్ లోని శ్రీ కోదండ రామాలయంలో,శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలలో భాగంగా, కోదండ రామ స్వామిని పెళ్లికొడుకుగా తయారు చేశారు. స్వామివారి కళ్యాణ తలంబ్రాలు కలపడంతో పాటుగా హోలీ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈనాటి కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సముద్రాల జగన్మోహన్ ఆచార్యులు,సహాయ అర్చకులు పరామ్ కుశం శ్రీనివాస్ ఆచార్యులు,ఆలయ చైర్మన్ గొరిశెట్టి హరీష్ మరియు జలగం జలంధర్ రావు,12వ వార్డు కౌన్సిలర్ బోయిన్పల్లి ప్రశాంత రావు,27వ వార్డు కౌన్సిలర్ జుంబర్తి గంగా లక్ష్మి రాజకుమార్, మరియు సామాజిక కార్యకర్త తౌటు రామచంద్రం, మరియు ఉత్సవ కమిటీ సభ్యులు రజిత, భారతి, వనజ, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా నరసింహ స్వామి ఉత్సవాలు.

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోరండ్ల లో నరసింహ స్వామి ఉత్సవాలు బుధ వారం ఘనంగా ముగిసాయి.... అర్చకులు కలకుంట్ల శేషా



చారి ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు చేసారు. ఉదయం నుంచి స్వామి వారి గుట్ట వద్దకు పోరండ్ల గ్రామస్తులతో పాటు చుట్టూ పక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి రాగ నిర్వాహకులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు... అలుగు నూర్ కార్పొరేటర్ కాల్వ మల్లేశం, బీ ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు రావుల రమేష్, బీ ఆర్ ఎస్ రాష్ట్ర నాయకుడు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, మన్నెంపల్లి మాజీ ఉప సర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్ లు స్వామి వారిని దర్శించుకోగా నిర్వాహకులు తీర్థ ప్రసాదం అందజేసి శాలువ తో సత్కరించారు...అనంతరం అన్న దానం చేపట్టారు..ఈ కార్యక్రమం లో సర్పంచ్ అసోద శ్రీనివాస్, ఉప సర్పంచ్ నీలం ఒదేలు, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు....

## అల్ఫోర్స్ విద్యార్థులకు జాతీయస్థాయి ప్రథమ ర్యాంకు

**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:**

గణిత శాస్త్రంతో అద్భుతాలు సృష్టించవచ్చని,సమాజంలో అగ్రగామిగా ఉండవచ్చని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో స్కూల్ పాఠశాలకు చెందినటువంటి విద్యార్థులు ప్రతిష్టాత్మక చింతన మ్యాథ్స్ ఒలంపియాడ్ జాతీయ స్థాయి పోటీలలో అత్యుత్తమ ఫలితాలు సాధించడం పట్ల ఏర్పాటు




చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులకు గణిత శాస్త్రంలో పట్టు సాధించే విధంగా ప్రోత్సాహం అందించాలన్నారు.గణిత శాస్త్రంలో వివిధ రకాల పోటీ పరీక్షలు నిర్వహించి ప్రతిభను వెలికితీయాలని చెప్పారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు వివిధ రకాలు ఒలంపియాడ్ నిర్వహిస్తామని,అత్యుత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులను వివిధ స్థాయిలలో నిర్వహింపబడినటువంటి వివిధ రకాల పోటీలకు ఎంపిక చేసి అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.ప్రముఖ పోటీ పరీక్షల సంస్థ అయినా చింతన ఒలంపియాడ్ ఫౌండేషన్ నిర్వహించినటువంటి మాథ్స్ ఒలంపియాడ్ పరీక్షలో పాఠశాల చెందినటువంటి అత్యుత్తమ ప్రదర్శన మ విద్యార్థులకు సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## సేవా సంస్థ ఆధ్వర్యములో పెన్నుల పంపిణీ.

**వీణవంక,ప్రభాత వార్త:**

వీణ వంక మండలం లోని మామిడాల పల్లి,ఎలుబాక,గంగారం, ఘన్ముక్కుల పోతిరెడ్డి పల్లి తదితర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నీ 10 వ తరగతి విద్యార్థులకు బుధవారం శ్రీనివాస్ సేవా సంస్థ ఆధ్వర్యములో ప్రముఖ న్యాయవాది ,యాదవ చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కుల శ్రీనివాస్ పెన్నులు అందజేయడం జరిగింది. సోల్జర్ కు



గన్ను...స్టూడెంట్ కి పెన్ను అనే నినాదాముతో శ్రీ సురేష్ ఆత్మ రామ్ మహారాజ్ గారి స్పూర్తి తో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త ,యోగా మాస్టర్ దేవునూరి శ్రీనివాస్ కార్యదర్శి మాట్లాడుతూ రాబోయే పరీక్షలను ధైర్యంగా,ఆత్మ విశ్వాసముతో ఎదుర్కోవాలని విద్యార్థులకు సూచించారు.విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలంటే క్రమశిక్షణ,పట్టుదల అవసరమన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నీ ఎస్.శోభారాణి,ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ,విద్యార్థులుపాల్గొన్నారు. కాగా శ్రీనివాస్ సేవా సంస్థ,దేవునూరి శ్రీనివాసుల ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

## జమ్మికుంట బ్రదర్స్ టీం ను అభినందించిన సురక్ష,శ్రీకృష్ణ హాస్పిటల్స్ యాజమాన్యం...

**జమ్మికుంట టౌన్, ప్రభాతవార్త;**

బ్రదర్స్ టీం ఆధ్వర్యంలో ఘనంగా హోలీ వేడుకలు ఏర్పాటు చేసినందుకు సురక్ష, శ్రీకృష్ణ ఆస్పత్రి యాజమాన్యం బ్రదర్స్ టీం సభ్యులను ఘనంగా సన్మానించారు. జమ్మికుంట పట్టణంలోని పిల్లల నుండి పెద్దల వరకు అందరు చాలా ఉత్సాహంగా పండగ వాతావరణంలో వేడుకలు చేసుకున్నారు. యువకులు రోడ్లమీద బావులలో ఈతలకు పోకుండా ప్రతి సంవత్సరం లాగా పిల్లలు హోలి ఆడుకుంటూ మత్తు పదార్థాలకు అలవాటు



పడుతూ బైక్ ల మీద బైక్ రైడ్లతో తిరిగి ఆక్సిడెంట్లకు గురికాకుండా జమ్మికుంట పట్టణం మండలంలో యాక్సిడెంట్ల రేటు తగ్గడం, ఒక మంచి మార్పు తీసుకొచ్చారనీ సురక్ష హాస్పిటల్ డాక్టర్ కనబోయిన తిరుపతి శ్రీ కృష్ణ హాస్పిటల్ మేనేజ్మెంట్ కట్కూరి రాజేందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా బ్రదర్స్ టీం ఆర్గనైజర్స్ పాతకాల ప్రవీణ్, సింగిరెడ్డి రంజిత్ రెడ్డి, సామల వెంకటరెడ్డి, గట్టు సాయిరాం, పసునూటి శివ, పనికారి మహేష్, కొత్త గణపతి రెడ్డి, మహేష్ ప్రణయ్, అడువాల అవినాష్, పైడిపల్లి సందీప్, చిలుక హరి కుమార్, సుంకరి విశ్వంత్, గద్దల కార్తీక్, బండి సాయి కృష్ణ, అకిరా నందన్, శ్రీమాన్ లను శాలువాలతో సన్మానం చేసి అభినందలు తెలియజేశారు.

కరీంనగర్ వార్త

## ప్రకృతి సిద్ధమైన రంగులతో హోలీ ప్రిన్సిపాల్ వరలక్ష్మి

**కరీంనగర్ హెల్త్,ప్రభాతవార్త:**

ప్రకృతి సిద్ధమైన రంగులతో హోలీ పండగ జరుపుకోవడం ప్రకృతికి,



వ్యక్తిగత ఆరోగ్యానికి దోహదకరకంగా ఉంటుందని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొ.డి.వరలక్ష్మి ్మ అన్నారు. బుధవారం కళాశాలలో మోదుగు, తంగేడు పువ్వులు, బీట్రూట్, పసుపు వంటి ప్రకృతి సిద్ధమైన పదార్థాలతో తయారుచేసిన రంగులతో హోలీ పండుగ జరుపుకున్న విద్యార్తినీలను ఆమె అభినందించారు. రసాయనాలతో కూడిన రంగులతో హోలీ ఆడడం వల్ల తీవ్ర దుష్పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ప్రకృతి పట్ల ప్రేమ, గౌరవం పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ మనోజ్, సిబ్బంది దేవేందర్, రేఖారాణి, ప్రియాంక, రవళి, అనిత, నారాయణ, మోనిక,పాల్గొన్నారు.

## లక్ష్మీచెన్నకేశవస్వామికి సర్పంచ్ ల ఫోరం అధ్యక్షురాలు ప్రత్యేక పూజలు

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :**

మండలంలోని మొగిలిపాలెం శ్రీ లక్ష్మీ ్మచెన్నకేశవస్వామి ఆలయ వార్షికోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. వేడుకల్లో బుధవారం మండల



సర్పంచ్ ల ఫోరం అధ్యక్షురాలు పొన్నం సునీత అనిల్ గౌడ్, వివిధ గ్రామాల సర్పంచ్ లు దర్శించుకున్నారు. గ్రామ సర్పంచ్ తాట్ల తిరుపతి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు గాండ్ల శ్రీనివాస్, గుజ్జుల శ్వేతా ప్రణీత్ రెడ్డి,దుర్గం శ్రీనివాస్, మామిడి మమత సతీష్, పిస్క సౌజన్య కృష్ణ కిషోర్,మాజీ ఎంపీటీసీ తిలక్ ప్రియ అశోక్ రెడ్డి, ప్రశాంత్, శ్రవణ్ పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి....ఎస్సై.

**వీణ వంక,ప్రభాత వార్త:**

మండలములోని ప్రజలు సై బర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి అన్నారు. సైబర్ జాగృత దివాస్ ను పురస్కరించుకొని బుధవారం వీణ వంక మండల కేంద్రంలో నీ బస్




స్టాండ్ ప్రాంతములో సైబర్ నేరాలపై ఎస్సై మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరగల్లా పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఎవరికి ఒ టి పి చెప్పరాదు,సైబర్ క్రైమ్ గురైతే వెంటనే పోలీస్ లకు 1930 కాల్ చేసి సమాచారం ఇవ్వాలని కోరాడు.

## జమ్మికుంట పట్టణాన్ని గ్రీన్ సిటీగా మారుస్తా.....

### మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్...

**జమ్మికుంట టౌన్, ప్రభాతవార్త;**

జమ్మికుంట పట్టణాన్ని గ్రీన్ సిటీగా మారుస్తానని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) అన్నారు. మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ గ్రీన్ ఇండియా ఛాలెంజ్ రాష్ట్ర కోఆర్డినేటర్ గర్రెపల్లి సతీష్ ఆధ్వర్యంలో జమ్మికుంట మున్సిపల్ కార్యాలయం సమీపంలో గల పార్క్ పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత కాలుష్య ప్రపంచంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం గొప్ప విషయమని అన్నారు.గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమంలో పాల్గొని అనేక మొక్కలు నాటారు. రానున్న ఐదు సంవత్సరాల కాలంలో పట్టణంలో విడతల వారీగా మొక్కలు నాటి ఈ కార్యక్రమాన్ని మరింత విజయవంతం చేసి పట్టణాన్ని కాలుష్య రహిత పట్టణంగా తీర్చిదిద్దుతామని చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వేణు రావు రాజేశ్వరరావు జక్కే ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.



# అపరశబరిమలైలో.. అంగరంగ వైభవంగా 27వ వార్షికోత్సవం..

## తరలివచ్చిన భక్తజనం. మహాఅన్నదాన కార్యక్రమం..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: ;;

ఉత్తర తెలంగాణ ప్రాంతంలోనే అపరశబరిమలైగా కొనియాడబడుతున్న కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం అయ్యప్ప స్వామి జన్మనక్షత్రమైన ఉత్తర నక్షత్ర శుభముహుర్తాన అంగరంగ వైభవంగా 27వ వార్షికోత్సవ వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. గత 30సంవత్సరాల క్రితం జమ్మికుంట ప్రాంత అయ్యప్ప భక్తుల విరాళాలాతో రెండు కోట్ల రూపాయల పైచిలుకు మొత్తం ఖర్చుచేసి కేరళ రాష్ట్రం పందల రాజ్య వంశీయుల చేత ప్రారంభించబడిన ఈ క్షేత్రం రాష్ట్రంలోనే అయ్యప్ప భక్తులకు తలమానికంగా ఇలావేల్పుగా విరాజిల్లుతున్నది. విగ్రహా ప్రతిష్ట గావించి 27వసంతాలు పూర్తి చేసుకున్న సందర్బంగా ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ గుడవర్తి శ్రీనివాస్‌శర్మ, ప్రేమ్‌శర్మల ఆధ్వర్యంలో అపరఅయ్యప్ప భక్తుడు ఆలయ కమిటీ చైర్మన్ 40మార్లు మాలధరించి వేలాది మంది అయ్యప్ప స్వాములకు మాలా ధారణ చేసిన సిరిమల్లె జయేందర్ గురుస్వామి, మామిడాల మనోహర్ గురుస్వామి, ఇమ్మడి భాస్కర్ గురుస్వామి, ముష్కె వీరరాజు గురుస్వాముల ఆధ్వర్యంలో వార్షికోత్స పూజలు పట్టణంలో ఘనంగా నిర్వహి ంచారు. ఉదయం 5గంటల ప్రాంత ంలో సుప్రభాతసేవ, గణపతిపూజ, స్వస్తిపుణ్యాహావచనము, రక్షాబంధనం, సర్వతోభద్ర మండపారాధన, అష్టదశ కళశాస్థాపన, సర్వదేవత మండపారాధన, అష్టోత్తర (108) కళశాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతిహోమం, నవగ్రహారుద్ర ములమంత్ర హోమం, జయాది హోమం, బలిహారణ, మహాపుర్ణాహుతి కార్యక్రమా లు నిర్వహిం చారు. అనంతరం నవవిధ అభిషేకాలతో పాటు అష్టాదశ, అష్టోత్తర కళశఘటాభిషేకములు ఘనంగా నిర్వహించారు. 27వ వార్షికోత్సవం సందర్భంగా స్వామి ఆలయాన్ని సర్వంగా సుందరంగా అలంకరించారు. ఆలయంలోని పరివార దేవత మంటపాలు గణపతి, కుమారస్వామి, శ్రీ అయ్యప్ప స్వామి, శ్రీ మహావిష్ణువు, శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ఈశ్వర ఆలయం, పార్వతిదేవి ఆలయం, నవగ్రహా మంటపం, జంటనాగుల ఆలయం, శ్రీకృష్ణుని ఆలయాలు ఈ సందర్భంగా సప్తవర్ణాల పుష్పాలతో దేదివ్యమానంగా అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయకమిటీ చైర్మన్ సిరిమల్లె జయేందర్ గురుస్వామి మాట్లాడుతూ జమ్మికుంట ప్రాంత ప్రజలు వ్యాపార వాణిజ్య వర్గాలు అయ్యప్ప భక్తులు ఇతర ప్రాంతాల భక్తుల సంపూర్ణ సహాకారంతో ప్రతియేట నిత్యపూజలతో పాటు శబరిమలై కొండల్లో ఉన్న అయ్యప్ప స్వామి ఆలయంలో జరిగే సకాల విధాల పూజలను సంవత్సరం పొడవున స్వామిదయవల్ల నిర్వహించగల్గుతున్నామని, రానున్న రోజుల్లో ఆలయాన్ని మరింత దశదిశలా వ్యాపించే విదంగా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టబోతున్నట్లు జయేందర్ గురుస్వామి వెల్లడించారు. స్వామివారి హారతి, తీర్థప్రసాదాల అనంతరం మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ పట్టణ వ్యాపారులు బచ్చు వీరలింగం, ముక్క నారయణ, ఎల్లారెడ్డి ఒల్లాల జగదీశ్వర్, సామాల ప్రతాప్‌రెడ్డి, పి ప్రభాకర్‌రావు, ఒల్లాల దామోదర్, సిహెచ్ వెంకట్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, ఎదులాపూరం అశోక్, మురళి, సదానందం, సహారశ్రీనివాస్, ప్రకాష్‌రెడ్డిలతో పాటు వందలాది మంది అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.







# విద్యుత్ శాఖ లైన్‌మెన్ దివాస్ ఉత్సవం..
# ఉత్తమ ఉద్యోగులకు ప్రశంస పత్రాలు..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలో బుధవారం విద్యుత్ శాఖ లైన్‌మెన్ దివాస్ సందర్భంగా రూరల్ సెక్షన్ కార్యాలయంలో డిఈ పి లక్ష్మారెడ్డి, ఏఈ సుంచు రమేష్‌ల ఆధ్వర్యంలో ఘనంగా దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హజరైన డివిజనల్ ఇంజనీర్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ విద్యుత్ శాఖ గ్రామాల నుండి మొదలుకుని పట్టణాల వరకు ప్రజలతో నిత్యం మమేకమై స్నేహాపూర్వ వాతవారణంలో సంబంద బాందావ్యాలు కొనసాగించడం విద్యుత్ శాఖ సిబ్బంది మొదటి విధి విదానమన్నారు. విద్యుత్ వినియోగదారుల పట్ల సిబ్బందిలో ప్రతిఒక్కరు మంచితనంతో మసలుకోవాలని విద్యుత్ వినియోగంలో భద్రత నియమాలను సిబ్బంది పాటించాలని వినియోగదారులకు అనునిత్యం మెరుగైన సేవలు అందించాలని ఆయన సిబ్బందిని కోరారు. విద్యుత్ శాఖలో ఎప్పటికప్పుడు మెలకువగా ఉండి వృత్తిలో నైపుణ్యాలను పునికిపుచ్చుకుని ప్రమాదాలను నివారించాలని ప్రతిఒక్కరు జాగ్రత్తలు పాటించాలని డిఈ లక్ష్మారెడ్డి విజ్ఞప్తి చేసారు. అనంతరం విద్యుత్ శాఖ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ప్రతిజ్ఞలో భాగంగా మా తోటి సహాఉద్యోగులు అందరం పనులను ఎప్పటికప్పుడు చేస్తూ భద్రత నియమాలు పాటిస్తామని తోటి ఉద్యోగుల భద్రతలు చూసుకుంటామని అలాగే మా కుటుంబ సభ్యులను కంటికి రెప్పాలా కాపాడుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం డిఈ లక్ష్మారెడ్డి చేతుల మీదుగా రూరల్ సెక్షన్‌లో పనిచేస్తున్న ఉత్తమ సిబ్బందిని ఎంపిక చేసి వారికి ప్రశంస పత్రాలతో పాటు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమర్షియల్ ఏఈ ఆంజనేయులు, సబ్ ఇంజనీర్ అభిలాష్, ఫోర్‌మెన్ పురుషోత్తం, రాజిరెడ్డి, శ్రీనివాస్, లైన్‌మెన్‌లు, కనుకయ్య, రమణారెడ్డి, స్వామి, రజనికాంత్, మల్లిఖార్జున్, ఎఎల్ఎం వెంకటేశ్వర్లు, సంపత్, రమేష్, గట్టు మల్లు గణేష్, యండి షబ్బీర్, చేతన్, తిరుపతి, లక్ష్మన్‌లతో పాటు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# మహిళలు లక్ష్య సాధనకై నిరంతరం శ్రమించాలి

## -- డాక్టర్ స్వరూప రాణి

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

మహిళలు, బాలికలు తమ లక్ష్య సాధన కోసం శ్రమించాలని అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వి. స్వరూప రాణి అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలికలకు ఉన్నత లక్ష్యయాలకు చేరిన మహిళలతో ముఖాముఖి జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... సమాజంలో ఎదురవుతున్న అడ్డంకులను ఎదుర్కోవాలని, మానసిక ధైర్యం ఉంటే వేటినైనా సాధించుకోవచ్చని అన్నారు. తనకు 16 సంవత్సరాల వయసులో 8వ తరగతిలో వివాహం జరిగిందని, కానీ వివాహమైనప్పటికి చదువును కొనసాగించానని అన్నారు. ఎస్.ఎస్.సి, ఇంటర్, డిగ్రీ పూర్తి చేసి భర్త ప్రోత్సాహంతో బిఈడి చేశానని అన్నారు. డీఎస్సీ ద్వారా టీచరుగా ఎంపికైన తాను అంతటితో ఆగకుండా ఇద్దరు పిల్లలు ఉన్నప్పటికి కష్టపడి పీజీ, పి.హెచ్.డి చేశానని, తర్వాత డిగ్రీ కళాశాల లెక్చరర్ గా ఉద్యోగం పొందానని, ప్రస్తుతం అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్ననని అన్నారు. ప్రస్తుత సమాజంలో బాలికలు ఎదగడానికి ఎన్నో అవరోధాలు వస్తాయని, వాటిని ఓపికగా ఎదుర్కోవాల్సి ఉంటుందని అన్నారు. విద్యార్థి దశలో ఉన్న బాలికలు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తే విజయం మనదేనని అన్నారు. అనంతరం పాఠశాల హెచ్ఎం శోభారాణి మాట్లాడుతూ... కష్టపడి ఉన్నత శిఖరాలకు ఎదిగిన స్వరూప రాణి అలాంటి వారిని బాలికల ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. సుఖం ఊరికనే రాదని, ఎన్నో కష్టాలు, బాధలు పడితే వస్తుందన్నారు. ఈ సందర్భంగా స్వరూప రాణి ని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగమణి, రాజ్యలక్ష్మి, మాధవి, అనిత, రజిత, అంజలి, తేజస్విని తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో వృద్ధుడికి గాయాలు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ పట్టణ శివారులోని కేసి క్యాంపు వద్ద వరంగల్ - కరీంనగర్ జాతీయ రహదారి పై రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘటనలో వృద్ధునికి గాయాలయ్యాయి. ఈ సంఘటనలో ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన బొమ్మనవేణి చంద్రయ్యకు గాయాలు అయ్యాయి. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# జమ్మికుంట పట్టణ పారిశ్రామిక సంస్థలను సందర్శించిన ఇల్లందకుంట పాఠశాల విద్యార్థులు...

జమ్మికుంట టౌన్, ప్రభాతవార్త;

పారిశ్రామిక సంస్థల సందర్శనలో భాగంగా బుధవారం ఇల్లందకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు జమ్మికుంట లోని కాటన్ జిన్నింగ్ మిల్లులు, రైస్ మిల్లులు ప్రకాశం కృషి విజ్ఞాన కేంద్రం, అగ్నిమాపక కేంద్రం సందర్శించారు. అకాడమిక్ క్యాలెండర్ లో భాగంగా విద్యాశాఖ అధికారుల ఆదేశాల మేరకు నేడు విద్యార్థులు కాటన్ మిల్లులో జరిగేటువంటి కార్యక్రమాలను వీక్షి ంచారు. పలు విషయాలను, వారి యొక్క సందేహాలను ఆయా పరిశ్రమలలోని నిపుణులను అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా కృషి విజ్ఞాన కేంద్రంలోని సేంద్రియ ఎరువుల తయారీ విధానం వాటి ఉపయోగాలు, వ్యవసాయ వైవిధ్యానికి సంబంధించిన పంటల తీరును శాస్త్రవేత్తలను అడిగి తెలుసుకున్నారు. జమ్మికుంట అగ్నిమా పక కేంద్రంలో ముఖ్యంగా వేసవికాలంలో ఇతర కాలాలలో రాబోయే అగ్ని సంబంధిత విపత్తులను, గృహ ఉపయోగ గ్యాస్ సిలిండర్ ప్రమాదాలను ఎదుర్కోవడంలోని మెలకువలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తస్లీన్ నజ్మీన్, ఉపాధ్యాయులు చిటికెన వేణు, కే. శంకర్, కొండ సత్యం, జి. అన్నపూర్ణ, ఏం. ఐలయ్య, జి. లావణ్య, రామకృష్ణ, పరమేశ్వర్, దేవేందర్, కాటన్ మిల్లు యాజ మాన్యం ఆకుల రాజయ్య, ప్రకాశం కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త, హెడ్ శాస్త్రవేత్త వెంకటేశ్వరరావు, అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# త్రాగునీటి సరఫరా అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలి

ఆర్జీ-1 జీఎంతో కలిసి ఫిల్టర్ బెడ్ పరిశీలించిన

ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని కార్మిక కుటుంబాలకు త్రాగునీటి సరఫరా ఎటువంటి ఆటంకం లేకుండా జరిగేలా ముందస్తు చర్యలు చేపట్టాలని ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ సూచించారు. బుధవారం ఆర్జీ-1 జనరల్ మేనేజర్ లలిత్ కుమార్‌తో కలిసి ఆయన గోదావరి తీరంలో ఉన్న ఫిల్టర్ బెడ్‌ను పరిశీలించారు. నదిలో ప్రస్తుత నీటి ప్రవాహ పరిస్థితులను, ఫిల్టర్ బెడ్ పనితీరును, శుద్ధి ప్రక్రియను సమీక్షించారు. వేసవిలో నీటి మట్టాలు తగ్గే అవకాశాలు ఉన్నందున ప్రత్యామ్నాయ ప్రణాళికలు సిద్ధం చేయాలని, అవసరమైన యంత్రాంగం, మోటార్లు సక్రమంగా పనిచేసేలా చూడాలని ఎల్లా గౌడ్ సూచించారు. కార్మిక కుటుంబాలకు త్రాగునీటి ఇబ్బందులు



తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, నీటి సరఫరా వ్యవస్థను నిరంతరం పర్యవేక్షి స్తూ అవసరమైన మరమ్మతులు, నిర్వహణ పనులు చేపడుతున్నామని తెలిపారు. వేసవిలోనూ అంతరాయం లేకుండా నీటి సరఫరా కొనసాగించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## కార్పొరేటర్ భాస్కర్ నాయక్‌కు ఘన సన్మానం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ధర్మారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కరీంనగర్ 28వ డివిజన్ కార్పొరేటర్ భాస్కర్ నాయక్‌ను బుధవారం మండల ప్రజలు, నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన తొలుత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మండలంలోని బంజారుపల్లి గ్రామానికి చెందిన భాస్కర్ నాయక్ కార్పొరేటర్ స్థాయికి ఎదగడం తమకు గర్వకారణమని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. గత 30 ఏళ్లుగా ధర్మారం మండల ప్రజలకు, పేదలకు అందుబాటులో ఉంటూ అనేక సేవా కార్యక్రమాలు చేసిన ఆయన, తన కష్టంతో ఉన్నత స్థానానికి చేరుకున్నారని కొనియాడారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజాసేవ చేయాలని వారు ఆకాంక్షించారు. అనంతరం కార్పొరేటర్ భాస్కర్ నాయక్ మాట్లాడుతూ.. తనను ఆహ్వానించి సన్మానించిన సర్పంచ్‌లకు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీ మైనారిటీ ఫోరం రాష్ట్ర అధ్యక్షుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కమర్ఖాన్ పేట సర్పంచ్ మహేష్, నర్సింగాపూర్ సర్పంచ్ కొమురయ్య, పేర్కపల్లె సర్పంచ్ గొల్ల కృష్ణ, కమర్ఖాన్ పేట తండా సర్పంచ్ వాగ్య నాయక్, ఎర్రగుంటపల్లి సర్పంచ్ దూడ తిరుపతి, మాజీ ఎంపీటీసీ బద్ధం అజయపాల్ రెడ్డి, కుమార్ నాయక్, బెక్కం అంజయ్య, కుంటల నర్సయ్య, కేపీ శేఖర్, బుట్టి సాగర్ (సంతోష్), ఆటో యూనియన్ అధ్యక్షులు మందపల్లి శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త



## అనుమతులు లేని అక్రమ లేఅవుట్ల తొలగింపు

పంచాయతీ కార్యదర్శి హెచ్చరిక

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని హనుమంతుపేట గ్రామ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా, ఎలాంటి అనుమతులు లేకుండా వెలిసిన అక్రమ లే అవుట్లను బుధవారం గ్రామ పంచాయతీ సిబ్బంది తొలగించారు. గ్రామ సర్వే నంబర్ 200/ఆలో అక్రమంగా ఏర్పాటు చేసిన వెంచర్‌ను పంచాయతీ కార్యదర్శి అశోక్ తన సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం వెంచర్‌లో అక్రమంగా పాతిన హద్దు రాళ్లను తొలగించి, ఆ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి అశోక్ మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అనుమతులు తీసుకోకుండా వెంచర్లు ఏర్పాటు చేస్తూ శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన రియల్టర్లను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# లేబర్ కమిషనర్‌ను కలిసిన కనీస వేతన సలహా మండలి చైర్మన్

గోదావరిఖని, ప్రభాతవార్త:





రాష్ట్ర లేబర్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన పామెలా సత్పథిను తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ బి. జనక్ ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. అంజయ్య భవన్‌లోని లేబర్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా లేబర్ కమిషనర్ ఛాంబర్‌లో సమావేశం నిర్వహించారు. కనీస వేతన సలహా మండలి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన తరువాత జరిగిన పరిణామాలు, ఇప్పటివరకు నిర్వహించిన సమావేశాలు, వివిధ రంగాల కార్మికుల సమస్యలపై తీసుకున్న నిర్ణయాలను జనక్ ప్రసాద్ వివరించారు. రాష్ట్రంలో సుమారు కోటి ముప్పై లక్షల మంది కార్మికులకు కనీస వేతనాల అమలు అత్యవసరమని పేర్కొన్నారు. కనీస వేతనాలను త్వరితగతిన అమలు చేసే దిశగా లేబర్ శాఖ చొరవ తీసుకుని చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. కార్మికులకు న్యాయం జరిగేలా ప్రభుత్వంశాఖల మధ్య సమన్వయం అవసరమని సూచించారు. సమావేశంలో కనీస వేతన సలహా మండలి కార్యదర్శి జాజు, సభ్యులు నరసింహారెడ్డి, రాజు ముదిరాజు పాల్గొన్నారు. అలాగే ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ హాజరయ్యారు.

## అర్హులైన ప్రతి విద్యార్థి ఉన్నత విద్య అభ్యసించాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



ఇంటర్మీడియట్ పూర్తి చేసిన అర్హులైన ప్రతి విద్యార్థి ఉన్నత విద్యను కొనసాగించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పిలుపునిచ్చారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో పెద్దకాల్వలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల 2026 27 విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రవేశాల పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులు తమకు సమీపంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలు పొందాలని సూచించారు. ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్యను అందించే అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉన్నారని, విద్యార్థులకు లభించే స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి ప్రభుత్వ పథకాలు మరియు నైపుణ్యాధారిత కోర్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లావ్యాప్తంగా డిగ్రీ ప్రవేశాలపై విస్తృత ప్రచార కార్యక్రమాలు, కౌన్సిలింగ్ సమావేశాలు నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించాలని కళాశాల ప్రిన్సిపల్‌కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. లక్షి ్మ నర్సయ్య, అధ్యాపకులు డాక్టర్ సతీష్ కుమార్, డాక్టర్ పురుషోత్తం, డాక్టర్ మారుతి, మురళి, డాక్టర్ షుకుర్, డాక్టర్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ ప్రాజెక్టును రద్దు చేయకపోతే నిరాహార దీక్షలు

**పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:** రాఘవాపూర్ గ్రామంలోని స్మశాన వాటికలో నిర్మిస్తున్న సోలార్ ప్రాజెక్టును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం స్మశాన వాటికలోనే ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు కల్లెపల్లి అశోక్ మాట్లాడుతూ, గత 20 ఏళ్లుగా అన్ని కులాల వారు అంత్యక్రియలు నిర్వహిస్తున్న స్మశాన భూమిలో పాత సమాధులను తొలగించి సోలార్ ప్రాజెక్టు పనులు చేపట్టడం అన్యాయమని మండిపడ్డారు. గ్రామంలో దాదాపు 100 ఎకరాల ప్రభుత్వ భూమి అందుబాటులో ఉన్నప్పటికీ, కేవలం స్మశాన వాటిక స్థలాన్నే తీసుకోవడం వెనుక అధికారుల ఆంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు. వెంటనే ఈ ప్రాజెక్టును వేరే చోటికి మార్చాలని, లేనిపక్షంలో గ్రామ ప్రజలతో కలిసి నిరాహార దీక్షలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కుమ్మరి నవీన్, జిల్లాల ప్రశాంత్, కునుకుల సతీష్, కుమార్, సారయ్య, మహేష్, ప్రవీణ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## దొంగతుర్తి వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో మున్సిపల్ చైర్మన్ మల్లయ్య దంపతులు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** మండలంలోని దొంగతుర్తి గ్రామంలో వేడుకగా జరుగుతున్న శ్రీ లక్ష్మి గోదా సమేత వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్యమల్లేశ్వరి దంపతులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన రథోత్సవానికి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన చైర్మన్ మల్లయ్యకు ఆలయ కమిటీ సభ్యులు ఘనస్వాగతం పలికారు. అనంతరం గ్రామ సర్పంచ్ కొడారి మంగ హనుమాన్ ఆధ్వర్యంలో చైర్మన్ దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించి, స్వామివారి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రముఖులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మార్చి 31 నాటికి స్త్రీభవనం ప్రారంభించాలి

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:

మండలంలోని రాఘవాపూర్ గ్రామంలో నిర్మిస్తున్న స్త్రీ భవనాన్ని ఈ నెల 31వ తేదీ నాటికి ప్రారంభించేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన భవన నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భవనానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న చిన్న చిన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి, గడువులోగా భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. కలెక్టర్ వెంట మంథని ఆర్డీవో సురేష్, తహసిల్దార్ ఆరిఫోద్దీన్, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కొండగట్టులో వీఐపీ లైనా సామాన్య భక్తులకైనా సమాన సేవలు

**త్వరలో కొండగట్టు అంజన్న ఆలయానికి ఆన్ లైన్ సేవలు**

**అధికారులు,అర్చకులు విధుల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు**

**భక్తులకు అందుబాటులో సేవలందించాలి**

**కొండగట్టు ఆలయ ఈవో గా అదనపు బాధ్యతలు చేపట్టిన వేములవాడ ఈవో రమాదేవి**

మల్యాల /ప్రభాతవార్త



రాష్ట్రంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రమైన జగిత్యాల జిల్లా మల్యాల మండలం లోని కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయం కు వచ్చే వీఐపీ లైన సామాన్య భక్తుల కైనా ఒకే రకంగా చూడాలని, ఆలయ అభివృద్ధి భక్తులకు ఇబ్బందులు కలగకుండా సేవలు అందించడమే ధ్యేయంగా ఆలయ అధికారులు, అర్చకులు విధులు నిర్వహించాలని కొండగట్టు ఆలయ ఈవో (పూర్తి అదనపు బాధ్యతలు) ఎల్ ,రమాదేవి అన్నారు, వేములవాడ ఆలయ ఈవో గా విధులు నిర్వహిస్తున్న రమాదేవికి కొండగట్టు ఆలయ ఈవో బాధ్యతలను కూడా అప్పగించడంతో ఈ మేరకు బుధవారం కొండగట్టు ఆలయ ఈవో గా బాధ్యతలు స్వీకరించారు, ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వాగతం పలికి శ్రీ స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ అర్చకులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు, అంతేకాకుండా ఈవో కార్యాలయం, ఆలయంలో పలు విభాగాలను, హనుమాన్ దేవాలయాలను



ప రి శీ లిం చా రు, అంతేకాకుండా, స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులతో కలిసి వసతులు, సమస్యలను తెలుసుకున్నారు, కొండగట్టు ఆంజనేయ స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అర్చకులు, ఉద్యోగులు సమన్వయంతో పని చేయాలన్నారు, కాగా, గత ఈవో తీసుకున్న నిర్ణయాలు నిబంధనలను యధావిధిగా అమలు పరచడంతో పాటు అదనంగా ఆలయంలో నూతన సేవలను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు, అందులో భాగంగా, భక్తులు సమర్పించే గోల్డ్, సిల్వర్ , ఇతర కానుకలకు రసీదులను అందజేస్తామన్నారు, అంతేకాకుండా భక్తులకు సౌకర్యవంతంగా ఆలయంలో ఆన్లైన్ సేవలను కూడా ప్రారంభిస్తామన్నారు, విధులు నిర్వహిస్తే ఉపేక్షి ంచేది లేదని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు,

# చొప్పదండి వార్త




## మున్సిపాలిటి పాలకవర్గానికి ఘనంగా సన్మానం

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణ వాకర్స్ క్లబ్ అద్యక్షులు తాటిపెల్లి అంజయ్య అద్వర్యంలబుధవారం నూతనంగాఎన్నికైనా మున్సిపాలిటి పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు ఈ మేరకు మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరితశ్రీనివాస్,వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానసగంగయ్య , అన్ని వార్డుల పాలకవర్గ సభ్యులను వాకర్స్ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు.వాకర్స్ క్రీడా మైదానంలో నడకదారుల ఇబ్బందులు పాలకవర్గం దృష్టికి తీసుకువెళ్లారు క్రీడా మైదానంలో అభివృద్ధి లో బాగంగా వాకింగ్ ట్రాక్ కు 3లక్షల రూపాయాలు మంజూరు అయినాయని తెలిపారు సమస్యలను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దృష్టికి తీసుకపోయి ట్రాక్ కొరకు అదనంగా నిధులు కొరకు మున్సిపాలిటి నుండి క నిధులను మంజూరు చేసే బాద్యత తీసుకుంటామని చైర్ పర్సన్ వడ్లూరి సరిత, శ్రీనివాస్ వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్ ప్రకటించారు.సమస్యలను తీరుస్తామని మున్సిపాలిటి పాలకవర్గం ప్రకటించినందుకు వాకర్స్ క్లబ్ వారికి కృతజ్ఞతలు తెలిపింది. ఈ సందర్భంగా కౌన్సిలర్లు కొట్టే అశోక్ చిల్ల అర్చన శ్రావణ్ కుమార్ రాజశేఖర్ వడ్లూరి అనూష శ్యామ్ కుమార్ ఒలుగొత్తుల సురేష్ కుమార్ రాజన్నల రాజు కొత్త సుమలత గంగారెడ్డి గుర్రం రాజేందర్రెడ్డి గుర్రం సుజిత్ రెడ్డి పిట్టల వెంకటేష్ ముద్దం రాజేశ్వరి తిరుపతి గౌడ్ జిట్టామంగ కుమార్ తదితరులను ఘనంగా సన్మానించారుఈ కార్యక్రమం లో వాకర్స్ క్లబ్ గౌరవ అధ్యక్షులు గుర్రం సంజీవరెడ్డి వాకర్స్ క్లబ్ కమిటి సభ్యులు ప్రధాన కార్యదర్శి దండె లింగన్న, కోశాదికారి దూస రాము, ఉపాద్యక్షులు మహేశుని మల్లేశం, యేలిగేటి సురేష్, సంయూక్త కార్యదర్శి సిరిపురం తిరుపతి, మొలుమూరి రమేష్, కమిటి సభ్యులు కాసం శ్రీనివాస్, యెన్నం లహరి, సిరిపురం ఆనందం, చీకట్ల కుమార్, తొడుపునూరి లక్ష్మయ్య, మంచికట్ల విఠల్, ఎలిగేటి నాగరాజు, బొద్దుల కిషన్, మరియు వాకర్స్ క్లబ్ సభ్యులు కోడూరి క్రిష్ణమూర్తి, పెద్ది లక్ష్మికాంతం, కోటగిరి అజయ్, గర్షకూర్తి భీమయ్య, నర్సింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ స్టేట్ యూత్ ఎక్స్ఛేంజ్ కు కు యువకుల ఎంపిక

చొప్పదండి ప్రభాతవార్త:

కోయంబత్తూర్ లో ఈనెల 9 నుండి 13 వరకు నిర్వహించే ఇంటర్ స్టేట్ యూత్ ఎక్స్చేంజ్ కార్యక్రమానికి చొప్పదండి పట్టణంలో ని నవతరం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు చల్లా అనూష్ , జాగిరి రాజేందర్ ఎంపికై నట్లు డివైఓ రాంబాబు గతెలిపారు. జిల్లా నుంచి చల్లా అనూష్ జాగిరి రాజేందర్ ఎంపికయ్యారు. మై భారత్ మేరా యువభారత్ నవతరం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి ప్రభుత్వం ఈ అవకాశం కల్పించి నట్లు తెలిపారు. కోయంబత్తూరు లో ఈ నెల 9 నుంచి 13 వరకు జరిగే కార్యక్రమంలో పాల్గొని మన ప్రాంత ప్రతిభను చాటనున్నారు.





## సాయిబాబా ఆలయ వార్షికోత్సవానికి ఘనంగా ఏర్పాట్లు

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలోని సాయిబాబా ఆలయం వార్షికోత్స వానికి అంగరంగ వైభవంగా ముస్తాబు అయింది ఈ మేరకు సాయిబాబా ఆలయ ట్రస్టు సభ్యులు వార్షికోత్స వానికి ఘనంగా ఏర్పాట్లను చేశారు గురువారం ఘనంగా పూజా కార్యక్రమాలను నిర్వహించేందుకు అన్ని రకాల సౌకర్యాలను కల్పించారు సాయిబాబా ప్రధాన ఆలయ విగ్రహ ప్రతిష్టాపన తృతీయ వార్షికోత్స వంతో పాటు గురుస్తాన్ ఆలయ 29వ వార్షికోత్స వాన్ని నిర్వహిస్తున్నారు. ఈనెల ఐదు న ఉదయం నాలుగు గంటల 30 నిమిషాలకు నగర సంకీర్తన 6 గంటల 30 నిమిషాలకు ప్రధాన ఆలయ మూలవిరాట్కు అభిషేకం 9 గంటల ముప్పై ఐదు నిమిషాలకు ఆలయ వార్షికోత్స వ పూజా కార్యక్రమం మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్నం మధ్యాహ్నం ఒంటిగంటకు అన్న ప్రసాద వితరణ సాయంత్రం ఏడు గంటల 15 నిమిషాలకు స్వామివారికి అభిషేకం పల్లకి సేవ రాత్రి 8 గంటల నుండి 10 గంటల వరకు చొప్పదండి పట్టణంలోని హనుమాన్ సాయి భజన మండలి మార్కండేయ భజన మండలి కరీంనగర్ లోని శిరిడి సాయి భజన మండలి సభ్యులతో భజన కార్యక్రమాలు కొనసాగుతాయి భజన అనంతరం హారతి ఉంటుంది భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ ప్రాంగణంలో అన్ని రకాల చర్యలను సాయిబాబా ఆలయ ట్రస్ట్ కమిటీ ఆలయ ట్రస్టు సభ్యులు చేపట్టారు భక్తులు అధిక సంఖ్యలో హాజరై సాయిబాబా కృపకు పాత్రులు కాగలరని భక్తులను ఆ లేటెస్ట్ సభ్యులు ఆహ్వానిస్తున్నారు.

## 10 గ్రామాల వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు

మల్యాల /ప్రభాతవార్త

మల్యాల మండలం లో నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు ఈనెల 4 నుండి 8 వరకు నిర్వహించే మొదటి విడత శిక్షణ తరగతులు బుధవారం మల్యాల మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రారంభమయ్యాయి, ఈ సందర్భంగా, మండలంలో 19 గ్రామాలు మొదటి విడతలో 10 గ్రామాలకు సంబంధించి గొల్లపల్లి, గొర్రె గుండం, మద్దుట్ల, ముత్యంపేట, నూకపల్లి ,ఓబులాపూర్, పోతారం, రాజారం, రామన్నపేట, రాంపూర్ గ్రామాలకు చెందిన వార్డు సభ్యులకు పంచాయతీరాజ్ చట్టం, వార్డు సభ్యుల హక్కులు , విధులు తదితరాంశాల పై ఓరింటేషన్ నిర్వహించారు, కార్యక్రమంలో ఎంపీడీవో స్వాతి ఎంపీవో, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

## శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**మేడిపల్లి సత్యం**

గంగాధర,ప్రభాత వార్త :



మండలం లోని గర్శకుర్తి గ్రామం లో శ్రీ పశ్చిమ బి ముకుండై న శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మో త్సవాలల్లో భాగంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొన్నారు ఆలయ పురోహితులు, నిర్వాహకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేద పండితులు ఎమ్మెల్యేను ఆశీర్వదించి తీర్థ,ప్రసాదాలు అందజేశారు. ఆలయ చైర్మన్ కల్వకోట శ్రీనివాస్ రావ్ ఎమ్మెల్యేమేడిపల్లి సత్యం కు శాలువా తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్ , స్థానిక సర్పంచ్ చిందం ఆంజనేయులు, మాజీ సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు,ఎంపీడీఓ దమ్మని రాము,యంఆర్ఓ అంబటి రజిత, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ముద్దం నగేష్ , రామిడి రాజిరెడ్డి, చిప్ప చక్రపాణి ,సాగి అజయ్ రావు,రాజ గోపాల్ రెడ్డి, గుండా రాజేశం, శ్రీనివాస్,మ్యాక వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## బాలామృతం పంపిణీ చేసిన గొల్లపల్లి సర్పంచ్ నడిపి మల్లేశం

మల్యాల /ప్రభాతవార్త



అంగన్వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని మల్యాల మండలం గొల్లపల్లి సర్పంచ్ గడ్డం నడిపి మల్లేశం ఆన్నారు , బుధవారం గ్రామంలోని అంగన్ వాడి కేంద్రంలో ప్రభుత్వం సరఫరా చేసిన లబ్ధిదారులకు పౌష్టికాహారం , చిన్నారులకు బాలామృతం పంపిణీ చేశారు, గర్భిణీలు బాలింతలు చిన్నారులు సకాలంలో పౌష్టికాహారం ఉంది సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలని అన్నారు, చిన్నారులను కూడా అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని సర్పంచ్ నడిపి మల్లేశం కోరారు, కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎర్రయ్య, అంగన్వాడి కేంద్రం టీచర్ పాల్గొన్నారు

# వైభవంగా ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం

రుద్రంగి ప్రభాత వార్త :



రుద్రంగి మండల కేంద్రంలో ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం అత్యంత వైభవంగా జరిపించారు. సంప్రదాయ పద్ధతిలో అర్చకులు వేద పండితులు మంత్రోచ్చారణల నడుమ ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం శోభయమానంగా సాగింది. కళ్యాణం తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అంతకు ముందు ఉత్సవ మూర్తులను వేదపండితులు ఆలయానికి ఊరేగింపుగా తీసుకవచ్చి కళ్యాణ ఘట్టం ప్రారంబించారు. ఆలయ కమిటి ఆద్వర్యంలో స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం జాతరకు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం



ఏర్పాటు చేసారు. ఆలయ కమిటి సభ్యులు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం కాముడు పౌర్ణమి సందర్భముగా జాతర నిర్వహిస్తున్నామని, పాడి పంటలు సంవృద్దిగా పండాలని ఆ భగవంతుడిని కోరుకున్నట్లు తెలిపారు.

### ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్

స్వామి వారి కళ్యాణం సందర్బముగా ప్రభుత్వ విప్, వేములవాడ నియోజకవర్గ ఎంఎల్ఏ ఆది శ్రీనివాస్ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసారు. గ్రామంలో అందరు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు ఆయన ఎంఎల్ఏ తెలిపారు. వారి వెంట ఏఎంసి చెర్మెన్ చెలుకల తిరుపతి, సర్పంచ్ గండి నారాయణ, ఉపసర్పంచ్ మాడిశెట్టి అభిలాష్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

---

## విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### -రుద్రంగి తాసీల్దార్ పుష్పలత

రుద్రంగి ప్రభాతవార్త :



విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, అన్ని వసతులు కల్పించాలని రుద్రంగి తాసీల్దార్ పుష్పలత అన్నారు. బుధవారం రుద్రంగి మండకేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో అనారోగ్య సమస్యలతో కొందరు విద్యార్థులు అస్వస్థతకు గురి కావడంతో విషయం తెలుసుకోని తాసీల్దార్పుష్పలత పాఠశాలను బడి తనిఖీ చేసి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితితో పాటు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోవిద్యా బోధన, వంట గది, కూరగాయాలు, కోడిగుడ్లు, భోజన మెనూ, ఉపాధ్యాయులు రిజిస్టర్ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూవిద్యార్థులకు నాణ్యమైన చదువుతో పాటు రుచికరమైన భోజనం అందించాలని ఉపాధ్యాయులకు, పాఠశాల సిబ్బందికి సూచించారు. కస్తూర్బాగాంధీపాఠశాలలోని భోజన మెనూ సరిగా అమలు చేయాలన్నారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని, పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. విద్యార్థులు ఎలాంటి ఆలోచనలు పెట్టుకోకుండా పరీక్షలకు సిద్ధం అయి మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈకార్యక్రమంలో జీసీడీఓ పద్మజ, ఆర్ఐ శ్యామ్, ప్రత్యేక అధికారి మంకు వనితలతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా హోలీ వేడుకలు

### – పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,

### మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ పట్టణ కాంగ్రెస అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో రంగుల హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు పాల్గొని నాయకులతో కలిసి ఆనందంగా రంగులు చల్లుకున్నారు. సంప్రదాయ పద్ధతులతో, స్నేహభావం, ఐక్యతను ప్రతిబింబించేలా హోలీ పండగను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ హోలీ పండుగ మన సంస్కృతిలో ఐక్యత, ప్రేమ, సోధరబావానికి ప్రతీక అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరాల శేఖర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, కౌన్సెలర్లు, నాయకులున్నారు.



## రోడ్డు భద్రతపై అవగాహన

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండలం అశిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో జాతీయ రోడ్డు భద్రత దినోత్సవాన్ని నిర్వహించారు.విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలు, ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు రజిత మాట్లాడుతూ.. ట్రాఫిక్ సంకేతాలను పాటించడం, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు ప్రయాణికులు సీట్ బెల్ట్ తప్పని సరిగా ధరించాలన్నారు. వేగ పరిమితులు పాటించడం, మద్యం సేవించి వాహనాలు నడపరాదు, డ్రైవింగ్ చేసేటప్పుడు మొబైల్ ఫోన్ వాడవద్దన్నారు. జీబ్రా క్రాసింగ్ దగ్గర రోడ్డు దాటడం వంటి ప్రాథమిక నియమాలు పాటించాలన్నారు,ప్రతి ఒక్కరు వాహనాలు నడుపుతున్నప్పుడు ఈ ట్రాఫిక్ తెలుసుకొని బాధ్యతగా రోడ్డు ప్రయాణం చేస్తే భద్రంగా గమ్యాన్ని చేరుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంపతి రమేష్, అర్చిత, తిరుమల, విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండలం ఎన్గల్ గ్రామ మాజీ సింగిల్ విండో డైరెక్టర్ కుసుంబ లింగయ్య సతీమణి కుసుంబ భూధవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ విప్, వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ బుధవారం పరామర్శించారు, ఈ సందర్భంగా మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు, బాధిత కుటుంబానికి అండగా ఉంటామన్నారు, ఎమ్మెల్యే వెంట రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, మాజీ జెడ్పిటిసి నాగం కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గసికంటి ప్రభాకర్, లాండె తిరుపతి, లింగంపల్లి సత్తయ్య, రేగుల నారాయణ, సత్యంలు ఉన్నారు.

# వేములవాడ వార్త

## రాజయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

### -ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

### -బండడపల్లిలో విగ్రహావిష్కరణ

చందుర్తి ప్రభాతవార్త:



రాజయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు,చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్ తండ్రి కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజయ్య అనారోగ్యంతో మృతి చెందగా బండపల్లిలో రాజయ్య విగ్రహాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బుధవారం ఆవిష్కరించారు.నవీన్ తన తండ్రి విగ్రహాన్ని వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే ఆవిష్కరించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజయ్య కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పని చేశాడని గుర్తు చేశారు, రాజయ్య విగ్రహాన్ని నెలకొల్పడం అభినందనీయమన్నారు,ఈ కార్యక్రమంలో రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చేలకల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామ స్వామి, గ్రామ సర్పంచి కటకం మల్లేశం మాజీ జెడ్పిటిసి నాగం కుమార్ సర్పంచ్లు మోక నపల్లి దేవరాజు , బొజ్జ మల్లేశం నాయకులు పొదు పొడుపు లింగారెడ్డి,ముస్కు ముకుంద రెడ్డి, కట్కూరి చంద్రయ్య, బాణాల రవీందర్ రెడ్డి, లింగంపల్లి బాబు, ఏనుగుల లచ్చిరెడ్డి,ఈసాక్, మూస్కు పద్మ మల్లారెడ్డి, అజీమ్, తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో ఘనంగా హోలీ వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ పట్టణంలో బుధవారం హోలీ వేడుకలు ఘనంగా జరిగాయి. రాజకీయ నాయకులు, వ్యాపార వేత్తలు, విద్యావంతులు, యువకులు, మహిళలు వేడుకల్లో పాల్గొన్నారు. బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ పట్టణంలో హోలీ వేడుకల్లో పాల్గొని సంబరాలు జరిపారు. వైద్యులు, జర్నలిస్టులు తదితరులతో కలిసి రంగులు చల్లుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ హిందూ సాంప్రదాయాలైన పండగలను ఘనంగా జరుపుకోవాలని అన్నారు. యువకులు పాశ్చత్య పోకడలకు పోయి హిందూ సాంప్రదాయాలకు దూరమవుతున్నారని పేర్కొన్నారు. సంప్రదాయం, కట్టుబాట్ల గురించి నేటి యువతకు తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు రేగుల మల్లికార్జున్, సంటి అంజిబాబు, కౌన్సిలర్ కుమ్మరి శంకర్, వైద్యులు మనోహర్, జర్నలిస్టు బాబు యాదవ్ తదితరులున్నారు.

మంథని వార్త

# యువత ఉపాధి అవకాశాలు పెంచేందుకు ప్రత్యేక చర్యలు

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

మంథని ప్రభాతవార్త:



యువత ఉపాధి అవకాశాలు పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. మంథనిలోని గంగపురి ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని, గౌతమి నగర్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ను, టాస్క్ భవనాన్ని కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ లో భాగంగా టీజీఐఐసి సంస్థ ఆధ్వర్యంలో గార్మెంట్ యూనిట్ల ఏర్పాటు చేసేందుకు వీలుగా 2 ఎకరాలు కేటాయించేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. టాస్క్ సెంటర్ ద్వారా యువత మంచి శిక్షణ అందించేందుకు వీలుగా మంథని లో సెంటర్ ఏర్పాటు చేశామని, అవసరమైన పక్షంలో మరో భవనానికి కూడా విస్తరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని ఆర్డీవో సురేష్, తహసీల్దార్ ఆరిఫోద్దీన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం సీతారాముల కళ్యాణ మహోత్సవానికి గోటితో ఒలిచి తలంబ్రాలు

రామగిరి ప్రభాతవార్త:



భద్రాచలంలో ఈనెల 27న నిర్వహించేసీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవానికి సాంప్రదాయబద్ధంగా గోటితో ఒలిచిన తలంబ్రాలను పంపించి రామభక్తులు తమ భక్తిని చాటుకుంటారు. శ్రీసత్యసాయి సేవా సంస్థల రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ రావు సూచనల మేరకు లోక కళ్యాణం కోసం శ్రీరామనవమి సందర్భంగా జరిగే వేడుకల్లో భాగంగా గోటితోని తలంబ్రాలు తీయుట, పసుపు కొమ్ములు దంచుట, తలంబ్రాలు కలుపుట కార్యక్రమాన్ని రామగిరి మండలం కల్వచర్ల బస్టాండ్ వద్దగల సాయినిలయంలో బుధవారం మహిళలు ఆకుపచ్చ చీరలు ధరించి, పురుషులు తెలుపు వస్త్రాలు, స్కార్ఫ్ ధరించి భగవన్నామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించారు. కల్వచర్ల శ్రీసత్యసాయి భజన మండలి కన్వీనర్ నూక రమేష్‌వాణి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రేండ్ల శారద, ఆలయ కమిటీ చైర్మన్ రేండ్ల కుమారస్వామి, రామిడి వెంకటేశ్వర్లుసుజాత, కొండ సమ్మయ్య కనుకమ్మ, భాస్కర్‌స్వరూప, తాటిపాముల శ్రీనివాస్ రాజ్యలక్ష్మి ్మ, పుల్లూరి అన్వేష్ మణిదీపిక, గుండా శంకరయ్యజయప్రద, పల్లెర్ల శ్రీధర్‌సరిత తో పాటు గుండా కవిత, గుండా పద్మ శ్రీనివాస్, తోట నవీన్‌ప్రసాద్, కొమురవెల్లి జయసుధ, కొత్త పద్మ వరలక్ష్మి ్మ, నాంసాని విజయ, పల్లెర్ల సవిత శ్రీధర్, బండి రమాదేవి, గసిగంటి రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సంజీవ నగర్‌లో సమస్యలు పరిశీలించిన సర్పంచ్ పల్లె ప్రతిభ

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని సంజీవ నగర్ లో సమస్యలను బుధవారం స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు పరిశీలించారు. తాగునీటి బావి చుట్టూ ఫెన్సింగ్ వేయాలని, వాటర్ ట్యాంక్ చుట్టూ మట్టి పోయించాలని, డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యురాలు కండె లక్ష్మి ్మ గట్టయ్య, కండె సాహితీ పోశం, స్థానిక నాయకురాలు బెజ్జాల భవాని తిరుపతి, పంచాయతీ సెక్రెటరీ గంగుల సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

# కన్నాలా నర్సరీని సందర్శించిన పెద్దపల్లి ఏపీడి

మంథని రూరల్ ప్రభాతవార్త:



కన్నాల గ్రామపంచాయతీ నర్సరీని బుధవారంపెద్దపల్లి ఏపీడి సత్యనారాయణ సందర్శించారు. నర్సరీలో పెంచుతున్న మొక్కల స్థితిగతులను పరిశీలించి, అక్కడి నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏపీడి సత్యనారాయణ మాట్లాడుతూ నర్సరీలో ఉన్న మొక్కలకు రోజుకు రెండుసార్లు తప్పనిసరిగా నీరు పట్టాలని సూచించారు. అలాగే గత సంవత్సరం నాటిన చెట్లకు కూడా సమయానికి నీరు అందేలా చూడాలని ఫీల్డ్ అసిస్టెంట్‌ను ఆదేశించారు. మొక్కలను సంరక్షించడం ద్వారా గ్రామ పరిసరాలు పచ్చదనంతో కళకళలాడేలా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్, ఏపీవో సదానందం, ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ పడొద్దు

## పెద్దపల్లి డీసీపీ బి. రాంరెడ్డి

## -ముత్తారం పోలీస్ స్టేషన్‌లో తనిఖీ

ముత్తారం, ప్రభాతవార్త:



శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ పడొద్దని పెద్దపల్లి డీసీపీ బి. రాంరెడ్డి పోలీసులకు సూచించారు. ముత్తారం పోలీస్ స్టేషన్‌ను బుధవారం పెద్దపల్లి డీసీపీ బి. రాంరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ స్టేషన్‌లోని రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసి, పెండింగ్ కేసుల స్థితిగతులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా డీసీపీ బి. రాంరెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన సేవలందించడమే పోలీసుల ప్రథమ కర్తవ్యమని, స్టేషన్‌కు వచ్చే బాధితుల పట్ల మర్యాదగా ప్రవర్తించి, వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని, నేరాల నియంత్రణకు రాత్రిపూట గస్తీని ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా సైబర్ నేరాలు, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచాలని, టెక్నాలజీని వాడుకుంటూ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని ఆయన సూచించారు. ఈ తనిఖీల్లో డీసీపీ వెంట గోదావరిఖని ఏసీపీ మడత రమేష్, ముత్తారం ఎస్సై ఎస్. రవికుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మంథనిలో క్రికెటర్స్ ఆధ్వర్యంలో ఘనంగా హోలీ వేడుకలు

మంథని ప్రభాతవార్త:



మంథనిలో క్రికెటర్స్ ఆధ్వర్యంలో జూనియర్ కళాశాల మైదానంలో బుధవారం ఘనంగా హోలీ వేడుకలు నిర్వహించారు. హోలీ పండుగ సందర్భంగా మంథని పట్టణంలో ఉత్సాహభరిత వాతావరణంలో వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. పట్టణంలోని వివిధ కాలనీలు, ప్రధాన వీధులు రంగుల కాంతులతో కళకళలాడాయి. చిన్నారులు, యువత, పెద్దలు తేడా లేకుండా ఒకరికి ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. ఉదయం నుంచే యువకులు గుంపులుగా చేరుకుని సంబరాలను ప్రారంభించారు. హోలీ పండుగ సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని, అందరూ కలిసికట్టుగా సంతోషంగా జరుపుకోవడం ఆనందదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో లింగం నారాయణ, చిలివేరి సతీష్, బర్ల సంపత్, ఆకుల అజయ్, రామ్మూర్తి, వేణు, రాజేందర్, నరేష్, రాజు, రాకేష్, తదితరులు పాల్గొన్నారు

# పల్లె దావాఖానలో చెస్ట్ ఎక్స్ రే

రామగిరి ప్రభాతవార్త:

రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో పల్లె దావాకాన లో బుధవారం చెస్ట్ ఎక్స్ రే ప్రోగ్రాం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ సుంకరి మహేందర్ ఆధ్వర్యంలో పల్లె దావఖానలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి దాదాపు 100 మంది గ్రామస్తులు చెస్ట్ ఎక్స్ రే చేయించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాసినేని వినోద సత్యనారాయణ, వార్డ్ మెంబర్లు, గోశిక విజయ్, నీలం శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి. ఆశా నిషాత్, కరోబార్, ఎల్కతుర్తి శంకర్ ఎం ఎల్ హెచ్ పి రూప, లక్ష్మణ్, డాటా ఆపరేటర్ పురుషోత్తం, సూపర్వైజర్ సీతారామయ్య, ఏఎన్ఎం స్వరూప, ఆశ వర్కర్లు. రాజేశ్వరి, లక్ష్మి ్మ, నీల తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం చందనాపూర్ గ్రామంలో శ్రీ శ్రీనివాస జనరల్ కంటి హాస్పటల్ గోదావరిఖని వారిచే నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ కొండ మంజుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరానికి గ్రామస్తులు పాల్గొనగా డాక్టర్ భవ్య వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రజిత రామచందర్, వార్డ్ మెంబర్లు శ్రీగిరి సౌందర్య, భోగ రాజయ్య, కుమ్మరి స్వామి, రామగిరి వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి సునీల్ కుమార్, దాసరి కిరణ్, అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పోస్టాఫీసులో పోస్టల్ ఇన్స్పెక్టర్ల విచారణ

రామగిరి ప్రభాతవార్త:

సెంటినరీ కాలనీ పోస్టాఫీసులో బుధవారం పోస్టల్ ఇన్స్పెక్టర్లు విచారణ జరిపారు. గతంలో బేగంపేట, సెంటినరీ కాలనీ పోస్టాఫీసు లో డిపాజిట్లు, ప్రతి నెల పొదుపు డబ్బులు కిసాన్ వికాస్ పత్రం (కెవిపి), సుకన్య పథకం కింద డబ్బులు జమా కాలేదు. దీనిపై అప్పట్లో దుమారం లేచింది. సెంటినరీ కాలనీబేగంపేట కలుపుకొని సుమారు రూ. కోటి అవినీతి జరిగింది. అప్పటి నుండి విచారణ కొనసాగుతుంది. కొంతమంది బాధితులను పిలుచుకొని గోదావరిఖని పోస్టల్ ఇన్స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి, జమ్మికుంట పోస్టల్ ఇన్స్పెక్టర్ మోహన్ లు విచారణ జరిపారు. గత 15 నెలలుగా డబ్బులు అందుకోకపోవడంతో బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

## అడిషనల్ కలెక్టర్ రాజా గౌడ్

బుగ్గారం ప్రభాతవార్త:



బుగ్గారం మండల కేంద్రంలో బుధవారం రోజున అడిషనల్ కలెక్టర్ రాజా గౌడ్ పర్యటించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు పరిశీలించి నిర్మాణ పనులు తొందరగా పూర్తి చేయాలని అన్నారు . జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, అంగన్వాడీ సెంటర్ లను తనిఖీ చేసి మధ్యాహ్న భోజనం గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వంటసాలను పరిశీలించి వంటశాలను శుభ్రంగా ఉంచాలని అదేవిధంగా విద్యార్థులకు నాణ్యమైన



ఆహారం అందించాలని సూచించారు. పదవ తరగతి పరీక్ష సెంటర్ ఏర్పాట్ల గురించి చర్చించి విద్యార్థులకు కావలసిన ఏర్పాట్లు పూర్తి చేయాలని విద్యాధికారులకు సూచించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో అధికారుల తో రివ్యూ మీటింగ్ ఏర్పాటుచేసి టాక్స్ కలెక్షన్ 100 శాతం పూర్తి చేయాలని, యాక్షన్ ప్లాన్ లో భాగంగా త్రాగునీరు సరఫరా, పారిశుధ్యం పనులు, 90 డేస్ యాక్షన్ ప్లాన్ గురించి తగు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు . ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నక్క రాజవ్వ, ఉప సర్పంచ్ జంగ లావణ్య శ్రీనివాస్, ఎంపీడీవో సుమంత్, ఎంఈఓ వెంకటేశ్వర్లు, ఎంపీఓ వాసవి, పంచాయతీ కార్యదర్శి అక్బర్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొనారు..

# రైతుల సమస్యలను పరిష్కరించాలని మంత్రికి వినతి

ధర్మపురి, ప్రభాతవార్త:

రైతుల సమస్యల పట్ల ప్రభుత్వం దృష్టి సారించి, వాటిని పరిష్కరించాలని కోరుతూ ధర్మపురి మండల రైతు నాయకులు రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. జగిత్యాల జిల్లా రైతు ఐక్య వేదిక తరుపున మార్క్ ఫెడ్ ద్వారా మక్కల కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకై ఏర్పాట్లు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు అలాగే గత ఖరీఫ్ లో మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేసిన మక్కలకు సంధించి వందలాది మంది రైతులకు అందాల్సిన డబ్బులు పెండింగ్ లో ఉన్నాయని, వాటిని వెంటనే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రకటలో కోరారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో రైతు సమస్యలపై ఉద్యమాలు చేసిన సందర్భంగా రైతు నాయకుల పై అక్రమ కేసులు నమోదు చేశారని, అట్టి కేసుల్లో ఇప్పటికి కోర్టుల చుట్టూ తిరుగుతూ, రైతు నాయకులు నానా



ఇబ్బందులు పడుతున్నారని, వాటిని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, కేసులను కొట్టివేయించేలా చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు ఐక్య వేదిక గౌరవ అధ్యక్షులు పన్నాల తిరుపతి రెడ్డి, రైతు ముఖ్య నాయకులు వేముల విక్రమ్ రెడ్డి, బందెల మల్లన్న, కొట్టాల మోహన్ రెడ్డి, వేముల కర్ణాకర్ రెడ్డి, సోమిరెడ్డి బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జనగణన తో పాటు కులగనన చేపట్టాలి

కేంద్రం ప్రత్యేక చొరవ తీసుకోవాలి

మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో-ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వంజనగణనతోపాటు కుల గణన చేపట్టాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో బుధవారం మాజీ మంత్రి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూభారతదేశ జనాభా లెక్కలు తేల్చేందుకు కేంద్ర గణాంక సంస్థ ఆధ్వర్యంలో ఏప్రిల్ 1 నుండి చేపట్టబోతున్న జనగణనతో పాటు కుల గణన కూడ చేపట్టబోతున్నామని, గతంలో కేంద్రప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో జనగణనలో కుల గణన సైతం చేపట్టి కులాలవారీగా జనాభాను గుర్తించి విద్యా, ఉద్యోగాలలో ప్రాధాన్యతను ఇచ్చే విధంగా రిజర్వేషన్ల కల్పనతోపాటు, నిధులు కేటాయింపులో కూడా కుల వృత్తులను ప్రోత్సహించే అవకాశం ఉంటుందని ఇప్పట్టివరకు భారతదేశంలో రిజర్వేషన్ లు జాతీయ స్థాయిలో ఎస్సీ15 శాతం, ఎస్టీ7.5 శాతం, ఓబీసీ27 శాతం, ఈడబ్ల్యూఎస్ 10 శాతం అమలు చేయబడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ 15 శాతం, ఎస్టి10 శాతం, బిసి 25 శాతం, బీసీలు ముస్లింల రిజర్వేషన్ నాలుగు శాతం ఈడబ్ల్యూఎస్10 శాతం అమలు చేస్తున్నప్పటికి బీసీల జనాభాను పరిగణకు తీసుకొంటు, విద్యా, ఉద్యోగాలతోపాటు, స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ రాష్ట్రంలో అమలు చేయాలనే సంకల్పంతో తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్ ల పెంపుకోసం రాష్ట్ర ప్రభుత్వం శాసన సభలో అన్ని రాజకీయ పార్టీలతో కలిసి ఏకగ్రీవంగా తీర్మాణం చేసినప్పటికి కూడ న్యాయస్థానంలో 50 శాతం ఆంక్షలతో రిజర్వేషన్ అమలు నోచుకోకపోవటంతో బీసీలు ఆశించిన మేరకు రిజర్వేషన్ ల ఫలాలు పొందలేకపోతున్నారని



జనగణనతోపాటు కుల గణన చేపట్టడంతో భారత దేశంలో కులాలవారీగా బీసీల స్థితిగతులు, వారి జనాభా నిర్ధిష్టమైన లెక్కలు తేలడంతో సాంకేతికంగా, చట్టబద్దంగా వారి సమాజానికి రిజర్వేషన్ లు కల్పించేందుకు అవకాశం లభిస్తుంది. కుల వృత్తులను ప్రోత్సహించేందుకు తగిన నిధుల కేటాయింపుతో పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేసేందుకు కూడ దోహదపడుతుందని చెప్పకతప్పదు. వివిధ రాజకీయ పార్టీలు అన్ని కూడా బీసీలకు ప్రాధాన్యత కల్పించాలని, వారి జనాభా ప్రాతిపదికను పరిగణలోకి తీసుకొంటు రిజర్వేషన్ విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్ ల కల్పనతోపాటుగా, కుల వృత్తులను ప్రోత్సహించేందుకు తగిన నిధులు కేటాయింపు చేయాలని తీర్మాణాలు చేస్తున్నప్పటికి, రిజర్వేషన్ లపై ఆంక్షలతో అచరణలోకి రాకపోవటంతో బిసిలు ఆశించిన మేరకు ప్రయోజనం పొందలేకపోతున్నారని భారతదేశంలో జనగణనతోపాటు కుల గణన చేపట్టి, ఓ బి సిల జనాభా ప్రాతిపదికన చట్టబద్దంగా రిజర్వేషన్ లు అమలు చేయటంతోపాటు, ఆయా కులాల కులవృత్తులను ప్రోత్సహించేందుకు, విద్యా ఉద్యోగాలతో పాటు ఉపాధి, రాజకీయ రంగాల్లో సైతం ఓ బి సిలకు రిజర్వేషన్ లు కల్పించాలని భావిస్తున్న నేపథ్యంలో 2026 ఏప్రిల్ 1 నుండి డిసెంబర్ 30 వరకు జాతీయ స్థాయిలో చేపట్టబోయే జనగణనలో కుల గణనను కూడ చేర్చి, అమలు చేయబడే విధంగా, రాష్ట్ర ప్రభుత్వం రాబోయే శాసన సభసమావేశాల్లో తీర్మాణంతో, కేంద్ర ప్రభుత్వానికి నివేదించి తగు చర్యలు చేపట్టగలరని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు బండ శంకర్ చల్ గల్ సర్పంచ్ రాజేందర్ గాజుల రాజేందర్ దుర్గయ్య చాంద్ పాషా పుప్పాల అశోక్ సురేందర్ మైపాల్ ప్రదీప్ పాల్గొన్నారు

## మార్చి 31 నాటికి రాఘవాపూర్ స్త్రీ భవనం ప్రారంభించాలి

**పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:** మండలంలోని రాఘవాపూర్ గ్రామంలో నిర్మిస్తున్న స్త్రీ భవనాన్ని ఈ నెల 31వ తేదీ నాటికి ప్రారంభించేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన భవన నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భవనానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న చిన్న చిన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి, గడువులోగా భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. కలెక్టర్ వెంట మంథని ఆర్డీవో సురేష్, తహసిల్దార్ ఆరిఫొద్దీన్, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## విద్యార్థులకు వాటర్ బాటిల్స్, అరటిపండ్ల పంపిణీ

ఎండపల్లి ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలో ఈరోజు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎండపల్లి లో స్మార్ట్ గ్రీన్ మొబిలిటీ లిమిటెడ్, సంస్థలో పనిచేస్తున్న పూర్వ విద్యార్థులు తవుడవేణి పవన్, వరదవెల్లి లక్ష్మణ్, తిప్పర్తి శ్రీరామ్ మరియు తోడేటి నవీన్, సహకారంతో విద్యార్థులకు వాటర్ బాటిల్స్ మరియు అరటి పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాశెట్టి రవీందర్ రెడ్డి, ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన పాఠశాలలో చదివి విద్యార్థులు తమ పాఠశాల పట్ల చూపుతున్న మమకారం, సేవా తపన నిజంగా అభినందనీయం. తమ బిజీ జీవితంలో కూడా సమయం కేటాయించి చిన్నారుల ఆరోగ్యం, సంక్షేమం కోసం ముందుకు రావడం వారి ఉన్నత మనసుకు నిదర్శనం. ఇలాంటి సేవాస్ఫూర్తి సమాజానికి ఆదర్శం. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని ఆశిస్తున్నానని కొనియాడారు. విద్యార్థులు ఆనందోత్సాహాలతో వాటర్ బాటిల్స్ మరియు పండ్లను స్వీకరించారు. పాఠశాల తరఫున పూర్వ విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నాగం రమేష్, మొగురం శ్రీధర్, పర్శ రాజశేఖర్, సుబ్బని తిరుపతి, రాజోజి శ్రీదేవి, పుష్పలత మరియు ఆఫీస్ సబార్డినేట్ గణేష్ పాల్గొన్నారు.

## ఘనంగా లైన్‌మెన్ దినోత్సవం

గొల్లపల్లి, ప్రభాతవార్త :



లైన్‌మెన్ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. గొల్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గొల్లపల్లి, చిల్వాకోడూర్ సెక్షన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న విద్యుత్ లైన్‌మెన్లకు ప్రశంసా పత్రాలను గొల్లపల్లి ఏ ఇ రాకేష్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ విద్యుత్ రంగంలో ప్రాణాలకు తెగించి పనిచేసే లైన్‌మెన్ల సేవలను, వారి త్యాగాలను గుర్తించి గౌరవించేందుకు ప్రతి సంవత్సరం ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎండ, వాన, చలి అనే తేడా లేకుండా క్లిష్ట పరిస్థితుల్లోనూ నిరంతర విద్యుత్ సరఫరా కోసం శ్రమించే వారే లైన్‌మెన్లు అని కొనియాడారు. ప్రమాదకర పరిస్థితుల్లో పనిచేసే సిబ్బంది భద్రత అత్యంత ముఖ్యమని పేర్కొంటూ, విధుల్లో ఎదురైన ప్రమాదాల అనుభవాలను పంచుకున్నారు. భవిష్యత్తులో ఇటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈ కె. రాకేష్ కుమార్, అసిస్టెంట్ ఇంజనీర్ సంజయ్, సబ్ ఇంజనీర్ ప్రవీణ్ తదితర విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# బొగ్గు ఉత్పత్తిలో వెనుకంజలో సింగరేణి

- ఫిబ్రవరి లక్ష్యంలో 60 శాతం మాత్రమే సాధన
- వార్షిక లక్ష్యంపై ప్రభావం పడే సూచనలు

గోదావరిఖని ,ప్రభాతవార్త:



రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కీలకమైన బొగ్గు ఉత్పత్తి రంగంలో సింగరేణి సంస్థ ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనలో వెనుకబడినట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరానికి నిర్ణయించిన మొత్తం ఉత్పత్తి లక్ష్యానికి ఫిబ్రవరి నెలాఖరు నాటికి కేవలం 81 శాతం మాత్రమే సాధ్యమైంది. ముఖ్యంగా ఫిబ్రవరి నెలలో ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఫిబ్రవరి నెలకు సంస్థ వ్యాప్తంగా 64,78,800 టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని నిర్ణయించగా, వాస్తవంగా 39,01,908 టన్నులే ఉత్పత్తి అయ్యాయి. ఇది కేవలం 60 శాతానికి సమానం. గత సంవత్సరాలతో పోలిస్తే ఈ స్థాయి లోటు అరుదుగా నమోదవుతుందని అధికారులు పేర్కొంటున్నారు. మిగిలిన నెలల్లో ఉత్పత్తిని భారీగా పెంచకపోతే వార్షిక లక్ష్య సాధన కష్టసాధ్యమవుతుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఏరియా వారీ గణాంకాలు పరిశీలిస్తే అనేక ప్రాంతాల్లో లక్ష్యాలకు చాలా దూరంగా ఉత్పత్తి నమోదైంది. కొత్తగూడెం ఏరియాలో 1,51,000 టన్నుల లక్ష్యానికి గాను కేవలం 12,500 టన్నులే (8 శాతం) ఉత్పత్తి కావడం గమనార్హం. ఇల్లెందు ప్రాంతంలో 5,07,000 టన్నులకు 1,52,189 టన్నులు (30 శాతం) మాత్రమే సాధించారు. శ్రీరాంపూర్‌లో 5,40,700 టన్నుల లక్ష్యానికి గాను 1,86,126 టన్నులు (34 శాతం) నమోదయ్యాయి. ఆర్జీ1లో 3,71,300 టన్నులకు 1,47,275 టన్నులు (40 శాతం), ఆర్జీ2లో 10,27,700 టన్నులకు 5,54,599 టన్నులు (54 శాతం), ఆర్జీ3లో 5,90,000 టన్నులకు 2,25,430 టన్నులు (38 శాతం) మాత్రమే ఉత్పత్తి జరిగింది. ఆండ్రియాలా ప్రాజెక్టులో 1,43,700 టన్నుల లక్ష్యానికి గాను కేవలం 16,662 టన్నులు (12 శాతం) మాత్రమే నమోదవడం ఆందోళన కలిగిస్తోంది. భూపాలపల్లి ప్రాంతంలో 4,21,400 టన్నుల లక్ష్యానికి 1,47,860 టన్నులు (35 శాతం) మాత్రమే సాధించారు. ఈ గణాంకాలు చూస్తే కొన్నిచోట్ల పనితీరు తీవ్రంగా పడిపోయినట్లు స్పష్టమవుతోంది. అయితే కొన్ని ఏరియాలు లక్ష్యాలకు సమీపంగా లేదా మించి ఉత్పత్తి సాధించాయి. సత్తుపల్లి ప్రాంతం 11,85,000 టన్నుల లక్ష్యానికి 11,26,233 టన్నులు (95 శాతం) సాధించి మెరుగైన పనితీరును కనబరిచింది. మందమర్రి ప్రాంతం 2,24,500 టన్నులకు 2,07,823 టన్నులు (93 శాతం) నమోదు చేసింది. బెల్లంపల్లి ఏరియాలో 3 లక్షల టన్నుల లక్ష్యానికి 3,79,713 టన్నులు (126 శాతం) ఉత్పత్తి చేసి లక్ష్యాన్ని మించిపోయింది. మణుగూరు ప్రాంతం 10,16,500 టన్నుల లక్ష్యానికి 7,48,498 టన్నులు (74 శాతం) సాధించింది. ఉత్పత్తి మందగమనానికి పలు కారణాలు ఉన్నాయని సంస్థ వర్గాలు చెబుతున్నాయి. గనుల్లో యంత్రాల లోపాలు, భారీ యంత్రాల మరమ్మతులు, వర్షాలు మరియు ఇతర వాతావరణ ప్రభావాలు, కార్మికుల కొరత, రవాణా సమస్యలు వంటి అంశాలు ఉత్పత్తిపై ప్రభావం చూపినట్లు సమాచారం. కొన్నిచోట్ల భూగర్భ గనుల్లో భద్రతా పరమైన జాగ్రత్తల కారణంగా పనులు తాత్కాలికంగా నిలిపివేయాల్సి వచ్చిందని తెలుస్తోంది. ఇదిలాఉంటే, గతంలో ఉత్పత్తి గణాంకాల ప్రదర్శనలో స్పష్టత లేకపోయేదనే చర్చ కూడా ఉద్యోగ వర్గాల్లో వినిపిస్తోంది. ప్రస్తుతం వాస్తవ పరిస్థితులను యథాతథంగా నమోదు చేయడంతోనే లోటు స్పష్టంగా బయటపడిందని కార్మిక సంఘాల ప్రతినిధులు అభిప్రాయపడుతున్నారు. అయితే అధికారికంగా ఈ విషయంపై సంస్థ ఎటువంటి ప్రకటన చేయలేదు. సింగరేణి సంస్థ రాష్ట్రానికి మాత్రమే కాకుండా జాతీయ స్థాయిలోనూ విద్యుత్ ఉత్పత్తి రంగానికి కీలక బొగ్గు సరఫరాదారుగా ఉంది. ఉత్పత్తి తగ్గుదల విద్యుత్ కేంద్రాల సరఫరాపై ప్రభావం చూపే అవకాశముందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అదే సమయంలో డిస్పాచ్ లక్ష్యాల సాధనలోనూ ప్రభావం పడే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. మొత్తంగా ఫిబ్రవరి నెలలో 64.78 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 39.01 లక్షల టన్నులే ఉత్పత్తి కావడం సంస్థకు హెచ్చరికగా భావిస్తున్నారు. మిగిలిన నెలల్లో ఉత్పత్తి పెంపు, యంత్రాల సామర్థ్యవృద్ధి, నిర్వహణలో మెరుగుదల, కార్మికులతో సమన్వయం వంటి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. లేకపోతే వార్షిక లక్ష్య సాధన దూరంగా వెళ్లే ప్రమాదం ఉందని అభిప్రాయపడుతున్నారు. ఇకపై నెలల్లో ఉత్పత్తి పునరుద్ధరణపై సంస్థ తీసుకునే చర్యలు ఏవో అన్నది గమనార్హంగా మారింది. బొగ్గు ఉత్పత్తి పెంపు దిశగా ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తారా లేదా అన్నది వేచిచూడాల్సి ఉంది.

# రైతు భరోసా రాదా

## పెట్టుబడి సాయం కోసం రెతుల ఎదురు చూపు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



గత వానాకాలం సీజన్ నుండి వాయిదా పడుతూ వస్తున్న రైతు బంధు, ప్రస్తుత ప్రభుత్వ అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద రైతుల ఖాతాల్లో ఎప్పుడు జమ చేస్తారని దాని పై రైతుల్లో తీవ్రంగా చర్చ నడుస్తుంది. సర్పంచ్ ఎన్నికలు మొదలు, ఇటీవల జరిగిన మున్సి పల్ ఎన్నికల కోడ్ తో గత కొంతకాలంగా వాయిదా పడుతూ వస్తుంది. దీన్ని ఆసరా చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం కూడా పట్టించుకోవడం లేదు. అయితే ఇటీ వల జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలు గనుక వస్తే అంత కన్నా ముందు రైతులకు రైతు భరోసా డబ్బులు జమ చేస్తారని చర్చ జరిగింది. ఇటీవల జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఒక నిర్ణయం వే లువడను న్నట్లు అందరూ భావించారు. కానీ రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో రైతులకు సంబంధించిన రైతు భరోస పై ఎటువంటి చర్చ జరగలేదు. ఇంతకుముం దుగా చర్చ జరుగుతున్నట్టుగానే వ్యవసాయ శాఖ అధి కారులు మరో వారం రోజుల్లోగా రైతు భరోసా సంబంధించిన డబ్బులు రైతుల ఖాతల్లో జామ కానున్నట్లుగా చెబుతున్నారు. ఇప్పటికీ ఏడాదిలో రెండు సీజన్లో వాయిదారాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది ఒక్కో ఎకరానికి 6 వేల చొప్పున రెండు పంటలకు గాను 12 వేల చొప్పున రైతు భరోసా కింద రైతుల ఖాతాలో జమ చెయ్యనున్న ట్లుగా ప్రకటించింది. అందులో భాగంగా 20 23 డిసె ంబర్లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మొ దటగా ఒకసారి 2024 వర్షాకాలం మొదటి సీజన్లో రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేసింది. ఆ తర్వాత 2024 25 మొదటి సీజన్ అంటే వర్షాకా లంలో జమ చేయాల్సి ఉండగా సర్పంచ్ ఎన్నికల కోడ్ కారణంగా వాయిదా పడింది. తరువాత ఇటీవల 2026 మొదటి సీజన్ పంట సాగుకు ఎండాకాలం ప ంటకు రైతు భరోసా డబ్బులు జమ చేయాల్సి ఉండగా అది కూడా మున్సిపాలిటీ ఎన్నికల కోడ్ కారణంగా వాయిదా వేశారు. గత ఏడాదిన్నర కాలంగా రెండు విడుదల రైతు భరోసా వాయిదా పడుతూ వస్తుంది. రైతులందరూ ఇక రైతుబంధు రాదా అని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు

# వైభవంగా ఉగ్ర నృసింహుడి తెప్పోత్సవం, డోలోత్సవం

- కోనేరులో భక్తుల సందడి.
- స్వామి వారిని దర్శించుకున్న భక్తులు

ధర్మపురి,ప్రభాతవార్త:







గత కొద్ది రోజుల నుండి ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం శ్రీ ఉగ్ర నరసింహస్వామి తెప్పోత్సవం,డోలోత్సవ కార్యక్రమాన్ని సాయంత్రం వేళలో బ్రహ్మ పుష్కరిణి ( కోనేరు) లో వైభవంగా నిర్వహించారు. నృసింహ స్వామి దేవాలయంలో అర్చకులు,వేద పండితులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం వేళలో స్వామివారి ఉత్సవమూర్తులను ఆల యంలో ఏర్పాటు చేసిన పల్లకిపై ఆశీనులను చేసి పూలమాలలతో అలంకరిం చారు. అనంతరం మంగళ వాయిద్యాలతో ఆలయం నుండి కోనేరు వరకు ఊరేగింపుగా స్వామివారిని తీసుకువచ్చారు. తెప్పోత్సవంలో భాగంగా హంస వాహనంపై స్వామివారు కోనేరులో ఐదు ప్రదక్షిణలు చేయగా భక్తులు స్వామి వారి వెంట వెళ్తూ బుకాగులాలు చల్లి దర్శించుకున్నారు. అనంతరం డోలోత్సవంలో భాగంగా కోనేరు మండపం పైన గల ఊయలపై స్వామి వారిని అశీనులను చేయగా,అర్చకులు, వేదపండితులు స్వామి వారికి మరోసారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి భక్తులు క్యూలైన్ల ద్వారా వెళ్తూ,మండపం పైన ఉన్న వారిని దర్శించుకొని మొక్కలు చెల్లించుకున్నారు. భక్తుల దర్శనం అనంతరం స్వామివారు ఊరేగింపుగా దేవాలయానికి వెళ్ళారు. సాయంత్రం నుండి రాత్రి వరకు కోనేరులో భక్తుల సందడి కనిపించింది. స్థానిక సీఐ స్థానిక సి ఐ రాం నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐలు,పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, పాలకమండలి చైర్మన్ జక్కు రవీందర్, మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి, దేవస్థానం పాలకమండలి సభ్యులు, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పనిచేయాలి

## కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



జిల్లాలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి అధికారులు అందరూ సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఖ99 రోజుల ప్రభుత్వ కార్యాచరణఖ అమలుపై ఎంపీడీవోలతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మార్చి 6 నుండి 16వ తేదీ లోపు పెండింగ్‌లో ఉన్న అన్ని ఫైళ్లను క్లియర్ చేయాలని, వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఈ కార్యక్రమాన్ని గ్రామ స్థాయిలో కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు. ఏప్రిల్ 2న గ్రామస్థాయిలో నిర్వహించే సమావేశాలకు ముందే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, పారిశుధ్య నిర్వహణ మరియు పచ్చదనం పెంపుదలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ షెడ్యూల్ ప్రకారం నిర్దేశించిన పనులను తూచా తప్పకుండా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, ఈఈ హౌసింగ్ రాజేశ్వర్, ఎంపీడీవోలు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికను విజయవంతం చేయాలి

## కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 99 రోజుల పాటు చేపట్టనున్న "ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక పై జిల్లాలో నిర్వహించాల్సిన వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సంబంధిత జిల్లా స్థాయి అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పారదర్శకంగా అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజలకు ప్రయోజనం చేకూరే విధంగా పథకాలు అమలు చేయాలని సూచించారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, నిర్ణీత కాలపరిమితిలో లక్ష్యాలను సాధించాల్సిన బాధ్యత ఉందని వెల్లడించారు. ప్రతి జిల్లా అధికారి తమకు ప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాలకు అనుగుణంగా పథకాలు అమలు చేయాలని ఆదేశించారు. ఈ నెల 6 వ తేదీ నుంచి జిల్లాలోని అన్ని గ్రామాలు, మున్సిపాలిటీల్లో కార్యక్రమాలు అమలు చేయాలని సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం కావాలంటే అధికారులు బాధ్యతాయుతంగా, పారదర్శకంగా, సమయపాలనతో పనిచేయాలని సూచించారు. ఐదు దశలో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ గీత, డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, డీడబ్ల్యూఓ లక్ష్మీరాజం, డీపీవో షరీఫుద్దిన్, జిల్లా వైద్యాధికారి రజిత, హౌసింగ్ పీడీ సాజిద్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 15న జరిగే శ్రీగట్టు మల్లికార్జున స్వామి జాతరను విజయవంతం చేయండి.....

**శ్రీగట్టు మల్లికార్జున స్వామి గంగ స్నానం, గంగపట్నం వచ్చే ఐదేండ్లకు స్వంత ఖర్చులతో జరిపిస్తా.....**

**మల్లన్నపల్లి గ్రామ సర్పంచ్ పసునూటి శ్రీనివాస్...**

జమ్మికుంట టౌన్, ప్రభాతవార్త:

ఇల్లందకుంట మండలంలోని రాచపల్లిమల్లన్నపల్లి గ్రామంలో స్వయంభుగా వెలిసిన శ్రీ గట్టు మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉత్సవ విగ్రహాలకు జరిపే గంగ స్నానం గంగపట్నం కార్యక్రమాలకు సంబంధించిన వచ్చే ఐదు సంవత్సరాల వరకు అయ్యే ఖర్చులన్నీ స్వంతంగా నేనే భరిస్తానని మల్లన్నపల్లి గ్రామ సర్పంచ్ పసునూటి శ్రీనివాస్ తెలియజేశారు. శ్రీ గట్టు మల్లన్న స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా జరిపే గంగ స్నానం మహోత్సవం ఎంతో విశిష్టమైనదని, ఈ పవిత్ర స్నానానికి స్వామివారి ఉత్సవ విగ్రహాలను తీసుకుని భక్తులు పవిత్ర క్షేత్రమైన కాళేశ్వరంనకు బయలుదేరడం అనాదిగా కొనసాగుతున్న ఆనవాయితీ అని, గంగ స్నానం ద్వారా గ్రామానికి శాంతి, సౌభాగ్యం, సస్యశ్యామలం కలుగుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసమని అన్నారు. ఈ పుణ్యయాత్రలో పాల్గొనే భక్తుల రవాణా భోజన ఖర్చులను మల్లన్నపల్లి గ్రామ సర్పంచ్ పసునూటి శ్రీనివాస్ దాతృత్వంతో భరించడం అభినందనీయమని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బస్సుల ఏర్పాటు, తాగునీటి సౌకర్యం, అన్నదానం, విశ్రాంతి ఏర్పాట్లు వంటి అన్ని విధాలా సదుపాయాలు కల్పించినందుకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా శ్రీ గట్టు మల్లికార్జున స్వామి దేవస్థానం అభివృద్ధికి అన్నివేళలా తన వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. రాచపల్లి మల్లన్నపల్లి గ్రామంలోని భక్తులు తమకు తోచిన విధంగా తమ వంతు సహాయాన్ని స్వామివారికి అందిస్తూ మార్చి 15న జరిగే జాతరలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు.





## అర్హులకే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు:

**గ్రామ పంచాయతీ పాలక వర్గం కోరిక..**

**డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కోసం ఎవ్వరికీ ఒక్క రూపాయి ఇవ్వద్దు:**

**సర్పంచ్ పబ్బు సతీష్..**

కమలాపూర్: ప్రభాత వార్త.

కమలాపూర్ గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిజమైన పేదలకు దక్కాలని గ్రామ పంచాయతీ పాలక వర్గం కోరుతోంది. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల నుంచి గతంలో అక్రమంగా డబ్బుల వసూలు చేసిన కొందరు రాజకీయ నాయకులు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల ఎంపిక బాధ్యత కూడా తమకే దక్కాలని ప్రయత్నిస్తున్నారు. అర్హులకే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు దక్కాలని ప్రభుత్వాన్ని కోరుతున్న గ్రామ సర్పంచ్ పబ్బు సతీష్, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కోసం ఎవ్వరికీ ఒక్క రూపాయి ఇవ్వద్దని లబ్ధిదారులకు, గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కమలాపూర్ లో నిర్మాణం జరిగిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అర్హులకు అందాలని గ్రామ పంచాయతీ పాలక వర్గం నిర్ణయించుకుంది. 100 శాతం అర్హుల జాబితా తయారు చేయాలని వార్డు సభ్యులకు ఇప్పటికే



సూచించడం జరిగింది. అయితే గతంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరి కోసం లబ్ధిదారుల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేసిన కొందరు రాజకీయ పార్టీల నాయకులు ఈ ప్రక్రియకు అడ్డు పడుతున్నారు. కేవలం మేము ఇచ్చిన లిస్ట్ మాత్రమే సెలక్ట్ చేయాలని అధికారులపై కూడా ఒత్తిడి చేస్తున్నారు. ఇప్పటికే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇప్పిస్తామని కొందరు పేదల వద్ద డబ్బులు అడుగుతున్నట్టు చర్చ సాగుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమగ్ర విచారణ జరిపి నిజమైన అర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరి ఇవ్వాలని అధికారులకు గ్రామ సర్పంచ్ విజ్ఞప్తి చేశారు. నిజంగా ఇల్లు లేకుండా, ఇల్లు జాగా లేకుండా అద్దె ఇంట్లో ఇబ్బంది పడే అర్హులు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలోకి వెళ్ళాలి అనుకునే వారు మీ వివరాలు మీ వార్డు సభ్యులకు ఇవ్వాలని గ్రామ సర్పంచ్ పబ్బు సతీష్ తెలిపారు.

## పెండింగ్ లో ఉన్న ఆర్ వో ఏఫ్ ఆర్ పత్రాలు వ్వాలి

కొత్తగూడ మార్చి 04 ప్రభాత వార్త :

ఎలక్షన్ సమయంలో అధికారంలోకి వస్తే తెలంగాణ రాష్ట్రం లో ఉన్న ఆదివాసీలకు పోడు భూమి సమస్యలు ఐ టీ డీ ఏల బలోపేతం, గిరిజన యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్నఆర్ ఓ ఎఫ్ ఆర్ ఇవ్వాలని తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుర్క యాదగిరి, మండల అధ్యక్షులు పూనెం సందీప్ కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో వారు మాట్లాడుతూ ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలను అర్హులు అయిన ఆదివాసీలకు సర్వే నిర్వహించి పట్టాలు ఇవ్వాలని, ఇటీవల తెలంగాణ రాష్ట్ర లో అటవీ శాఖ అధికారులు ఆదివాసీ పోడు సాగు దారులపై దాడులు చేస్తూ ఆదివాసీల అధీనంలో ఎన్నో ఏళ్లుగా సాగులో ఉన్న భూములను లక్కోవడం మానుకోవాలన్నారు. ఐ టీ డీ ఏ లను బలోపేతం చేసి 29 శాఖలలో ఉన్న ఖాళీలను నిరుద్యోగులు అయిన ఆదివాసీ యువతీ యువకులతో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి కొత్తగూడ మండల పరిధిలో ఏర్పాటు చేసిన మొక్కల కొనుగోలు కేంద్రాల్లో రైతులు వేసిన మొక్కలకు గత 2 నెలలుగా డబ్బులు పడక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ప్రభుత్వం వెంటనే స్పందించి సొసైటీ లో మొక్కలు పోసిన రైతులకు డబ్బులు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుర్క యాదగిరి, తుడుం దెబ్బ మండల అధ్యక్షులు కొత్తగూడ పూణెం సందీప్ కుమార్, తుడుం దెబ్బ నాయకులు కల్తీ వీర స్వామి (బొట్టు), కంగాల వెంకన్న పాల్గొన్నారు.



## వివో ఏ ల కు ప్రభుత్వమే వేతనాలు చెల్లించాలి

**పనికి తగిన ప్రతిఫలం దక్కాలి**

**వివోల సంఘం నేత**

**సింగరేణి వీవోఏ ల నూతన సంఘం ఏర్పాటు**

కారేపల్లి మార్చి 4 ప్రభాతవార్త

వివో ఏ లకు ప్రభుత్వమే వేతనాలు చెల్లించాలని పనికి తగిన ప్రతిఫలం దక్కాలని గ్రామాలలో సంఘాల బలోపేతం, మహిళల అర్థికాభివృద్ధికి కృషి చేస్తున్న గ్రామ సమాఖ్య సహాయకుల(వీవోఏ ) వీవోఏల సంఘం మండల అధ్యక్షకార్యదర్శులు బొద్దుపల్లి వసంత, ఈసం నాగమణి లు ఆవేదన వ్యక్తం చేశారు. బుదవారం కారేపల్లిలో సింగరేణి మండల వీవోఏ లు కొత్తగా సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ సంఘం ద్వారా వీవోఏ ల సమస్యలు పరిష్కారంకు కృషి చేయటంతో పాటు సెర్ప్ ప్రాజెక్టు ద్వారా ఇచ్చే ఆదేశాలను వెంటనే అమలు చేయటానికి కృషి చేస్తామన్నారు. వీవోఏ లకు ప్రభుత్వమే పూర్తి వేతనాలు చెల్లించాలని కోరారు. అనంతరం నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షురాలి గా బొద్దుపల్లి వసంత, కార్యదర్శిగా ఈసం నాగమణి, కోశాధికారిగా చీకుర్తి సుజాత లను ఎన్నుకున్నారు. అనంతరం సంఘ బాధ్యులు సింగరేణి మండల ఐకేపీ ఏపీఎం పిడమర్తి వెంకటేశ్వర్లు కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకురాళ్లు పీ.మమత, బీ.సింధుజ, వై.కళ్యాణి, పి.రమాదేవి, జీ.మోహన్, టీ.లలిత, కే.వెంకటేశ్వర్లు, కే.మంగతాయి, ఎన్.అనూష, సీహెచ్. లక్ష్మి ్శ పీ.బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ నిధులు ఒక కోటి 50 లక్షలు మండలానికి మంజూరు

**జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు**

కారేపల్లి మార్చి 4 ప్రభాతవార్త

ఖమ్మం ఎంపీ రఘురామ రెడ్డి నిధులలో సింగరేణి మండలనికి ఒక కోటి యాభై లక్షల నిధులు సీసీ రోడ్లకు మంజూరు అయ్యాయని సింగరేణి మండల జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు అన్నారు. కారేపల్లి లో బుధవారం మాట్లాడుతూ సింగరేణి మండల అభివృద్ధి మా లక్ష ్యంగా పనిచేస్తున్నామన్నారు రాబోయే రోజుల్లో మండల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో ఎంపీ రఘురాం రెడ్డి కృషితో మరిన్ని నిధులు తీసుకురా అన్నట్లు తెలిపారు. ఇటీవల సింగరేణి మండలం లో పర్యటించిన ఎంపీ కు మండలంలో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. ఈ మేరకు ప్రతిపాదించిన నిధులలోరేగుల



గూడెం 7 లక్షలుబజ్యా తండా 10 లక్షలుభాగ్యనగర్ 4 లక్షలుఅప్పాయి గూడెం 9 లక్షలుబోటి తండా 5 లక్షలుచీమలపాడు 5 లక్షలుపాత కమలాపురం 10 లక్షలుచిన్న మడం పల్లి 15 లక్షలుదుబ్బతండ 5లక్షలుగిద్దవారిగూడెం 5 లక్షలుమాదారం 10 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. అదేవిధంగా మాణిక్యారం14 లక్షలుకమలాపురం 5 లక్షలుకారేపల్లి18.50 లక్షలురావోజీ తండా 14 లక్షలుమంగలి తండా 5 లక్షలుపేరుపల్లి5 లక్షలురేలకయలపల్లి 5 లక్షలుసీతారాంపురం 5 లక్షలుసూర్యాతండ 5 లక్షలుఉసిరికాయలపల్లి 5 లక్షలు రోడ్లకు నిధులు విడుదలయ్యాయి అన్నారు. సింగరేణి మండలంలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని శక్తిగా నిలబడాలన్నది మా లక్ష ్యంగా పనిచేస్తున్నామన్నారు.

## నంబూరు మధు సేవలు చిరస్మరణీయం

**లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించిన లయన్స్ సభ్యులు**

**ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలోపండ్లు బ్రెడ్స్ మజ్జిగ పంపిణీ**

వైరా టౌన్ మార్చి 4 (ప్రభాతవార్త)

వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం నంబూరి మధుసూదన్ రావు జయంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పండ్లు బ్రెడ్స్ మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రీజియన్ చైర్మన్ చలువాది నగేష్ లయన్స్ కంటి హాస్పిటల్ నిర్వాహకులు ఉంద్రు శ్యాంబాబు, మాట్లాడుతూ సేవా సిద్ధాంతాలను ఆచరణలోనికి తేవాలని ఉద్దేశంతో లయనిజంలో ప్రవేశించిన మధు అంచలంచెలుగా ఎదిగి జోన్ చైర్మన్ రీజియన్ చైర్మన్ వంటి బాధ్యతలు నిర్వర్తించి అనేక ప్రతిష్ఠాత్మక అవార్డులు అందుకున్నారని వారు అన్నారు. 2022.23 వి డి జి 2 ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో ఘనవిజయం సాధించటం ఆయన నాయకత్వానికి సేవాస్ఫూర్తికి నిదర్శనమని వారు అన్నారు. ఇంతటి గొప్ప సేవా చరిత్ర కలిగిన నంబూరు మధు మన మధ్య లేకపోవడం నిజంగా అత్యంత బాధాకరమని కాని వారి సేవలు వారి ఆశయాలు ఎప్పటికీ నిలిచే ఉంటాయని వారన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నామని తెలిపారు. ఆయన సేవ స్ఫూర్తి ఎందరికో ఆదర్శనీయమని ఉంద్రు శ్యాంబాబు తెలిపారు. వారితో గడిపిన క్షణాలను లయన్స్ క్లబ్ సభ్యులు గుర్తు చేసుకున్నారు. అనంతరం ఎంబీబీఎస్ నాలుగో సంవత్సరం చదువుతున్న మాధురికి పదివేల రూపాయలను మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ, లగడపాటి ప్రభాకర్ రావు అందించారు ఈ జయంతి వేడుకల్లో జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు, కోశాధికారి గద్దె నీరజ, లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, క్లబ్బు మహిళా కోఆర్డినేటర్ మాదినేని సునీత, నూకల శ్రీనివాసరావు, నూకల ప్రసాదరావు, రాయపూడి వెంకటేష్, కొల్లా రాంబాబు, నంబూరి శ్రీనివాసరావు, మిట్టపల్లి వెంకటరమణ, నంబూరి రామారావు, ముళ్ళపాటి సీతారాములు, సుగ్గలమాధవి, కాటేపల్లి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల మనిషి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

## ఘనంగా జన్మదిన వేడుకలు

## నిర్వహించిన పార్టీ శ్రేణులు

వర్ధన్నపేట/మార్చి 04 ప్రభాత వార్త

ప్రజల సమస్యల పరిష్కారం కోసం, నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు జన్మదిన వేడుకలు ఆయన స్వగృహంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు పాలకుర్తి శ్రీకాంత్,బృందం ఎమ్మెల్యే ను కలిసి, కేక్ కట్ చేయించి, శాల్వాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

**సేవలోనే పరమార్థం పాలకుర్తి సారంగపాణి**

ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి



సారంగపాణి మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రశంసల జల్లు కురిపించారు. తన జన్మదిన వేడుకల్లో కూడా ప్రజల బాగు కోసం ఆలోచించే గొప్ప మనసున్న వ్యక్తి ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు, ప్రజల సమస్యలను పరిష్కరించడం, నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే తన దినచర్యగా మార్చుకున్న నిరుపమాన నాయకుడు ఆయన, శుభాకాంక్షలు తెలపడానికి వచ్చిన నాయకులను, అభిమానులను, ప్రజలను ఎంతో ఓపికతో ఆహ్వానించి అందరినీ పలకరించడం ఆయన సంస్కారానికి నిదర్శనం అని కొనియాడారు. పుట్టినరోజు నాడు ఆడంబరాలకు పోకుండా పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొని అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఎమ్మెల్యే పుట్టినరోజును పురస్కరించుకుని నియోజకవర్గవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు భారీ ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పలు చోట్ల పండ్ల పంపిణీ, పాఠశాలల్లో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ వంటి కార్యక్రమాలు చేపట్టారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి అప్సర్, శ్రీనివాస్ గౌడ్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి అన్వర్, మాజీ కౌన్సిలర్ సమ్మెట సుధీర్, రజిత రెడ్డి, ఈగ దామోదర్, తుమ్మల కుమారస్వామి, తుమ్మల వినోద్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా పాఠశాల లో పుస్తకాలు పంపిణీ

వర్ధన్నపేట/మార్చి 04 ప్రభాత వార్త

వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు జన్మదినాన్ని పురస్కరించుకొని వర్ధన్నపేట కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మైస సురేష్ కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు అనంతరం విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసేలా వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. విద్యార్థులకు 'కెరీర్ గైడెన్స్' పుస్తకాల పంపిణీ చేశారు. పదోతరగతి పూర్తి చేసిన తర్వాత విద్యార్థులు ఏ మార్గాన్ని ఎంచుకోవాలి? ఏ కోర్సులు చదివితే ఎలాంటి ఉద్యోగ అవకాశాలు ఉంటాయి? అనే అంశాలపై సంపూర్ణ అవగాహన కల్పించారు.విద్యార్థులు గ్రామీణ స్థాయి నుంచే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటిని చేరుకోవాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ నాయకుడు బండరి యాకయ్య సహకారంతో ఈ పుస్తకాలను ముద్రించి అందజేశారు.ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు జన్మదినం సందర్భంగా కేవలం



వేడుకలకే పరిమితం కాకుండా, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఉపయోగపడేలా ఈ కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## కొమ్మాల జాతరకు 14 మంది ఉత్సవ కమిటీ

గీసుగొండ ప్రభాతవార్త.



కొమ్మాల లో వెలసిన శ్రీ లక్ష్మీ ృనరసింహస్వామి వారి జాతర, బ్రహ్మోత్సవాల నిర్వహణకు ప్రభుత్వం 14 మంది సభ్యులతో నూతన ఉత్సవ కమిటీని నియమించింది. తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ కార్యాలయం నుంచి సోమవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. దేవాదాయ శాఖ చట్టం-1987లోని సెక్షన్ 15 ప్రకారం ప్రత్యేక ఫెస్టివల్ కమిటీ ఏర్పాటు చేశారు. కమిటీ మార్చి 2 నుంచి మార్చి 9 వరకు బాధ్యతలు నిర్వహించనుంది. ఈ కమిటీ నియామకం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సూచనలతో జరిగినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఆయన మార్గదర్శకత్వంలో జాతరను వైభవంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. కాగా, ఈ 14 మంది కమిటీలో ఈరాటి రవీందర్ రెడ్డిని చైర్మన్‌గా ఎంపిక చేసినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా పరకాల నియోజకవర్గం అధికార ప్రతినిధి, కాంగ్రెస్ నాయకులు చాడ కొమరారెడ్డి మాట్లాడుతూ, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. గ్రామస్థులు, యువత, సేవా సంఘాలు జాతర విజయవంతానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.

## మృతురాలి కుటుంబానికి కౌన్సిలర్ 50 కిలోల బియ్యం అందజేత

వర్ధన్నపేట/మార్చి 04 ప్రభాత వార్త



వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని 10వ డివిజన్‌కు చెందిన కొండేటి మైసమ్మ గారు ఇటీవలే మరణించిన విషయం తెలిసుకొని 10వ డివిజన్ కౌన్సిలర్ తుమ్మల అరుణశ్రీధర్ మైసమ్మ నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసి అనంతరం మానవతా దృక్పథంతో తన వంతు సహాయంగా బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో 10వ డివిజన్ బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల యాకయ్య, రవీందర్,శ్రీనివాస్,కన్నం కుమారస్వామి, ఎర్ర శ్రవణ్,మధు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## గోదావరి పుష్కర ఘాట్లను పరిశీలించిన డీసీపీ రాంరెడ్డి

మంథని ప్రభాతవార్త:



మంథనిలోని గోదావరినదిని సుందిల్లా జలాశయాన్ని సుందిళ్ల గ్రామ శివారులో పుష్కర ఘాట్లను పెద్దపెల్లి డిసిపి రాంరెడ్డి బుధవారం సందర్శించారు. వచ్చే ఏడాది నిర్వహించనున్న గోదావరి పుష్కరలు విజయవంతంగా, శాంతియుత వాతావరణంలో జరిగేలా ముందస్తు ఏర్పాట్లు చేయాలని పెద్దపల్లి డీసీపీ రాంరెడ్డి అధికారులకు సూచించారు.బుధవారం ఆయన మంథని పట్టణంలోని పవిత్ర గోదావరి తీర ప్రాంతాన్ని, సుందిల్లా గ్రామ శివారులో గోదావరి సమీపంలోని పుష్కర ఘాట్లను ప్రత్యక్షంగా సందర్శించి పరిస్థితులను సమీక్షించారు.పుష్కరాల సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశమున్నందున, ఘాట్ల వద్ద భద్రతా ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలని ఆయన సూచించారు. భక్తుల రాకపోకలకు ప్రత్యేక ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు ఏర్పాటు చేయాలని, రద్దీ ఎక్కువగా ఉండే సమయాల్లో ట్రాఫిక్ మళ్లింపులు చేపట్టాలని ఆదేశించారు. పార్కింగ్ స్థలాలను విస్తృతంగా ఏర్పాటు చేసి, వాహనాల రాకపోకలను సజావుగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.పుష్కరాల సమయంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని సమగ్ర ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని డీసీపీ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ రమేశ్, మంథని సీఐ బి. రాజు, గోదావరిఖని సీఐ ప్రసాద్ రావు, ఎస్సై రమేష్ పాల్గొన్నారు.

## కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు

వర్ధన్నపేట/మార్చి 05 ప్రభాత వార్త

స్నేహం అంటే కేవలం కలిసి ఆడుకోవడం, చదువుకోవడం మాత్రమే కాదు.. కష్ట కాలంలో తోడుండటమని నిరూపించారు కొందరు మిత్రులు. ఇటీవల అకాల మరణం చెందిన తమ బాల్య మిత్రుడు నాగేల్లి సురేష్ కుటుంబాన్ని ఆదుకునేందుకు ఆయన స్నేహితులందరూ ఏకమయ్యారు. స్నేహితులందరూ కలిసి సేకరించిన రూ. 1,05,000 (లక్షా ఐదు వేల రూపాయలను) ఈరోజు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

# కొమ్మాల జాతరలో ప్రభబండ్ల పోటీ ఉత్కంఠ

## ఒకే పార్టీలో రెండు వర్గాలు

## హైడ్రాలిక్ సాంకేతికతతో

## మెరిసిన ప్రభ బండి

గీసుగొండ, మార్చి 4 ప్రభాతవార్త

వరంగల్ జిల్లాలోని ప్రసిద్ధ కొమ్మాల శ్రీ లక్ష్మీ ృనరసింహస్వామి దేవస్థానం జాతరలో ఈ ఏడాది ప్రభ బండ్ల పోటీ ఉత్కంఠ రేపింది. జాతర ప్రధాన ఆకర్షణగా నిలిచే ప్రభ బండ్లు ఈసారి రాజకీయ వర్గాల పోటీతో మరింత చర్చనీయాంశంగా మారాయి. స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో ఒక ప్రభ బండి సిద్ధం కాగా, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు వర్గానికి చెందిన వీరగోని రాజకుమార్, అల్లం బాలకిషోర్ రెడ్డి, రడం భరత్ నాయకత్వంలో మరో ప్రభ బండి ఏర్పాటు చేశారు. ఒకే పార్టీలోని రెండు వర్గాలు పోటాపోటీగా బండ్లు నిర్మించడంతో గ్రామంలో రాజకీయ చర్చలు జోరందుకున్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కుమార్తె కొండ సుస్మిత పటేల్ కూడా పాల్గొన్నారు. బండి



ప్రారంభోత్సవం సందర్భంగా కొండా మురళీధర్ రావు మాట్లాడుతూ, రాజకీయంగా ఎంత ఎదిగినా గీసుకొండ మండలాన్ని ఎప్పటికీ మర్చిపోనని స్పష్టం చేశారు. "నా రాజకీయ జీవితాన్ని తీర్చిదిద్దింది ఈ మండల పార్టీ కార్యకర్తలే. వారి సహకారంతోనే నేను ఈ స్థాయికి ఎదిగాను. వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ మర్చిపోను. కార్యకర్తల సమస్యల్లో ముందుండి పాల్గొంటాను" అని తెలిపారు. అలాగే తన కుమార్తె సుస్మిత పటేల్ కూడా రాజకీయాల్లో చురుకుగా పాల్గొంటుందని, ఆమె రాజకీయ ప్రస్థానానికి అందరూ కలిసి సహకరించాలని కోరారు. వాటిలో అల్లం బాలకిషోర్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో రూపొందించిన ప్రభ బండి భక్తుల విశేష ఆదరణ పొందింది. ఆధునిక హైడ్రాలిక్ సాంకేతికతతో నిర్మించిన ఈ బండి ఎత్తు పెరిగే విధంగా ప్రత్యేకంగా డిజైన్ చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రాత్రివేళ విద్యుత్ దీపాల కాంతుల్లో మెరిసిన ప్రభ బండ్లు జాతర వాతావరణాన్ని మరింత ఆధ్యాత్మికంగా తీర్చిదిద్దాయి. వేలాదిమంది గ్రామస్తులు, పరిసర ప్రాంతాల భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. జాతర నేపథ్యంలో పోలీసులు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టి, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు అమలు చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా వ్యవహరించారు. మొత్తం మీద ఈ ఏడాది కొమ్మాల జాతరలో ప్రభ బండ్ల పోటీ ఆధ్యాత్మికతకు రాజకీయ రంగు జతచేసినా, భక్తి ఉత్సాహమే ప్రధానంగా నిలిచిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.